అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

గురువారం 05-01-2023 సమగ్ర తెలుగు దినపత్రిక



ఐద్వా అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ తిరువనంతపురంలో ప్రదర్శన..

సంపుటి : 9 | సంచిక : 05 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు | వెల : 6.50

ఫేక్ జాబ్స్...



మోసపోతున్న నిరుద్యోగులు



దేశంలో ప్రతి కుటుంబాన్ని వేధిస్తున్న సమస్య..నిరుద్యోగం. దినపత్రికల్లో ఒక చిన్న ప్రకటన కనిపిస్తే.. కొన్ని లక్షల దరఖాస్తులు వస్తున్నాయి. పలు వెబ్‌సైట్స్‌లో ఉద్యోగాల కోసం వెదుకులాట తీవ్రమైంది. అభ్యర్థుల ఆతృతను ఆసరాగా చేసుకొని ఫేక్ జాబ్ రాకెట్ చెలరేగిపోతున్నది. శిక్షణ పేరుతో అభ్యర్థుల నుంచి వేలాది రూపాయలు వసూలు చేసి..మోసం చేసిన ఘటనలు అనేకం వెలుగుచూస్తున్నాయి. ఇలాంటివే పలు రాష్ట్రాల పోలీసులు బట్టబయలు చేశారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రస్థాయిలో ఉందనడానికి ఇవొక నిదర్శనమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

5 రాష్ట్రాల్లో నష్టపోయిన 50 వేల మంది

- 2020 తర్వాత పెరిగిన మోసాలు
- విదేశాల్లో ఉద్యోగాలంటూ అక్రమంగా లావోస్, మయన్మార్‌కు తరలింపు
- దేశంలో నిరుద్యోగ సమస్యకు ప్రత్యక్ష నిదర్శనం : రాజకీయ విశ్లేషకులు

న్యూఢిల్లీ : జాబ్ రాకెట్ మోసగాళ్లలో పెద్ద పెద్ద ఇంజనీర్లున్నారు. ఇంటర్నెట్ టెక్నాలజీలో గట్టి పట్టున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన కొంతమంది ఒక గ్రూప్‌గా ఏర్పడి దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో 'జాబ్ స్కాం'లకు పాల్పడుతున్నారు. ఆకర్షణీయమైన పేర్లతో ఎంప్లాయ్‌మెంట్ వెబ్‌సైట్స్‌ను రూపొందిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా వెబ్‌సైట్ డెవలపర్స్‌ను నియమిస్తున్నారు. ఒక కోర్ గ్రూప్‌ను ఏర్పాటుచేసి, వారికి సహాయకులుగా 50 కాల్‌సెంటర్ ఉద్యోగుల్ని ఏర్పాటుచేస్తున్నారు. విచారణలో వీరిని పట్టుకోగా ఉత్తరప్రదేశ్‌లోని జమల్‌పూర్, అలీఘర్ ప్రాంతాలకు చెందినవారని ఒడిషా సీనియర్ పోలీస్ అధికారి నారాయన్ పంకజ్ ఇటీవల మీడియాకు వెల్లడించారు.

ఈ రాకెట్ బారిన పడిన అభ్యర్థులు శిక్షణ, ఓరియెంటేషన్ ప్రోగ్రాం నిమిత్తం రూ.70వేలు చెల్లించారని తెలిసింది. రిజిస్ట్రేషన్ ఫీజుగా రూ.3వేలు చెల్లించారు. శిక్షణ కోసం ఎప్పుడు పిలుస్తారా? అని అభ్యర్థులు వేచిచూసి..చూసి..చివరికి మోసపోయామని గ్రహించారు. పోలీసుల్ని ఆశ్రయించే వారి సంఖ్య పెరగుతోంది. గుజరాత్, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఒడిషాలలో జాబ్ స్కాంపై పోలీసు కేసులు నమోదయ్యాయి. విచిత్రం ఏంటంటే ఈ ఐదు రాష్ట్రాల్లో మోసాలకు పాల్పడిన జాబ్ రాకెట్ ఒక్కటే.

ఏకంగా రైల్వే స్టేషన్‌లో నియామకం

ఇలాంటిదే మరో మోసం (జాబ్ స్కాం) డిసెంబర్‌లో బయటపడింది. ఈ ఘటనను బీబీసీ రిపోర్ట్ చేసింది. మోసగాళ్లు ఏకంగా రైల్వే టికెట్ ఎగ్జామినర్ ఉద్యోగాల్ని భర్తీ చేశారు. రైల్వే శాఖలో ట్రాఫిక్ అసిస్టెంట్, క్లర్క్..మొదలైన ఉద్యోగాల్ని భర్తీ చేస్తామంటూ నిరుద్యోగ అభ్యర్థులెంతో మందిని మోసం చేశారు. ఒక్కో అభ్యర్థి నుంచి రూ.2లక్షల నుంచి రూ.24 లక్షల వరకు వసూలు చేసినట్టు బీబీసీ వార్తాకథనం

...2లో

సమ్మెతో దిగొచ్చిన

మహా సర్కారు

విద్యుత్ సంస్థలు ప్రయివేటీకరించం,,, ఉద్యోగులకు రాతపూర్వక హామీ... సమ్మె విరమణ



ముంబయి : రాష్ట్రంలో ప్రభుత్వ విద్యుత్ సంస్థల ప్రయివేటీకరణ విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. విద్యుత్ కార్మికులు, ఉద్యోగుల సమ్మెతో ఎట్టకేలకు దిగొచ్చింది. విద్యుత్ సంస్థలను ప్రయివేటీకరించబోమని వారికి హామీ ఇచ్చింది. దీంతో సమ్మెబాట పట్టిన విద్యుత్ కార్మికులు, ఉద్యోగులు తమ ఆందోళనను విరమించారు.

సమ్మె దేనికి?

రాష్ట్రంలోని మహారాష్ట్ర రాష్ట్ర స్టేట్ ఎలక్ట్రిసిటీ జనరేషన్ కో., మహారాష్ట్ర స్టేట్ ఎలక్ట్రిసిటీ ట్రాన్స్‌మిషన్ కో., మహారాష్ట్ర స్టేట్ ఎలక్ట్రిసిటీ డిస్ట్రిబ్యూషన్ కో. మూడు ప్రభుత్వ విద్యుత్ సంస్థలను ప్రయివేటీకరించే చర్యలను విద్యుత్ సంస్థల ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రభుత్వ సంస్థల్లో ప్రయివేటు వ్యక్తుల ప్రవేశాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యోగులు, కార్మికులు నిరసనలు చేస్తున్నారు. ముఖ్యంగా థానే, నవీ ముంబయిలో విద్యుత్ పంపిణీ కోసం లైసెన్స్ కోరుతున్న అదానీ గ్రూపు ప్రతిపాదనను ఉద్యోగులు, కార్మికులు వ్యతిరేకించారు. అనిల్ అంబానికి చెందిన రిలయన్స్ ఎనర్జీని 2017లో చేజిక్కించుకొని అదానీ ఎలక్ట్రిసిటీ ఇప్పటికే ముంబయి నగరంలోని పలు ప్రాంతాలలో విద్యుత్ పంపిణీని చేస్తున్నది. థానే, నవీ ముంబయిల్లోనూ విద్యుత్ పంపిణీకి లైసెన్స్ కోరుతూ అదానీ గ్రూపు గతేడాది నవంబర్‌లోనే మహారాష్ట్ర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (ఎంఈఆర్‌సీ)ని ఆశ్రయించింది. రాబోయే ఐదేండ్లలో రూ. 5,700 కోట్లతో విద్యుత్ పంపిణీ నెట్‌వర్క్‌ను (ప్రభుత్వ సంస్థ ఎంఎస్‌ఈడీసీఎల్‌కు సమాంతరంగా) నిర్మించడానికి ప్రణాళికలూ రచించింది.

అదానీ గ్రూపు ప్రవేశంతో ఈ మూడు సంస్థలకు చెందిన ఉద్యోగులు, కార్మికులు అప్రమత్తమయ్యారు. ప్రయివేటు కంపెనీల ప్రవేశంతో ప్రభుత్వ రంగ కంపెనీల ఆదాయంపై ప్రభావం పడుతుందని యూనియను ఆరోపించాయి. దీంతో ప్రభుత్వ కంపెనీ ఆర్థికంగా నష్టపోయి విద్యుత్‌ను కొనలేకపోవడమైనా, పేద వినియోగదారులకు విద్యుత్‌ను అందించలేకపోవడమైనా జరుగుతుందని ఆలిండియా పవర్ ఎనర్జీస్ ఫెడరేషన్ చైర్మెన్ శైలేంద్ర దూబే ఆరోపించారు.

కొన్ని రోజులగా నిరసనలు

ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వారు గత కొన్ని రోజుల నుంచి ఆందోళనలు సైతం చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా

...5లో

ద్వేషాలు పెంచే రాజకీయాలు తగవు..

బీజేపీతో దేశమనుగడకు ప్రమాదం

- ఖమ్మం జిల్లాలో ఆశించిన అభివృద్ధి లేదు..
- పారిశ్రామికంగా ముందుకెళ్లాలి
- పోడు సర్వేలో చాలా లోపాలున్నాయి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

అధికారం, పదవి వస్తాయి.. పోతాయి.. కానీ మనుషుల మధ్య ద్వేషాలను పెంచే రాజకీయాలను మాత్రం ఎవరూ ఆశ్రయించవద్దని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విజ్ఞప్తి చేశారు. నూతన సంవత్సర వేడుకల పేరుతో లేక ఇతర పేర్లతో హడావిడి చేసిన మిత్రులందరూ తనకు గౌరవనీయులే అన్నారు. ఒకప్పుడు తాము వారికి సహకరించిన వాళ్ళమేనని చెప్పారు. కొన్ని తాత్కాలిక ప్రయోజనాలను ఆశించి.. ఖమ్మం సంస్కృతి ఇక్కడున్న విలువలను కలుషితం చేసే నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమ్మినేని మాట్లాడారు. రాష్ట్రంలో ముస్లింలు ఎక్కువగా ఉన్న సమాజం మనదని, అటువంటి చోట బీజేపీ పెరిగితే ఘర్షణ తలెత్తే అవకాశం ఉందన్నారు. బీజేపీతో దేశమనుగడకు ప్రమాదం

...5లో

బీజేపీ నేత సహా నలుగురి అరెస్ట్

చత్తీస్‌గఢ్ చర్చి ధ్వంసం కేసులో...



న్యూఢిల్లీ : చర్చిని ధ్వంసం చేసిన కేసులో స్థానిక బీజేపీ నేత సహా నలుగురిని అరెస్ట్ చేసినట్టు పోలీసులు తెలిపారు. ఈ నెల 2వ తేదీన నారాయణ్‌పూర్ సిటీలోని పాఠశాల ఆవరణలోని చర్చిని ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. బలవంతపు మతమార్పిడులు జరుగుతున్నాయన్న ఆగ్రహంతో కొందరు వ్యక్తులు విశ్వదీప్తి క్రిస్టియన్ పాఠశాల ఆవరణలోని చర్చిని ధ్వంసం చేశారు. ఆందోళనకారులను అడ్డుకునే సమయంలో ఓ సీనియర్ పోలీస్ అధికారికి తీవ్రగాయాలు కాగా, మరో

...5లో

రెండో రోజూ మెట్రో సమ్మె

- విధులు బహిష్కరించి ఉప్పల్ డిపో ఎదుట ధర్నా
- వేతనాలు పెంచే వరకు సమ్మె విరమించం : ఉద్యోగులు
- ఉద్యోగులకు సీఐటీయూ మద్దతు

వివరాలు 5లో..





ఉచిత విద్యుత్‌కు తూట్లు

లాండ్రీ షాపుల నుంచి బిల్లుల వసూలు

- జహీరాబాద్‌లో ఓ ఇస్త్రీ దబ్బా మీటర్‌కు రూ.36 వేల బిల్లు
- ప్రతి షాప్‌కు బిల్లులిచ్చి వసూళ్లు.. లేకుంటే కరెంట్ కట్
- ట్రాన్స్‌కో అధికారుల తీరుతో వృత్తిదారులకు తిప్పలు



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

రజక, క్షౌర వృత్తిదారుల లాండ్రీ, సెలూన్ షాపులకు 250 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నది. ఉచిత విద్యుత్ పథకం వృత్తిదారులకు ఎంతో మేలు చేస్తున్నా.. ఈ పథకం అమల్లో అక్కడక్కడా ట్రాన్స్‌కో అధికారుల వైఖరి కారణంగా వృత్తిదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఒక్కో లాండ్రీ షాపు మీటర్ బిల్లు రూ.3 వేల నుంచి రూ.36 వేల వరకు వేస్తూ బిల్లు కట్టాల్సిందేనంటూ అధికారులు

...5లో

ఇది నిజంగా పరీక్షే...!

ఈసారి పదవ తరగతి పరీక్షలు విద్యార్థులకు ఓ అగ్నిపరీక్షలా పరిణమించాయి. గత కొంత కాలంగా తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ, రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణా మండలి (ఎస్.సి.ఇ.ఆర్.టి) వివాదస్పద నిర్ణయాలు తీసుకుంటూ అభాసుపాలవుతూ అటు విద్యార్థులను, ఇటు ఉపాధ్యాయులను ఇబ్బందులను గురిచేస్తున్నాయి. అటువంటి వివాదస్పద ఉత్తర్వుల జాబితాలో చేరిన మరొకటి జి.ఓ.యం.ఎస్ నెం.33. తేది: 28.12.2022న తాజాగా 10వ తరగతి పరీక్షల నిర్వహణపై ఇవ్వబడింది. వాస్తవానికి ఈ ఉత్తర్వు విద్యా సంవత్సరం ప్రారంభంలో ఇవ్వాల్సి ఉండగా సమ్మెటివ్ అసెస్‌మెంట్-1 పరీక్షలు 11పేపర్లుగా రాసిన అనంతరం చాలా ఆలస్యంగా డిసెంబర్‌లో మేలుకోవడమే విద్యాశాఖ అలసత్వానికి నిదర్శనం. కోవిడ్‌కు ముందు 10వ తరగతి విద్యార్థులకు 11 పేపర్లతో పరీక్షలు నిర్వహించేవారు. హిందీ మినహా మిగిలిన అన్ని సబ్జెక్టులను రెండు పేపర్లుగా విభజించి పరీక్షలు నిర్వహించేవారు. గత రెండు, మూడు సంవత్సరాలుగా కోవిడ్ మహమ్మారి కారణంగా భౌతికంగా తరగతులు సరిగా జరుగకపోవడం వల్ల, విద్యార్థులు ఆన్‌లైన్ తరగతులు సరిగా వినకపోవడం వల్ల విద్యార్థుల్లో తగ్గిన అభ్యసన సామర్థ్యాలను దృష్టిలో ఉంచుకొని పేపర్ల సంఖ్య తగ్గించడానికి ఉపాధ్యాయ సంఘాల ప్రాతినిధ్యం మేరకు రాష్ట్ర విద్యాశాఖ జి.ఓ.33 ద్వారా 11 పేపర్లను 6 పేపర్లకు తగ్గించడంతో పాటుగా ఎస్.సి.ఇ.ఆర్.టి ద్వారా మోడల్ పేపర్లను కూడా విడుదల చేసింది. కాని ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ రెండు సబ్జెక్టుల పరీక్షలను ఒకేరోజు ఒక్కొక్క పేపర్‌ను ఒక గంట ముప్పై నిముషాలపాటు నిర్వహించాలని ఉత్వర్వులలో పేర్కొనడం హాస్యాస్పదంగా మారింది. వాస్తవానికి నిర్వాహణలో ఇది చాలా ఇబ్బందికరమైన విషయం. ఒక పేపరు రాసిన వెంటనే ఆ పేపరును తీసుకొని మరో పేపరును విద్యార్థికి స్వల్ప సమయం తేడాతో ఇస్తారు. రెండు పేపర్లను చదువుకోవడానికి మరో ఇరవై నిముషాల సమయం అదనంగా ఇచ్చినా మూడు గంటల ఇరవై నిముషాల పాటు ఈ రెండు పరీక్షలు ఒకే రోజు నిర్వహించబడటం వలన విద్యార్థికి చాలా అన్యాయం జరుగడంతోపాటుగా, ఇటు పరీక్ష నిర్వాహకులకు కూడా చాలా ఇబ్బందికరమైన విషయం. అందుకని ఈ రెండు పరీక్షలను వేరు వేరు రోజులలో నిర్వహించాలని అన్ని ఉపాధ్యాయ సంఘాలు విద్యాశాఖను కోరుతున్నా పట్టించుకోవడంలేదు.

గతంలో ఒక్కొక్క సబ్జెక్ట్ రెండు పేపర్లు ఉండగా, ఇప్పుడు ఒక సబ్జెక్టులోని అన్ని పాఠాలను మొత్తం చదివి ఒకే రోజు పరీక్షను రాయాల్సి

> గతంలో ఒక్కొక్క సబ్జెక్ట్ రెండు పేపర్లు ఉండగా, ఇప్పుడు ఒక సబ్జెక్ట్‌లోని అన్ని పాఠాలను మొత్తం చదివి ఒకే రోజు పరీక్షను రాయాల్సి ఉంటుంది. కాబట్టి విద్యార్థి పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని రోజు విడిచి రోజు పరీక్షలు నిర్వహించాల్సిన అవసరమున్నది. రెండు పేపర్ల విధానంలో పరీక్షలు ఉన్న సందర్భాలలో సంక్షిప్తరూప ప్రశ్నలు ఎక్కువగా ఉండి విద్యార్థులు తక్కువ సమయంలో ఎక్కువ మార్కులు స్కోర్ చేయడానికి అవకాశం ఉండేది. ఇప్పుడు వ్యాసరూప ప్రశ్నల సంఖ్యను పెంచడం వలన రాసే సమయం అధికంగా పెరగడమేకాక, ఛాయిస్ విధానాన్ని తగ్గించడం వలన విద్యార్థులు అన్ని ప్రశ్నలకు జవాబులు రాయడానికి సమయం సరిపోక 10 జి.పి.ఏను సాధించడం కష్టంగా మారింది.

ఉంటుంది. కాబట్టి విద్యార్థి పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని రోజు విడిచి రోజు పరీక్షలు నిర్వహించాల్సిన అవసరమున్నది. రెండు పేపర్ల విధానంలో పరీక్షలు ఉన్న సందర్భాలలో సంక్షిప్తరూప ప్రశ్నలు ఎక్కువగా ఉండి విద్యార్థులు తక్కువ సమయంలో ఎక్కువ మార్కులు స్కోర్ చేయడానికి అవకాశం ఉండేది. ఇప్పుడు వ్యాసరూప ప్రశ్నల సంఖ్యను పెంచడం వలన రాసే సమయం అధికంగా పెరగడమేకాక,



ఛాయిస్ విధానాన్ని తగ్గించడం వలన విద్యార్థులు అన్ని ప్రశ్నలకు జవాబులు రాయడానికి సమయం సరిపోక 10 జి.పి.ఏను సాధించడం కష్టంగా మారింది. ఆయా సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నాపత్రాల్లోని బ్లూ ప్రింట్‌లో ఒకటి, రెండు సెక్షన్లలో కూడా చాయిస్ పెంచాలని, 2 మార్కులు, 3 మార్కుల ప్రశ్నలకు కనీసం 40శాతం ఛాయిస్ ఇవ్వాలని, ప్రశ్నపత్రాల్లోని మూడవ సెక్షన్‌లో వ్యాస రూప ప్రశ్నల సంఖ్యను తగ్గించి సంక్షిప్త ప్రశ్నలను పెంచాలని కూడా ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. జిల్లా కేంద్రాల్లోని డి.సి.ఇ.బి.లకు ప్రీఫైనల్ ప్రశ్నపత్రాల తయారీకోసం ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను సమకూర్చాల్సి కూడా ఉంటుంది. దీనిపై ప్రభుత్వ ఉత్తర్వులో స్పష్టతను ఎక్కడ కూడా పొందుపరుచలేదు.

అదే విధంగా ఆర్.సి.నెం.185/ ఇవిఎల్/ టి.ఎస్.ఎస్.సి.ఇ.ఆర్.టి/2021, తేది:30.12.2022 ద్వారా స్పెషల్ రివిజన్ క్లాసుల పేరిట టి.ఎస్.ఎస్.సి.ఇ.ఆర్.టి వారు మరో వివాదస్పద ఉత్తర్వును ఇచ్చారు. వారాంతపు సెలవులను, సెలవుదినాలను కూడా మినహాయించకుండా ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు 10వ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలని నాన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో కూడా తలపెట్టడం విద్యార్థులను, ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేయడమే అనే అభిప్రాయం వ్యక్తం అవుతున్నది. గ్రామీణ ప్రాంతాల్లో పరిసరాల్లోని రెండు, మూడు గ్రామాల నుండి విద్యార్థులు హైస్కూల్‌కు వస్తారు. ముఖ్యంగా అమ్మాయిలను సాయంత్రం 6గంటల వరకు ఉంచడం పట్ల వారికి సంబంధించిన రవాణా సౌకర్యంతో పాటుగా భద్రతాపరమైన అంశాలకు జవాబుదారి ఎవ్వరనే ప్రశ్న తలెత్తుతున్నది. సాయంత్రం 5.30 వరకు పాఠశాలలో ఉంచి ఇంటి వద్ద చదువుకునే విధంగా తల్లిదండ్రుల బాధ్యతను, భాగస్వామ్యాన్ని ఎందుకు పెంచడంలేదో అర్థం కావడంలేదు. పాఠశాలలో కేవలం మధ్యాహ్న భోజన సౌకర్యం మాత్రమే ఉన్నది. ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం ఆరుగంటల వరకు విద్యార్థులకు ఉదయం టిఫిన్, సాయంత్రం స్నాక్స్ ఇవ్వడానికి విద్యాశాఖ నుంచి పాఠశాలలకు ఎటువంటి నిధులు లేవు. ఆయా పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సహకారంతో గ్రామస్థుల వద్ద నుండి వీటిని సమకూర్చడానికి బిక్షాటన చేయాల్సి రావడం దురదృష్టకరం. జాయిఫుల్ లర్నింగ్‌కు, ఆర్.టి.ఇకి విరుద్ధంగా వారాంతపు, ప్రభుత్వ సెలవు దినాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి.

రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణా సంస్థ (ఎస్.సి.ఇ.ఆర్.టి), పాఠశాల విద్యాశాఖ అధికారుల మధ్య సమన్వయలోపం చాలా స్పష్టంగా కనబడుతున్నది. ఎస్.సి.ఇ.ఆర్.టి గతంలో ఎప్పుడు నేరుగా ఉపాధ్యాయులకు ఆదేశాలు ఇచ్చేదికాదు. ఏ ఆదేశాలైనా పాఠశాల విద్యాశాఖా ద్వారానే వచ్చేవి. కాని ఈ మధ్యకాలంలో నేరుగా పాఠశాల విద్యాశాఖతో సంబంధం, సమన్వయం లేకుండానే పాఠశాలకు సంబంధించిన పనిదినాలపైనా, సెలవులపైనా పాఠశాల విద్యాశాఖ జారీచేసిన అకాడమిక్ క్యాలెండర్‌కు భిన్నంగా ఎస్.సి.ఇ.ఆర్.టి దాని పరిధిని దాటి ఆధిపత్య ధోరణితో కూడిన ఆదేశాలను జారీచేస్తున్నది. ఇది వివాదస్పదమై విమర్శలకు దారితీయడమేకాక ఎవరి ఆదేశాలను పాటించాలో ఉపాధ్యాయులలో ఒక గందరగోళ పరిస్థితి నెలకొనడానికి కారణమవుతున్నది. ఏ.సీ గదుల్లో కూర్చొని నిర్ణయాలు తీసుకునే అధికారులు తమ పదవులను, డిప్యూటేషన్లను పదికాలాలపాటు కాపాడుకోవడం కోసం ఈ ప్రయోగాలు చేస్తున్నారనే విమర్శ ఉండనే ఉన్నది. ఒక ప్రయోగాన్ని పథకాన్ని రూపొందించేటప్పుడు పాఠశాల స్థాయిలో ఉండే ఉపాధ్యాయుల కొరత, వసతుల, వనరు లేమి సమస్యలను ఏ మాత్రం గమనంలోకి తీసుకోకుండా రుద్దడం దురదృష్టకరం. ఏదైన ఒక విధానపరమైన నిర్ణయం తీసుకునేటప్పుడు రాష్ట్రంలోని ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలు కూడా తీసుకొని వివాదాలు లేకుండా రాష్ట్ర విద్యాశాఖ, టి.ఎస్.ఎస్.సి.ఇ.ఆర్.టిలు ఇప్పటికైనా విధానాల రూపకల్పన చేస్తే భవిష్యత్తులో ఎటువంటి విమర్శలు, వివాదాలు లేకుండా విద్యావ్యవస్థ సజావుగా కొనసాగుతుంది! ఒంటెద్దుపోకడలకు అలవాటు పడ్డ విద్యాశాఖ, ఎస్.సి.ఇ.ఆర్.టిలు తన విధానాలను మార్చుకుంటుందా లేదా అనేది సందేహాస్పదమే!

- డాక్టర్ ఏరుకొండ నర్సింహుడు
సెల్:9701007666



సామాజిక శాస్త్రాల పోస్టులను భర్తీ చేయాలి

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గత నెల 31నాడు వెలువరించిన అసిస్టెంట్ ప్రొఫెసర్స్ (డిగ్రీ అధ్యాపకులు) ఉద్యోగ ప్రకటనలో సామాజిక శాస్త్రాల సబ్జెక్టులకు ఏమాత్రం స్థానం కల్పించకపోవడం ఆయా సబ్జెక్టుల నిరుద్యోగ అభ్యర్థులను తీవ్ర నిరాశకు గురిచేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చివరిసారిగా డిగ్రీ అధ్యాపకుల ప్రకటన వెలువడిన పదేండ్ల కాలం తర్వాత మళ్ళీ ఇప్పుడు ప్రకటనకి నోచుకోగా కేవలం సైన్స్, కంప్యూటర్, భాషలకి సంబంధించిన డిగ్రీ అధ్యాపక ఉద్యోగాల భర్తీకి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చి సామాజిక శాస్త్రాల అధ్యాపక పోస్టుల భర్తీని విస్మరించడం నిరుద్యోగ ఉద్యోగార్థులని మాత్రమే కాకుండా విద్యారంగ నిపుణులను, మేధావులను సైతం విస్మయానికి గురిచేసింది. రాకరాక డిగ్రీ అధ్యాపక పోస్టుల భర్తీకి ప్రకటన వస్తే ప్రపంచ గమనానికి పట్టుకొమ్మలయిన సామాజిక శాస్త్రాల అధ్యాపక ఉద్యోగాల భర్తీపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శీతకన్నుతో వ్యవహరించడం ఏమాత్రం సహేతుకం కాదు. ఆయా సామాజిక శాస్త్రాల ఉద్యోగాల భర్తీ కోసం ఉద్యోగార్థులు నేషనల్ ఎలిజిబిటి టెస్ట్ (నెట్), స్టేట్ ఎలిజిబిటి టెస్ట్ (సెట్), పిహెచ్.డి డాక్టరేట్ డిగ్రీలు పూర్తి చేసి పదేండ్ల నుండి కళ్ళల్లో వత్తులు పెట్టుకొని ఎదురుచూస్తున్నారు. ఈ డిగ్రీ అధ్యాపక ఉద్యోగాల కోసం అవసరమైన విద్యా, అర్హతా పరీక్షలలో కృతకృత్యులు కావడానికి నిరుద్యోగ ఉద్యోగార్థులు అనేక సవాళ్ళ, సంఘర్షణలు అధిగమించి చివరికి లక్ష్యాలు సాధించారు. అయినా ఉద్యోగాలు భర్తీకి నోచుకోకపోవడం విద్యా వ్యవస్థలో నెలకొన్న విపరిమాణానికి నిదర్శనం కాగలదు.



జెజెసిపి బాబూరావు
9493319690

నేడు తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్ వన్ పరీక్షలు సహా దాదాపు ప్రతి ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలలో ప్రధానంగా భారతదేశ చరిత్ర - తెలంగాణ చరిత్ర, రాజ్యాంగం, ఎకానమీ, భూగోళ శాస్త్రం, సమాజశాస్త్రం మొదలైన సామాజిక శాస్త్రాల సబ్జెక్టుల నుండి అత్యధిక శాతం జ్ఞానం, అవగాహన, వినియోగం, సంశ్లేషణ, విశ్లేషణ మొదలైన నైపుణ్యాలను ప్రాధాన్యతా క్రమంలో పరీక్షిస్తున్నారు. ఈ రకంగా ఉద్యోగ పరీక్షలలో సామాజిక శాస్త్రాలు అత్యధిక ప్రాధాన్యత వహిస్తున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రభుత్వం ఈ రకంగా సామాజిక శాస్త్రాలను కేవలం ఉద్యోగాల భర్తీ వరకు మాత్రమే ప్రభుత్వం ప్రాధాన్యతని ఇచ్చి వాటిని డిగ్రీ అధ్యాపక ఉద్యోగాలలో కరివేపాకు లాగా తీసిపారేయడం ఎంతవరకు సమంజసం అనే ప్రశ్నని నిరుద్యోగ అభ్యర్థులు ప్రశ్నిస్తున్నారు. ఒక రకంగా ప్రభుత్వం 'నిరుద్యోగుల్లో మానసిక అశాంతి'ని సృష్టించింది అని చెప్పవచ్చు. ఏది ఏమైననూ సైన్స్, టెక్నాలజీతో పాటుగా సామాజిక శాస్త్రాలు కూడా సమాజ పురోగమనానికి కీలకమనడంలో ఎవరికీ సందేహం లేదు. అయినప్పటికీ ఈ అధ్యాపక పోస్టుల భర్తీలో నిర్లక్ష్యమెందుకో ప్రభుత్వం సమాధానం చెప్పాలి.

ఒకపక్క తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కె.జి. టు పి.జి విద్యకి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చెపుతూనే, మరోపక్క కనీసం డిగ్రీ అధ్యాపక సామాజిక శాస్త్రాల ఉద్యోగాల భర్తీ విషయంలో మౌనం వహించడం ఏమాత్రం శ్రేయస్కరం కాదు. "ప్రత్యేక తెలంగాణ సాధన ఉద్యమంలో సామాజిక శాస్త్రాల విద్యార్థులు, పరిశోధకులు కూడా బాగస్వాములు" అనే విషయాన్ని ప్రభుత్వం గమనంలో ఉంచుకోవాల్సిన అవసరం ఉంది. నీళ్ల, నిధులు, నియామకాలు సాధనే లక్ష్యంగా సాధింపబడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఈ ఉద్యోగాల భర్తీ విషయంలో మొండిచేయి చూపడం న్యాయం కాదు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం సామాజిక శాస్త్రాల డిగ్రీ అధ్యాపక పోస్టుల భర్తీకి చొరవ చూపి సాధ్యమైనంత త్వరగా తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా మొత్తం ఖాళీలకు ఉద్యోగ ప్రకటన విడుదల చేయించాలి. ■

కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై
8న 'రాష్ట్ర సదస్సు'

- రైతు, సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘాలు

నవతెలంగాణబ్యూరో -హైదరాబాద్



కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై కార్యాచరణను రూపొందించేందుకు వీలుగా ఈ నెల 8న నిర్వహించనున్న 'రాష్ట్ర సదస్సు'ను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. విద్యుత్ సవరణ బిల్లును వెనక్కి తీసుకుంటామంటూ రాతపూర్వకంగా హామీ ఇచ్చి తిరిగి పార్లమెంటుకు ముందుకు తెచ్చిందన్నారు. కనీస మద్దతు ధరల చట్టం చేస్తానని హామీ ఇచ్చి పూర్తిగా విస్మరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల ఆత్మహత్యల నివారణకు దేశవ్యాప్తంగా రుణమాఫీ చేయడంతోపాటు కేరళ తరహా రుణ విమోచన చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నో పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర సర్కారు నీరుగార్చి నాలుగు కార్మిక కోడ్లను తీసుకొచ్చిందని గుర్తు చేశారు. వీటి వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. ఉపాధి హామీ పథకానికి క్రమంగా నిధులు తగ్గించి గ్రామీణ పేదలు వ్యవసాయ కూలీలకు తీవ్ర నష్టం చేస్తున్నదన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజు పెరుగుతున్నా వాటిని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదన్నారు. పెరుగుతున్న పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని కోరారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న కేంద్ర ప్రభుత్వం...అధికారంలోకి వచ్చాక దాన్ని నెరవేర్చలేదని చెప్పారు.ఇలాంటి విధానాలపై సమగ్రంగా చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందించేందుకు వీలుగా నిర్వహించబోయే రాష్ట్ర సదస్సులో అన్ని జిల్లాల నుంచి, రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సదస్సులో ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్, సీఐటీయూ అఖిలభారత అధ్యక్షులు కే. హేమలత, వ్యవసాయ కార్మిక సంఘం అఖిలభారత ప్రధాన కార్యదర్శి బి. వెంకట్ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. మీడియా సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భూపాల్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అరిబండి ప్రసాదరావు, సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

132 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ఆర్థికశాఖ అనుమతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ (నిమ్స్)లో 132 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతించింది. ఈ మేరకు రాష్ట్ర ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వైద్యారోగ్యశాఖ సమర్పించిన ప్రతిపాదనలను ఆమోదిస్తూ, డిపార్ట్‌మెంటల్ సెలక్షన్ కమిటీ ద్వారా నేరుగా నియామకాలు చేపట్టేందుకు సర్కారు అనుమతించింది. నిమ్స్, వైద్యారోగ్యశాఖ కార్యదర్శిని సంప్రదించి లోకల్ క్యాడర్ల వారీగా ఖాళీల వివరాలు, రోస్టర్ పాయింట్లు, అర్హతలతో భర్తీకి అవసరమైన చర్యలు తీసుకోవాలని జీవోలో రామకృష్ణారావు కోరారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్, షెడ్యూల్ విడుదల చేయాలని ఆయన ఆదేశించారు.

సీహెచ్‌సీ పడకల పెంపునకు అనుమతి

జగిత్యాల జిల్లా, ధర్మపురి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అప్‌గ్రెడేషన్‌కు ప్రభుత్వం అనుమతించింది. ఈ మేరకు బుధవారం వైద్యారోగ్యశాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం.రిజ్వీ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతమున్న పడకల సంఖ్యను 30 బెడ్ల నుంచి 50 బెడ్లకు పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్‌ను ఆదేశించారు.

పాత పద్ధతిలోనే పోలీసు నియామకాలు చేపట్టాలి

సీఎం కేసీఆర్‌కు తమ్మినేని లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ నియామక ప్రక్రియను పాత పద్ధతులోనే చేపట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు బుధవారం ఆయన లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు తెచ్చిన కొత్త నిబంధనల వల్ల కానిస్టేబుల్, ఎస్ఐ నియామకాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. అభ్యర్థుల ఎత్తు, లాంగ్‌జంప్, షాట్‌పుట్, రన్నింగ్ అర్హత ప్రమాణాలను మార్చడంతో చాలా మంది అభ్యర్థులు ఉద్యోగ అర్హత కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పురుషులకు గతంలో 800 మీటర్లు మాత్రమే రన్నింగ్ ఉండేదనీ, దాన్ని 1,600 మీటర్లకు పెంచారని పేర్కొన్నారు. మహిళలకు 100 మీటర్లు ఉన్న రన్నింగ్‌ను 800 మీటర్లకు పెంచారని తెలిపారు.

ఏపీతోపాటు, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో 3.80 మీటర్ల వరకు ఉన్న లాంగ్‌జంప్‌ను తెలంగాణలో పురుషులకు నాలుగు మీటర్లకు పెంచారని వివరించారు. ఇలాంటి విధానాలు ఆర్మీలో కూడా లేదని పేర్కొన్నారు. గతంలో ఐదు ఈవెంట్లు పెట్టి మూడింటిలో అర్హత పొందిన మెయిన్ పరీక్షకు అనుమతించేవారని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం



మూడు ఈవెంట్లను మాత్రమే పెట్టి వాటన్నింటి లో అర్హత పొందాలనే కొత్త నిబంధన విధించారని తెలిపారు. పురుషులు 1,600 మీటర్లు, మహిళలు 800 మీటర్లు రన్నింగ్ చేసిన తర్వాత కనీసం కొద్దిపాటి సమయం కూడా ఇవ్వకుండా మిగతా ఈవెంట్లను వెంటనే నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. డిజిటల్ పద్ధతి ద్వారా ఎత్తు కొలవడంతో సాంకేతిక లోపం తలెత్తి చాలా మంది అభ్యర్థులు అర్హతను కోల్పోతున్నారని వివరించారు. ప్రిలిమినరీ పరీక్షా ప్రశ్నాపత్రాల్లో కూడా దాదాపు 22 ప్రశ్నలు తప్పుగా ముద్రించారని తెలిపారు. మల్టిపుల్ ప్రశ్నలకు పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు బాధ్యత వహించి ఏడు మార్కులు కలపాలంటూ హైకోర్టు తీర్పునిచ్చినా ఇప్పటికీ బోర్డుగాని, ప్రభుత్వం గాని పట్టించుకోలేదని విమర్శించారు. ఈ 22 తప్పుడు ప్రశ్నలకు మార్కులు కలిపితే సుమారు 50 వేల మంది అభ్యర్థులు అర్హత పొందే అవకాశముందని పేర్కొన్నారు. కానీ దీనిపై ప్రభుత్వం, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సరైన నిర్ణయం తీసుకోకపోవడంతో అభ్యర్థులు ఆందోళనలో ఉన్నారని తెలిపారు. పాత నిబంధనల ప్రకారమే పోలీసు నియామ కాలను జరపాలనీ, ఈవెంట్లలో సడలింపు ఇవ్వాలనీ, అందుకోసం ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

డిమాండ్లు

- రన్నింగ్‌లో అర్హత పొందిన అభ్యర్థులందరినీ మెయిన్స్‌కు అవకాశం కల్పించాలి.
- లాంగ్‌జంప్‌ను నాలుగు మీటర్ల నుంచి 3.80 మీటర్లకు తగ్గించి, ఆన్ ద లైన్ జంప్‌ను అనుమతించాలి.
- షార్ట్‌పుట్‌ను ఆరు మీటర్ల నుంచి 5.60 మీటర్లకు తగ్గించాలి.
- డిజిటల్ విధానంలో కాకుండా, పాత పద్ధతిలోనే మ్యానువల్‌గా అభ్యర్థుల ఎత్తు, కొలతలు తీసుకోవాలి
- రన్నింగ్ అనంతరం రెండు గంటలు లేదా ఒక రోజు సమయమిచ్చి మిగతా ఈవెంట్లను నిర్వహించాలి.
- ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టులకు సంబంధించి వేర్వేరుగా ఈవెంట్ల నిర్వహించాలి.
- కమ్యూనికేషన్, ఫైర్‌మెన్, సివిల్ విభాగాల్లో బెస్ట్ ఆఫ్ టూ ఈవెంట్లను అమలు చేయాలి.

ఆర్టీసీ ఉద్యోగులకు మరో డిఏ

- ఫిబ్రవరి జీతంతో చెల్లింపు
- సంస్థపై దుష్ప్రచారం నమ్మొద్దు
- ప్రయివేటుతో పోటీ పడాల్సిందే...
- ఉద్యోగుల సంక్షేమ మండలి రాష్ట్రస్థాయి సమావేశంలో ఎమ్‌డీ వీసీ సజ్జనార్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) ఉద్యోగులకు మరో విడత కరువు భత్యం(డీఏ)ను మంజూరు చేస్తున్నట్టు మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ తెలిపారు. ఫిబ్రవరి నెల జీతంతో కలిపి ఈ డిఏ సొమ్ము చెల్లిస్తామని చెప్పారు. బుధవారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని టీఎస్ఆర్టీసీ కళాభవన్‌లో ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమ మండలి రాష్ట్రస్థాయి సమావేశం జరిగింది. దీనికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంతకుముందు ఆయన క్షేత్రస్థాయి సభ్యుల సూచనలు, సలహాలను విన్నారు. విధుల్లో తమకు ఎదురవుతున్న పలు సమస్యల్ని, పనిభారాన్ని వారు ఈ సందర్భంగా ఎమ్‌డీ దృష్టికి తీసుకొచ్చారు. వేతన సవరణ (పీఆర్సీ) గురించి అడిగారు. అనంతరం సజ్జనార్ మాట్లాడుతూ పీఆర్సీ తమ దృష్టిలో ఉన్నదనీ, సమయం వచ్చినప్పుడు దానిపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. పనిని భారంగా ఫీల్ అవ్వొద్దనీ, దాన్ని బాధ్యతగా స్వీకరించాలని చెప్పారు. 2022లో ఉద్యోగుల కృషి వల్లే 70 శాతం నష్టాల్ని తగ్గించామన్నారు. కష్టపడే ఉద్యోగులను సంస్థ తప్పక గుర్తిస్తుందన్నారు. ఉద్యోగులను తగ్గించేందుకు మేనేజ్‌మెంట్ కుట్ర చేస్తున్నదనీ, ఉద్దేశ్యపూర్వకంగా అన్‌ఫిట్ చేయడానికి ప్రయత్నిస్తున్నారనే దుష్ప్రచారం తన దృష్టికి వచ్చింది. ఆ సమయంలో ఎంప్లాయిస్ వెల్ఫేర్‌బోర్డు సభ్యులు క్షేత్రస్థాయిలో ఈ ప్రచారాన్ని తిప్పికొట్టి, ఆదర్శంగా నిలిచారన్నారు. సంస్థ అభివృద్ధి కోసం ఉద్యోగులు 10-12 గంటలు పనిచేస్తున్నారనీ, వారి సంక్షేమానికే తొలి ప్రాధాన్యత అనీ చెప్పారు. పోలీసు శాఖ కంటే ఎక్కువగాఆర్టీసీ కార్మికులే ఎక్కువగా కష్టపడుతున్నారని అన్నారు. సంస్థకు ఉద్యోగులు, ప్రయాణీకులు రెండు కండ్లు వంటి వారనీ, సంస్థ స్వయం సమృద్ధి కోసం సమిష్టిగా పనిచేయాలని చెప్పారు. ఇప్పటికే ఐదు డిఏలు, ఇన్సెంటివ్స్ ఇచ్చామనీ, జీతం రూ.6 వేల నుంచి రూ.7 వేలకు పైగా పెరిగిందని తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులు విధులు నిర్వహణలో సామాజిక బాధ్యతలో భాగంగా 300 మంది ప్రాణాలను కాపాడారని ప్రసంసించారు. ఎక్స్‌ట్రా మైల్ సాధిస్తూ, మంచి పేరు సాధిస్తున్న ఉద్యోగులే ఆర్టీసీకి బ్రాండ్ అంబాసిడర్లు అని చెప్పారు. ప్రయివేటు రంగం నుంచి ఆర్టీసీకి విపరీతమైన పోటీ ఉందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజా రవాణా ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలోనే ప్రయాణికులకు స్మార్ట్ కార్డు సదుపాయాన్ని కల్పిస్తామనీ, దీని ద్వారా ఎక్కువగా ప్రయాణించే వారికి లాయల్టీ పాయింట్లను మంజూరు చేస్తామని వివరించారు. అనంతరం ఉద్యోగుల సంక్షేమ మండలిలో ఉత్తమ పనితీరు కనపరిచిన సభ్యులను శాలువాలు కప్పి, ప్రసంసాపత్రాలు ఇచ్చి సన్మానించారు. 3 జోన్ల నుంచి రీజియన్స్‌కు ఇద్దరి చొప్పున మొత్తం 22 మంది సభ్యులను ఎంపిక చేశారు. విధుల్లో సామాజిక బాధ్యతలు నిర్వహించిన ఉద్యోగులు, ఎక్స్‌ట్రా మైలేజ్ సాధించిన డ్రైవర్లు, మెకానిక్‌లను సన్మానించారు. కార్యక్రమంలో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ రవీందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, పురుషోత్తం, యాదగిరి, చీఫ్ పర్సనల్ మేనేజర్ కృష్ణకాంత్, సి.ఎం (ఎఫ్అండ్ఎం) పుష్పకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఫేక్ జాబ్స్...

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొన్నది. ఒక నెల రోజులపాటు కొంతమందిని ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో టికెట్ ఎగ్జామినర్‌గా నియమించినట్టు కూడా తెలిసింది. జాబ్ స్కాం రాకెట్స్ నడుపుతున్న అసలు వ్యక్తులు దేశం బయట ఉన్నారని పోలీసుల విచారణలో తేలింది. దుబాయ్, బ్యాంకాక్‌లలో ఉంటూ, తమ ఏజెంట్లను భారత్‌లో నియమించుకొని జాబ్ స్కాంలకు పాల్పడుతున్నట్టు పోలీసులు చెబుతున్నారు.

అక్రమంగా విదేశాలకు

విదేశాల్లో మంచి మంచి ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ జరిగే మోసాల కు అడ్డుఅదుపు ఉండటం లేదు. వివిధ రకాల ఎంప్లాయ్‌మెంట్ వెబ్‌సైట్స్ నడుపు తున్న వ్యక్తులు అభ్యర్థులను అక్రమంగా మయన్మార్, థాయిలాండ్ కు తరలిస్తున్నారు. లావోస్, కంబోడియాలకు వెళ్లాక సైబర్ క్రైం నేరాల కింద అరెస్టు అవుతు న్నారు. భారత్‌లో నిరుద్యోగ సమస్య తీవ్రస్థాయిలో ఉండటమే ఈ జాబ్ స్కాంల కు కారణమవుతోందని విశ్లేషకు లు చెబుతు న్నారు. ప్రభుత్వ, ప్రయివేటు రంగం లో నియామకాలు లేక పోవటం సమస్య తీవ్రతను మరింత పెంచిందన్నారు. నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో జాబ్ స్కాంలు ఎక్కువగా జరుగుతున్నాయని సమాచారం.

- ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం పరిస్థితులు మెల్ల మెల్లగా విస్తరిస్తున్నాయి. దాంతో పలు కంపెనీలు కొత్త నియామకాలకు ఫులిస్టాప్ పెట్టింది.
- భారతదేశ కార్మిక రంగంపైనా మాంద్యం ప్రభావం తీవ్రస్థాయిలో ఉండబోతోందని అంచనాలు వెలువడుతున్నాయి.
- 2020లో 15-29 ఏండ్ల మధ్య ఉన్న యువకులు ఉద్యోగాలు కోల్పోవటమేగాక, తిరిగి పొంద లేదని ఒక సర్వే చెప్పింది.

నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉన్న రాష్ట్రాలు
(సీఎంఐఈ డిసెంబర్ సర్వే)

రాష్ట్రం	నిరుద్యోగరేటు
హర్యానా	37.4శాతం
రాజస్థాన్	28.5శాతం
ఢిల్లీ	20.8శాతం
బీహార్	19.1శాతం
జార్ఖండ్	18శాతం
జమ్ముకాశ్మీర్	14.8శాతం
త్రిపుర	14.3శాతం
సిక్కిం	13.6శాతం
గోవా	9.9శాతం
ఆంధ్రప్రదేశ్	7.7శాతం

ఆర్టీసీ కుదింపే!

విస్తరణ లేదు...ప్రయివేటుకే పెద్దపీట...

- ఎలక్ట్రిక్ అద్దె బస్సుల ప్రవేశంతో ఇప్పుడు కార్యాచరణ
- 2025 నాటికి సంస్థలో 70 శాతం అద్దెబస్సులే..
- సంస్థకు కావల్సింది 25,081 మంది ఉద్యోగులే
- 24,652 మందిని తగ్గించాలని అప్పట్లోనే ప్రతిపాదన
- అమల్లోనే వీఆర్ఎస్...
- 2019లోనే పక్కా ప్రణాళిక
- ఆర్టీసీకి ప్రభుత్వ 'సహకారం' డొల్లే!



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

టీఎస్‌ఆర్టీసీని పూర్తిస్థాయిలో కుదించేలా ప్రభుత్వం భారీ కసరత్తునే ప్రారంభించింది. దీనికోసం పక్కా ప్రణాళికను దశలవారీగా అమలు చేసేలా వ్యూహాలు రూపొందించింది. నిన్న మొన్నటి వరకు ఆర్టీసీ అప్పులపాలైందని ప్రచారం చేసిన ప్రభుత్వం, ఇప్పుడు యాజమాన్యం తీసుకుంటున్న చర్యల వల్ల నష్టాలు తగ్గుతున్నాయని చెప్తున్నది. ఈ చర్యల్ని విశ్లేషిస్తే, ప్రధానంగా సంస్థలో బస్సులు, ఉద్యోగుల సంఖ్యను కుదించుకోవడమే లక్ష్యంగా యాజమాన్యం పనిచేసినట్టు స్పష్టమవుతున్నది. ఆర్టీసీకి బడ్జెట్‌లో రూ.1,500 కోట్లు కేటాయించామని ప్రచారం చేసుకుంటున్న ప్రభుత్వం ఆ సంస్థకు వివిధ పథకాలు, రీయింబర్స్‌మెంట్ కింద ఇవ్వాల్సిన సొమ్ము ఎంత అనే విషయాలు మాత్రం వెల్లడించట్లేదు. మరో రూ.1,500 కోట్లు అప్పులు తెచ్చుకొనేందుకు గ్యారెంటీ ఇస్తామని ప్రభుత్వం చెప్పింది. ఆ అప్పులకు అసలు, వడ్డీ సహా ఆర్టీసీ యాజమాన్యమే చెల్లించాలి. ప్రభుత్వం కేవలం పూచీకత్తు మాత్రమే ఇస్తుంది. ఆర్టీసీని సగానికి పైగా కుదించేయాలనే ప్రతిపాదనలకు 2019లోనే బీజం పడింది. ఆర్టీసీ కార్మికుల 55 రోజుల చారిత్రక సమ్మెను అణచివేయడం కోసం న్యాయస్థానాల్లో రకరకాల అఫిడవిట్లను ప్రభుత్వం దాఖలు చేసిన విషయం తెలిసిందే. అప్పట్లో కార్మికులతో చర్చించాలని సూచిస్తే, తప్పనిసరై అప్పటి రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి సునీల్‌శర్మ ఆ ప్రక్రియను 'మమ' అనిపించారు. ఆ సందర్భంగా కార్మికసంఘాలకు సంస్థ స్థితిగతులపై 12 పేజీలతో కూడిన అసంపూర్తి నివేదికను ఇచ్చారు. దానికి కొనసాగింపుగా ఉన్న 13వ పేజీలో ఆర్టీసీలో సంస్కరణలు పేరుతో పక్కా ప్రణాళికను ప్రభుత్వం రూపొందించింది. సమ్మె విరమణ సమయంలో సీఎం కేసీఆర్ ప్రగతిభవన్‌లో ఆర్టీసీ కార్మికులతో ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా సంస్థలో 50 శాతం ఆర్టీసీ, 50 శాతం ప్రయివేటు ఉంటాయనీ చెప్పారు. ఆ మేరకు సంస్థలో ఉద్యోగులను ఎలా కుదించాలనే ప్రణాళికనూ రూపొందించారు. ఆ సందర్భంలోని 13వ పేజీగా భావిస్తున్న ఆ ప్రతిపాదనల పత్రం రూపొందించే నాటికి సంస్థలో 8,357 ఆర్టీసీ బస్సులు ఉండగా, వాటి సంఖ్యను 5,272కి తగ్గించాలని ప్రతిపాదించారు. అలాగే అప్పటికి సంస్థలో ఉన్న 2,103 అద్దె బస్సుల సంఖ్యను 3,437కి పెంచాలని ప్రతిపాదించారు. 49,733 మంది ఆర్టీసీ ఉద్యోగుల్లో 24,652 మందిని ఇంటికి పంపేయాలనీ ప్రతిపాదించారు. ఆర్టీసీ బస్సుల సంఖ్యను తగ్గించి, అద్దె బస్సులను పెంచుతారు కాబట్టి, సంస్థకు కేవలం 25,081 మంది ఉద్యోగులు సరిపోతారని ఆ ప్రతిపాదనల్లో పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనల నివేదికలోని 13వ పేజీలో... మానవ వనరుల హేతుబద్ధీకరణ కాలమ్ క్రింద "టీఎస్‌ఆర్టీసీలో జీతభత్యాల ఖర్చు అధికంగా ఉంది. ప్రస్తుతం సంస్థ ఆదాయంలో 58 శాతంగా ఉన్నది. సంస్థ మనుగడ రీత్యా మానవ వనరుల ఖర్చును బాగా తగ్గించుకోవాల్సిన అవసరం ఉంది. హేతుబద్ధీకరణ దృష్ట్యా సిబ్బందిని కుదించే అంశంపై పరిశీలన జరిగింది" అని స్పష్టంగా పేర్కొన్నారు. టీఎస్‌ఆర్టీసీలోని అధికారులు, మెడికల్ విభాగం, భద్రతాసిబ్బంది తప్ప, మిగిలిన అన్ని విభాగాల్లోనూ ఉద్యోగుల సంఖ్యను భారీగా తగ్గించేలా ప్రతిపాదనల్లో పేర్కొన్నారు. వీటి అమల్లో భాగంగానే స్వచ్ఛంద ఉద్యోగ విరమణ (వీఆర్ఎస్)ను ఆర్టీసీ యాజమాన్యం ప్రకటించి, దాదాపు రెండువేల మందికి పైగా ఉద్యోగులకు ఇంటికి పంపేసింది. ఇప్పటికీ ఆ వీఆర్ఎస్ 'ఫోర్స్'లోనే ఉన్నట్టు ఇటీవల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ తెలిపారు. అలాగే 2022 వార్షిక నివేదికలో సంస్థలో 44,648 మంది ఉద్యోగులు ఉన్నారని తెలిపారు. ఇప్పుడు సంస్థలో ఉన్న 6,168 ఆర్టీసీ బస్సుల స్థానంలో రీప్లేస్‌మెంట్ కింద 3,360 ఎలక్ట్రిక్ అద్దె బస్సుల్ని ప్రవేశపెట్టనున్నట్టు ప్రకటించారు. ఇప్పటికే సంస్థలో 2,938 అద్దె బస్సులు ఉన్నాయి. ఈ క్రమంలో ఆర్టీసీ కొత్తగా బస్సుల్ని కొనుగోలు చేయబోదని తేల్చిచెప్పారు. ఫలితంగా సంస్థలో దాదాపు 70 శాతానికి పైగా అద్దె బస్సులే నడవనున్నాయి. ఆర్టీసీ బస్సులు ఉండవు కాబట్టి సంస్థలో కొత్తగా ఎలాంటి రిక్రూట్‌మెంట్లూ ఉండబోవు. ఈ ప్రతిపాదనలను అమలుచేస్తే కార్మికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుందనే ఉద్దేశంతోనే ప్రభుత్వం సంస్థలో కార్మిక సంఘాల కార్యకలాపాలను అనుమతించట్లేదు. ఆర్టీసీ పరిరక్షణకు అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తున్నామనే ప్రభుత్వ ప్రకటనల్లోని డొల్లతనాన్ని 2019 నాటి నివేదిక 13వ పేజీ ద్వారా బహిర్గతమైంది.

విభాగాల వారీగా సిబ్బంది తగ్గింపు ఇలా...

క్రసంఖ్య	విభాగం, కేటగిరి	ప్రస్తుత సిబ్బంది	అవసరమైన వారి సంఖ్య	తగ్గింపు
1.	డ్రైవర్లు	18,413	8,613	9,800
2.	కండక్టర్లు	20,125	11,326	8,799
3.	ఆపరేషన్స్ (ట్రాఫిక్ ఇంచార్జి, టీఐ-2/టీఐ-3, తనిఖీ అధికారులు)	2,660	583	2,077
4.	డిపోలు, వర్క్‌షాపులు, టైర్ షాపులు, మెకానికల్ సిబ్బంది, సూపర్‌వైజర్లు	5,941	2,720	3221
5.	జోనల్ స్టోర్స్/ హెడ్ ఆఫీస్, కాంట్రాక్ట్ సెల్, సిబ్బంది, సూపర్‌వైజర్లు	169	93	76
6.	పర్సనల్ విభాగం సిబ్బంది, సూపర్‌వైజర్లు	686	349	337
7.	అకౌంట్స్ విభాగం సూపర్‌వైజర్లు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్స్	531	294	237
8.	కంప్యూటర్స్ విభాగం సూపర్‌వైజర్లు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు	107	61	46
9.	భద్రతాసిబ్బంది, సూపర్‌వైజర్లు	564	564	-
10.	సివిల్ ఇంజనీర్ విభాగం	85	36	49
11.	లీగల్ విభాగం	20	10	10
12.	మెడికల్ విభాగం	108	108	-
13.	అధికారులు	324	324	-
	మొత్తం	49,733	25,081	24,652

మైనార్టీల విదేశీ విద్య స్కాలర్‌షిప్‌కు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ- సిటీబ్యూరో

రాష్ట్రంలోని మైనార్టీ తరగతులకు చెందిన యూజీ, పీజీ విద్యార్థుల ఉన్నత చదువుల నిమిత్తం ఓవర్సీస్ స్కాలర్‌షిప్ దరఖాస్తులకు నోటిఫికేషన్ జారీ అయింది. అమెరికా, లండన్, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, న్యూజిలాండ్, సౌత్ కొరియాతోపాటు సింగపూర్ వంటి దేశాల్లో చదువుకోవడానికి అర్హతలు ఉన్న వారు ఓవర్సీస్ స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తులు చేసుకోవాలని హైదరాబాద్ జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి ముహమ్మద్ ఇల్యాస్ అహ్మద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 1 నుంచి డిసెంబర్ 31మధ్యలో (ఫాల్ సీజన్) అడ్మిషన్లు పొందినవారు ఈ మేరకు దరఖాస్తులు చేసుకునే విధంగా మైనార్టీ విద్యార్థులకు అవకాశం కల్పించినట్టు తెలిపారు. ఈనెల 3 నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమై.. 23 వరకు గడువు కొనసాగుతుందని వివరించారు. ఆన్‌లైన్ ద్వారా చేసుకున్న దరఖాస్తుల ప్రతులను ఫిబ్రవరి నెలాఖరులోగా సాయంత్రం 5గంటలలోపు హైదరాబాద్ జిల్లా మైనార్టీ అధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు. పూర్తి వివరాల కోసం తెలంగాణ ఈపాస్ అధికారిక వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు. www.telanganaepass.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.5లక్షల లోపు ఉండాలన్నారు.

సంఘర్ష యాత్రకు కార్మిక నీరాజనం

- స్వాగతం పలికిన ఆటో, కారు, ట్రాలీ డ్రైవర్స్, లారీ ఓనర్స్ అసోసియేషన్లు
- ర్యాలీకి కదిలొచ్చిన వందలాది కార్మికులు
- రవాణా రంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు ఆపాలి
- కేరళలోలా "సవారి" తరహా యాప్ దేశవ్యాప్తం చేయాలి
- రవాణా రంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : ఏఐఆర్టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.వీరయ్య పి.శ్రీకాంత్
- భద్రాచలం, ఇల్లందు, మహబూబాబాద్, మరిపెడ, సూర్యాపేట, మిర్యాలగూడల్లో సీఐటీయూ సంఘర్ష జాత



నవతెలంగాణ-విలేకరులు

చట్టాలు, నిబంధనలు మారుస్తూ కేంద్రంలోని మోడీ, రాష్ట్రాల్లోని కేసీఆర్ ప్రభుత్వాలు రవాణా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రయివేట్ రోడ్ ట్రాన్స్‌ఫోర్ట్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.వీరయ్య, పి.శ్రీకాంత్ అన్నారు. తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రయివేట్ రోడ్ ట్రాన్స్‌ఫోర్ట్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రవాణా రంగ కార్మికుల సంఘర్ష యాత్ర రెండవ రోజైన బుధవారం భద్రాచలం, ఇల్లందు, మురిపెడ, మహబూబాబాద్, సూర్యాపేట, నేరేడుచర్ల, మిర్యాలగూడ పట్టణాల్లో సాగింది. యాత్ర బృందానికి ఆటో, ట్రాలీ, కారు, జీపు డ్రైవర్స్, లారీ ఓనర్స్, తదితర అసోసియేషన్లు, స్థానిక నేతలు ఘన స్వాగతం పలికారు. బుధవారం ఉదయం భద్రాచలంలో ప్రారంభమైంది. ఉదయం జరిగిన సభకు వివిధ రంగాల కార్మికులు భారీగా హాజరయ్యారు. ఆ తర్వాత ఇల్లందు పట్టణంలోని డిగ్రీ కాలేజీ నుంచి కొత్త బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ జరిగింది. అక్కడే సభ జరిపారు. అనంతరం మధ్యాహ్నానికి మహబూబాబాద్ జిల్లాకు యాత్ర చేరుకుంది. పట్టణంలో జ్యోతిబాసు నగర్ వద్ద ఆటోలు, ట్రాలీలు, కార్లు స్వాగతం పలికి అక్కడి నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ అనంతరం బస్టాండ్ వద్ద సభ నిర్వహించారు. కొద్దిసేపు పాదయాత్ర నిర్వహించారు. ఇందులో వివిధ రంగాలకు చెందిన కార్మికులు, కూలీలు, మహిళలు భారీ ఎత్తున హాజరయ్యారు. అక్కడ నుంచి మరిపెడ మండలానికి యాత్ర చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక రాజీవ్ గాంధీ సెంటర్ నుంచి ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ వరకు ఆటోలు, ట్రాలీలు, కార్లు, డ్రైవర్లు సంఘర్ష యాత్రకు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి సూర్యాపేట జిల్లా కేంద్రానికి చేరుకుంది. యాత్రకు కార్మికులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కొత్తబస్టాండ్ సమీపంలో బహిరంగసభ నిర్వహించారు. అనంతరం నేరేడుచర్ల, మిర్యాలగూడకు యాత్ర కొనసాగింది. మిర్యాలగూడలో ఈదులగూడెం సుందరయ్య చౌరస్తా నుంచి రాజీవ్ చౌక్, బస్టాండ్ ఎదురుగా లారీ ఓనర్స్ అసోసియేషన్ భవన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం భారీ బహిరంగసభ నిర్వహించారు.ఈ సందర్భంగా పలు పట్టణాల్లో నిర్వహించిన సభల్లో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.వీరయ్య, పి.శ్రీకాంత్ మాట్లాడారు. తెలంగాణలో 12 లక్షల మంది కార్మికులు రవాణా రంగంలో పనిచేస్తున్నారని, వారి గురించి ఏమాత్రం ప్రభుత్వానికి శ్రద్ధ ఉన్నా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే, ఆర్టీసీని పరిరక్షించాలని, మోటార్ వాహన చట్టం 2019లో సవరణలు చేయాలని కేరళలో 'సవారి' పేరుతో ఏర్పాటుచేసిన సంక్షేమబోర్డు రవాణారంగ కార్మికులకు ఎంతగానో ఉపయోగపడుతోందని, అదే తరహా బోర్డును మన రాష్ట్రంలోనూ ఏర్పాటుచేయాలని తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా తీసుకురావాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల మోటార్ వెహికల్ యాక్ట్ తీసుకొచ్చిన సవరణల ద్వారా కార్మికులపై పెను భారం పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. పెనాల్టీలు, పనిష్మెంట్లను విపరీతంగా పెంచడం ద్వారా కార్మికులు తన సంపాదనలో సగానికి పైగా వీటికి పోతున్నాయన్నారు. వారు తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. వాహనాల రద్దీకి అనుగుణంగా రోడ్డు రవాణా రంగంలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరచాలని, ఆర్టీసీని మరింత బలోపేతం చేసి పరిరక్షించాలని, కార్మికులపై ఉన్న ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఆటో, టాటా మ్యాజిక్, జీప్, ట్రాలీలకు అడ్డాలు ఏర్పాటు చేయాలని, ఇబ్బడి ముబ్బడిగా వేస్తున్న పోలీస్ ఫైన్లు నియంత్రించాలని కోరారు. ఈ సమస్యల సాధన కోసం రాబోయే కాలంలో రవాణా రంగ కార్మికుల్ని ఐక్యం చేసేందుకే ఈ జాత రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 2 నుంచి 11 వరకు కొనసాగిస్తున్నట్టు తెలిపారు. జాతా అనంతరం హైదరాబాద్‌లో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించనున్నట్టు చెప్పారు. యాత్రలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు కూరపాటి రమేష్, వివిధ జిల్లాల సీఐటీయూ అధ్యక్ష కార్యదర్శులు, ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు, జిల్లాల నాయకులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు. మిర్యాలగూడ సభలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పాల్గొని మద్దతు తెలిపారు.

సంపాదకీయం

ఆ జారు ఎందుకు కదులుతున్నది..?

'ఎర్ర చీమలు.. నల్ల చీమల్ని ఒక గ్లాసు జారులో పెడితే ఏమీ జరగదు. కానీ ఆ జారును కదిలిస్తే మాత్రం.. ఆ రెండు రకాలూ పోట్లాడుతాయి. నిజానికి అసలైన శత్రువు ఆ జారును కదిలించిన వారే. సమాజంలో కూడా అంతే. ఒకరితో ఒకరం పొట్లాడుకునేటప్పుడు జారును ఊపిందెవరనే దానిపై మనల్ని మనం ప్రశ్నించుకోవాలి...' జేమ్స్ మెర్‌విల్

> ఒక సీనియర్ రాజకీయ నేత విమర్శ చేసినట్టు... 'అసలు ఆయా దేవుళ్ల మీద కామెంట్లు చేసిన వాణ్ని... కొందరు పొలిటీషియన్లు ఎందుకు కలిసినట్టు..? అలా కలిసిన తర్వాతే అతడు ఎందుకు విద్వేష పూరిత వ్యాఖ్యలు చేసినట్టు...?' ఇప్పుడు ఈ లోగుట్టును పోలీసులు, ప్రభుత్వం బట్టబయలు చేయాలి. ఇది తేలితేనే అసలు సమస్యకు పరిష్కారం దొరుకుతుంది.

అనే సుప్రసిద్ధ కామెంటేటర్ చేసిన వ్యాఖ్యలివి. ఇప్పుడు తెలంగాణలో సైతం ఇలాంటి జారుల్నే ఎవరో కదిలిస్తున్న అలికిడి వినబడుతున్నది. అలా కదిలించికపోతే అయ్యప్ప భక్తుల గురించి.. సరస్వతీ మాత గురించి కొంతమంది రెచ్చగొట్టుడు వ్యాఖ్యలు ఎందుకు చేస్తారనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగులుతున్నది.

తెలంగాణ నేల గంగా జమునా తెహజీబ్‌గా వాసికెక్కింది. హైదరాబాద్ సర్వ మతాల.. సకల సాంప్రదాయాల నిలయంగా భాసిల్లుతున్నది. తరతరాలుగా.. కొన్ని వందల ఏండ్లుగా ఇక్కడ హిందూవులు, ముస్లింలు కలిసి 'భాయి భాయి' అనుకుంటూ బతుకుతున్నారు. క్రీస్తు పుట్టిన రోజైన క్రిస్మస్ పర్వదినాన ఆ మతం, ఈ మతమనే తేడా లేకుండా అందరూ వారిచ్చిన కేకులను స్వీకరిస్తారు. తెలుగువారి పండగలైన దసరా, దీపావళి, సంక్రాతి, ఉగాదులకు అటు మహమ్మదీయులు, ఇటు క్రైస్తవులు శుభాకాంక్షలు చెబుతూ ఆయా సందర్భాలను ఆనందంగా ఆస్వాదిస్తుండటం ఇక్కడి గొప్పతనం. ఇలా సహజీనవమూ.. సమభావనమూ అనేది తెలంగాణకే కాదు.. భారతీయ ఆత్మగా వర్ధిల్లుతున్నది.



అయితే జేమ్స్ మెర్‌విల్ చెప్పినట్టు ఇప్పుడు ఇలా కలిసిమెలిసున్న ప్రజల్ని ఎవరో కదిలిస్తున్నారు. అలా కదిలిన ప్రజలు నిత్య జీవిత సమస్యల నుంచి.. ప్రభుత్వాల విధానాల నుంచి పక్కకు పోవాలన్నది వారి లక్ష్యం. అలా పోవటం ద్వారా కులాల కుంపట్లు.. మతాల కొట్లాటలు జరగాలనీ, ఆ విధంగా వచ్చే వేడి ద్వారా తాము 'రాజకీయ చలి' కాచుకోవచ్చునేది వారి దుర్బుద్ధి. అలాంటి నీచమైన బుద్ధిలోంచే ఇప్పుడు మన రాష్ట్రంలో దేవుళ్లు, దేవతల మీద అసందర్భోచిత వ్యాఖ్యలు పుట్టుకొస్తున్నాయి. తెలిసి చేసినా, తెలియక చేసినా తప్పు తప్పే కాబట్టి... అలాంటి వ్యాఖ్యానాలు మున్ముందు దొర్లకుండా ఉండేందుకు సంబంధిత వ్యక్తులను హెచ్చరించాల్సిందే. చట్టపరంగా శిక్షించాల్సిందే. ఇదే సమయంలో ఆ కామెంట్ల వెనుకున్న అదృశ్య శక్తుల పని పట్టకపోతే.. భవిష్యత్తులోనూ ఈ వ్యాఖ్యానాలు పుట్టకమానవనే నగ్న సత్యాన్ని మనం గ్రహించాలి.

ఒక సీనియర్ రాజకీయ నేత విమర్శ చేసినట్టు... 'అసలు ఆయా దేవుళ్ల మీద కామెంట్లు చేసిన వాణ్ని... కొందరు పొలిటీషియన్లు ఎందుకు కలిసినట్టు..? అలా కలిసిన తర్వాతే అతడు ఎందుకు విద్వేష పూరిత వ్యాఖ్యలు చేసినట్టు...?' ఇప్పుడు ఈ లోగుట్టును పోలీసులు, ప్రభుత్వం బట్టబయలు చేయాలి. ఇది తేలితేనే అసలు సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. లేదంటే షరా మామూలుగా అరెస్టులు.. కోర్టులు.. ఆ తర్వాత విడుదల అనేవి చకచగా జరిగిపోతాయి. పరిస్థితి మళ్లీ పునరావృతం అవుతుంది.

మన దేశంలో పార్లమెంటుకో, రాష్ట్ర శాసనసభలకో ఎన్నికలు వచ్చినప్పుడే... సరిహద్దుల్లో విధ్వంసాలు.. చైనా, పాకిస్తాన్‌తో యుద్ధాలు.. మత కల్లోలాలు.. విద్వేష పూరిత ప్రసంగాలు కొనసాగుతుండటం గత ఎనిమిదిన్నరేండ్లుగా ఆనవాయితీగా వస్తోంది. ఇప్పుడు అలాంటి కుయుక్తులు, కుతంత్రాలు మన రాష్ట్రంలోనూ పరాకాష్టకు చేరాయి. ఎందుకంటే... తెలంగాణ శాసనసభకు వచ్చే డిసెంబరులో ఎలక్షన్లు ఉన్నాయి కాబట్టి. త్వరలోనే మరి కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, ఆ తర్వాత పార్లమెంటుకు సైతం ఎన్నికలున్నాయి. ఈ క్రమంలో 'ఏ మాటలు, ఏ నినాదాల వెనుక ఏ ప్రయోజనాలు దాగున్నాయో తెలుసుకోనంత వరకూ జనం మళ్లీ మళ్లీ మోసపోతుంటారు...' అంటూ లెనిన్ మహాశయుడు చెప్పిన హితోక్తిని మనం ఇక్కడ గుర్తు చేసుకోవాలి. పాలకుల రాజకీయ చదరంగంలో పావులుగా మారకుండా జాగరూకతతో వ్యవహరించాలి. లేదంటే మతాల ఆధారంగా ప్రజలను చీల్చటమే లక్ష్యంగా చేసుకుని కొందరు వ్యాఖ్యానాలు చేయటం.. వాటి వెనకున్న నిజానిజాలను గ్రహించకుండా అమాయకపు ప్రజలు ఆయా వీడియోలను వైరల్ చేయటం.. వాటి కోసమే కాసుక్కూర్చున్న కొన్ని శక్తులు రెచ్చిపోవటం.. తద్వారా ఎన్నికల దాకా ఇలాంటి తతంగాలను సాగదీయటం.. ఫలితంగా రాజకీయంగా లబ్దిపొందేందుకు ప్రయత్నించటమనేది ఇక్కడ జరిగే తంతు. అందుకే పరమత సహనం కలిగిన తెలంగాణ సమాజం.. భారత ప్రజలు వాటన్నింటికీ ఎంతో తెలివిగా అడ్డుకట్ట వేయాలి. అప్పుడే ఆయా శక్తులకు మూకుతాడు వేయగలం.

బీజేపీ కొత్త రాజకీయం పాతదే..!

ఈ మధ్య కాలంలో బీజేపీ ఒక వివాదాన్ని రాజేయడానికి మళ్ళీ ప్రయత్నిస్తోంది. ప్రభుత్వం పెత్తనం నుండి హిందూ దేవాలయాలకు "విముక్తి" కల్పించాలన్నది వాళ్ళ డిమాండ్. స్వయంగా కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై ఇందుకోసం తమ ప్రభుత్వం త్వరలో ఒక చట్టం తీసుకురానున్నదంటూ ఓ ప్రకటన కూడా చేశారు. ఇక బీజేపీ అధికారంలో లేని రాష్ట్రాల్లో అక్కడి ఆరెస్సెస్ విభాగాలు ఈ విషయం మీద కోర్టుల్లో వివాదాలు లేపుతున్నాయి. తమిళనాడులో 1959లో చేసిన 'తమిళనాడు హిందూ రెలిజియస్ అండ్ చారిటబుల్ (ట్రస్ట్) యాక్ట్‌ను రద్దు చేయాలంటూ వాళ్ళు కోర్టును ఆశ్రయించారు.



ఎం.వి.ఎస్. శర్మ

ఆరెస్సెస్, బీజేపీ వాదనలు

హిందూ దేవాలయాలను నిర్వహించుకోడానికి ఒక ప్రత్యేకమైన బోర్డును ఏర్పాటు చేస్తామని 2021లో బీజేపీ హామీ ఇచ్చింది. ఆ బోర్డులో హిందూ పండితులు, సాధువులు సభ్యులుగా ఉంటారని సూచించింది. ఇంతవరకూ ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సంస్థలను ప్రయివేటు గ్రూపులకు ఏవిధంగా అప్పజెప్తారన్న ప్రశ్నకు వారినుండి వివరణ లేదు. అసలు పూర్తి వైవిధ్యంతో ఉన్న, భిన్న స్రవంతుల విశ్వాసాలతో ఉన్న హిందూ మతానికి ప్రాతినిధ్యం వహించగలిగేది ఎవరన్నది పెద్ద వివాదంగా మారడానికి మాత్రమే బీజేపీ ప్రతిపాదన తోడ్పడుతుంది. ఆ మధ్య తిరుమలలో వెయ్యి కాళ్ళ మంటపాన్ని కూలగొట్టారు. ఆ విధంగా కూలగొట్టడాన్ని ఆగమశాస్త్రం బలపరుస్తున్నదంటూ ఒక వైష్ణవ సాంప్రదాయానికి ప్రతినిధిగా చెప్పుకునే ఒక జియ్యరు స్వామిగారు ప్రకటిస్తే, అలా కూలగొట్టడం ఆగమ శాస్త్రాలకు విరుద్ధం అంటూ మరో జియ్యరుస్వామి ప్రకటించారు. వైష్ణవం, శైవం, శాక్తేయం, ఇలా రకరకాల మతాలు హిందూమతంగా పరిగణించబడుతున్నాయి. కొంతమంది పండితులో, సాధువులో దేవాలయాల మీద పెత్తనాన్ని తీసుకోవడం అంటే ఆ పండితులకు, సాధువులకు తక్కిన భక్తులకు లేని అధికారాలు ఎవరిచ్చారు? ఎక్కడ నిర్ణయిస్తారు?

ఈ రోజు మన దేశంలో మత విశ్వాసాల ప్రాతిపదికన జరుగుతున్న వ్యాపారం లక్షల కోట్లలో ఉంది. ఇదంతా ప్రజాధనమే. ఇప్పుడు ప్రభుత్వం ఆధ్వర్యంలో దేవాలయాలు ఉంటున్నందువలన ఎక్కడ తేడా వచ్చినా భక్తులు, ప్రజా ప్రతినిధులు అడగడానికి, జోక్యం చేసుకోడానికి వీలు ఉంది. బీజేపీ చెపుతున్న విధంగా గనుక చట్టాలను మార్చితే అంత అపారమైన ధనం, రూ.లక్షల కోట్ల విలువైన ఆస్తులు అన్నీ కొందరు ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడమే అవుతుంది.

రాజ్యాంగం ఏం చెప్తోంది?

మన రాజ్యాంగం 25వ అధికరణలో పౌరులు తమకు నచ్చిన మతాన్ని ప్రబోధించడానికి, ఆచరించడానికి, ప్రచారం చేసుకోడానికి పూర్తి హక్కు కలిగివున్నారని ఉంది. దానినే మనం మతస్వేచ్ఛ అంటాం. ఆ హక్కును కాపాడే బాధ్యత ప్రభుత్వాలది. అయితే అదే అధికరణ లోని ఒక ఉప అధికరణ 25(2)లో మతానికి సంబంధించిన లౌకిక పార్శ్వం (సెక్యులర్ యాస్పెక్ట్ ఆఫ్ రెలిజియన్) విషయంలో చట్టాలు రూపొందించే పరిమితమైన హక్కు ప్రభుత్వానికి ఉందని కూడా రాజ్యాంగం పేర్కొంది. అంటే మతానికి సంబంధించిన విశ్వాసాలు, నమ్మకాలు, సాంప్రదాయాలు, ఆచారాలు వంటివి ఒక పార్శ్వం అయితే ఆ మతానికి సంబంధించిన దేవాలయాల నిర్వహణ, వాటి ఆస్తులు, ఆదాయాలు, ఉద్యోగుల జీతాలు, వారి సంక్షేమం, భక్తుల నుండి వసూలు చేసే రకరకాల రుసుములు, ప్రచురణలు, అమ్మకాలు, భక్తులు విరాళాలుగా ఇచ్చే స్థిర, చరాస్తుల సక్రమ నిర్వహణ-ఇటువంటివన్నీ లౌకిక పార్శ్వం కిందకు వస్తాయి. "ఈ లౌకిక విషయాలన్నింటికీ అతీతం మా విశ్వాసం" అని సంఘపరివారం రెచ్చగొట్టవచ్చు కాని వాళ్ళ కన్ను పడింది మాత్రం ఈ లౌకిక పార్శ్వం మీదనే. మన సామాజిక వ్యవస్థ చాలా అసమానతలతో, వివక్షతలతో నిండి వుంది. సమాజం వదిలించుకోవలసిన దురాచారాలెన్నో ఉన్నాయి. కుల వివక్షత, లింగవివక్షత నేటికీ కొనసాగుతున్నాయి. వాటిని మతం పేరుతో, ధర్మశాస్త్రాల పేరుతో సమర్థిస్తున్నారు.



విశ్వాసం పేరుతో నేడు "అంటరానితనాన్ని సమర్థిస్తాం, పాటిస్తాం, అది మా హక్కు, మా విశ్వాసం" అని ఎవరైనా అనగలరా? బాల్య వివాహాలను, సతి దురాచారాన్ని, వరకట్నాన్ని, జోగినీ వ్యవస్థను విశ్వాసం పేరుతో సమర్థించగలరా? పలు సందర్భాలలో దేవాలయాల్లో సాగిన అవినీతి బాగోతాలు బైటపడ్డాయి. దేవుడి మాన్యాలను అక్రమంగా వ్యక్తులు అనుభవిస్తున్న ఉదంతాలకు లెక్క లేదు. అటువంటప్పుడు "ఇదంతా మత స్వేచ్ఛతో ముడిపడి ఉంది. కనుక ప్రభుత్వం జోక్యం చేసుకోజాలదు" అని చెప్పి చేతులు ముడుచుకుని కూచోవచ్చా?

సుప్రీంకోర్టు వైఖరి ఏమిటి?

గడిచిన కాలంలో తన ముందుకు వచ్చిన అనేక వివాదాలపై తీర్పులనిచ్చే క్రమంలో సుప్రీంకోర్టు ఒక నికరమైన వైఖరినే తీసుకుంటూ వచ్చింది. రాజ్యాంగం మతపరమైన విశ్వాసాలను కలిగివుండే హక్కును కాపాడుతుంది. దానర్థం మతానికి సంబంధించిన లౌకిక, ఆర్థిక, రాజకీయ అంశాల విషయంలో ప్రభుత్వం జోక్యం ఉండకూడదని ఏమాత్రమూ కాదు. ఆ అంశాలపై చట్టాలను రూపొందించే హక్కు ప్రభుత్వానికి ఉంది. ఇదే సుప్రీంకోర్టు వైఖరి. ఆ క్రమంలోనే తమిళనాడు ప్రభుత్వం 1959లో చేసిన చట్టం చెల్లుతుందని, ఆ విధమైన చట్టాలను చేసే అధికారం ప్రభుత్వానికి ఉందని సుప్రీంకోర్టు తీర్పు 1959 లోనే ఇచ్చింది.

ప్రభుత్వం జోక్యం ఉండితీరాలి - కమిషన్ నివేదిక

1960లో కేంద్ర ప్రభుత్వం డా. సి.పి.రామస్వామి అయ్యర్ నేతృత్వంలో "హిందూ రెలిజియస్ ఎండోమెంట్స్ కమిషన్" ను ఏర్పాటు చేసింది. హిందూ మత ధార్మిక సంస్థల పరిస్థితులను అధ్యయనం చేయడం ఆ కమిషన్ పని. అధ్యయనం చేసిన తర్వాత రామస్వామి కమిషన్ చాలా స్పష్టంగా "దేవాలయాల, ధార్మిక సంస్థల నిర్వహణలో అవకతవకలు, అవినీతి జరగకుండా ఉండాలంటే అందుకు ప్రభుత్వం కంట్రోలు వాటిపై ఉండడం తప్పనిసరి" అని నివేదికలో పేర్కొంది. కొన్ని రాష్ట్రాలలో అక్కడి ప్రభుత్వాలు బాధ్యతగా వ్యవహరించకపోవడం వల్లనే అక్కడి దేవాలయాల్లో పలు అక్రమాలు జరిగాయని దృష్టాంతాలతో నివేదికను సమర్పించింది. ప్రభుత్వం జోక్యం చేసుకోవడం జరిగిన తర్వాతనే పలు దేవాలయాల అభివృద్ధి జరిగింది. అందుకు తిరుమల తిరుపతి దేవస్థానమే ఒక పెద్ద ఉదాహరణ. దేవాలయం నిర్వహణతోబాటు పలు సేవా, విద్యా, వైద్య సహాయ కార్యక్రమాలు టీటీడీ ఆధ్వర్యంలో సాగుతున్నాయి. ఇటువంటి దేవాలయాలు ఇంకా చాలానే ఉన్నాయి. వీటికి ప్రతీరోజూ కోట్లలో ఆదాయం వస్తోంది. హుండీలో పడే ప్రతీ పైసాకూ లెక్క ఉండే విధానం అమలులో ఉంది. ప్రభుత్వ పర్యవేక్షణ వల్లనే ఇది జరుగుతోంది. అదే జవాబుదారీతనంలేని ప్రయివేటు వ్యక్తుల చేతుల్లో దేవాలయాల నిర్వహణ పడితే పరిస్థితి ఏమవుతుందో ఊహించుకోవడం కష్టమేమీ కాదు. కేరళ, తమిళనాడు తదితర రాష్ట్రాలలో దేవాలయాల్లో అర్చకుల నియామకం, శిక్షణ విషయంలో దళిత, బి.సి కులాల వారికి అవకాశాలు కల్పించడం, స్త్రీలను అర్చకులుగా నియమించడం వంటి సంస్కరణలు వచ్చాయి. ఛాందసవాదులు, సాధువులు దేవాలయాలపై పెత్తనం మొదలుపెడితే ఇటువంటివి జరుగుతాయా? అపారమైన ప్రజాసంపద దేవాలయాల వద్ద పోగుబడి ఉంది. దానిని పరిరక్షించే బాధ్యత ప్రభుత్వానికి లేదా?

> ప్రస్తుత నయా ఉదారవాద సమాజంలో ప్రతీదీ సరుకుగా దిగజారిపోయింది. ప్రజల విశ్వాసాలూ సరుకుగా మారిపోతున్నాయి. గాడ్ మార్కెట్ అన్న పుస్తకంలో రచయిత్రి మీరా నందా అన్ని మతాల ప్రజల్లోనూ పెరిగిన మతపరమైన కార్యక్రమాల జోరు గురించి, ఆ ప్రజల విశ్వాసాలే లక్షల కోట్ల వ్యాపారంగా ఏవిధంగా మారిపోతున్నాయన్న వివరం గురించి లోతుగా పేర్కొన్నారు. ఇప్పుడు మన దేశంలో ఆ వ్యాపారం ఎంత విస్తరిస్తున్నా, దానికి కేంద్రాలుగా ఉన్న దేవాలయాల మీదనైనా ప్రభుత్వం అదుపు కలిగి ఉంది. దానిని కూడా లేకుండా చేసేస్తే అప్పుడిక ఆ లక్షల కోట్లను తమకు నచ్చినట్లు వాడుకోవచ్చు. ఎవరికీ జవాబు చెప్పనవసరం ఉండదు. ఇదే బీజేపీ వ్యూహం.

ప్రస్తుత నయా ఉదారవాద సమాజంలో ప్రతీదీ సరుకుగా దిగజారిపోయింది. ప్రజల విశ్వాసాలూ సరుకుగా మారిపోతున్నాయి. గాడ్ మార్కెట్ అన్న పుస్తకంలో రచయిత్రి మీరా నందా అన్ని మతాల ప్రజల్లోనూ పెరిగిన మతపరమైన కార్యక్రమాల జోరు గురించి, ఆ ప్రజల విశ్వాసాలే లక్షల కోట్ల వ్యాపారంగా ఏవిధంగా మారిపోతున్నాయన్న వివరం గురించి లోతుగా పేర్కొన్నారు. ఇప్పుడు మన దేశంలో ఆ వ్యాపారం ఎంత విస్తరిస్తున్నా, దానికి కేంద్రాలుగా ఉన్న దేవాలయాల మీదనైనా ప్రభుత్వం అదుపు కలిగి ఉంది. దానిని కూడా లేకుండా చేసేస్తే అప్పుడిక ఆ లక్షల కోట్లను తమకు నచ్చినట్లు వాడుకోవచ్చు. ఎవరికీ జవాబు చెప్పనవసరం ఉండదు. ఇదే బీజేపీ వ్యూహం. కాసుల మీద ప్రేమకు మత విశ్వాసం అన్న ముసుగు వేసి ప్రజానీకాన్ని రెచ్చగొట్టి తమ పబ్బం గడుపుకోవాలన్నదే వారి వ్యూహం.

మరింత పారదర్శకంగా, మరింత జవాబుదారీతనం ఉండేలా దేవాలయాల లౌకిక వ్యవహారాలను ప్రభుత్వం నిర్వహించడమే సరైన మార్గం. అయినా, మోక్షసాధనే జీవిత లక్ష్యంగా ప్రకటించుకుని, ఉపనిషత్తుల్లోని పరమాత్మ సారాన్ని వెతికి పట్టుకుని, సర్వం త్యజించి విరాగులైనవారికి, అంతా మిథ్య అని ప్రబోధించేవారికి, దేవాలయాల నిర్వహణ బాధ్యత అప్పజెప్తే పాపం, వాళ్ళంతా శ్లేష్మంలో పడ్డ ఈగల్లా అయిపోరూ! యోగులకు, సర్వసంగ పరిత్యాగులకు ఇంతటి శిక్షలు వేయడం బిజెపికి తగునా?

> ఈ రోజు మన దేశంలో మత విశ్వాసాల ప్రాతిపదికన జరుగుతున్న వ్యాపారం లక్షల కోట్లలో ఉంది. ఇదంతా ప్రజాధనమే. ఇప్పుడు ప్రభుత్వం ఆధ్వర్యంలో దేవాలయాలు ఉంటున్నందువలన ఎక్కడ తేడా వచ్చినా భక్తులు, ప్రజా ప్రతినిధులు అడగడానికి, జోక్యం చేసుకోడానికి వీలు ఉంది. బీజేపీ చెపుతున్న విధంగా గనుక చట్టాలను మార్చితే అంత అపారమైన ధనం, రూ.లక్షల కోట్ల విలువైన ఆస్తులు అన్నీ కొందరు ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడమే అవుతుంది.



రెండు ప్రపంచ యుద్ధాలు మిగిల్చిన మిలియన్ల అనాథలు

యుద్ధాలు ఏ స్థాయిలో జరిగినా అవి మిగిల్చే విషాదాలు మాత్రం దీర్ఘకాలం పాటు మానవాళిని వెంటాడుతూ పీడిస్తూనే ఉంటాయి. గెలుపోటములు ఎలా ఉన్నా యుద్ధం చేసిన ఇరు పక్షాలు ఆర్థిక నష్టాలతో పాటు జవాన్లు, సామాన్య జనాల మరణాలు, దీర్ఘకాల జబ్బులు, తీవ్ర గాయాలను తలుచుకొని భావోద్వేగంలో దుఃఖించాల్సిందే. యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన వీరుల కుటుంబాలు కన్నీటి సాగరంలో జీవచ్ఛవాల్లా బతుకులు ఈడుస్తుంటారు. యుద్ధాలు, జాతి వివక్ష పోరాటాలు, అంతర్గత సంఘర్షణల్లో ప్రాణాలు కోల్పోయిన వ్యక్తుల కుటుంబాల పిల్లలు అనాథలుగా మిగిలి పోతున్నారు. యుద్ధాలు మిగిల్చిన అనాథలకు చేయూతను ఇవ్వడానికి వేదికగా ప్రతి ఏట జనవరి 6 రోజున 'ప్రపంచ యుద్ధ అనాథల దినం (వరల్డ్ డే ఫర్ వార్ ఆర్ఫన్స్)' నిర్వహిస్తున్నారు.

రెండు ప్రపంచ యుద్ధాలు - మిలియన్ల అనాథ పిల్లలు

రెండు ప్రపంచ యుద్ధాలు మిగిల్చిన విషాదాలు అనంతమైనవి. చరిత్ర చవి చూసిన రెండు ఈ విషాదాల్లో మిలియన్ల పిల్లలు అనాథలు అయ్యారు. ప్రతి ఏట యుద్ధ అనాథల సంఖ్య క్రమంగా తగ్గుతూ నేడు ఏడాదికి 0.7 శాతానికి చేరింది. ప్రపంచవ్యాప్తంగా 1990లో 146 మిలియన్ల అనాథలు ఉండగా, 2000లో 155 మిలియన్లు, 2015లో 140 మిలియన్ల యుద్ధ అనాథలు (ఆసియాలో 61 మిలియన్లు, ఆఫ్రికాలో 52 మిలియన్లు, లాటిన్ అమెరికాలో 10 మిలియన్లు, యూరెప్‌లో 7.3 మిలియన్ల అనాథలు) ఉన్నారని తేలింది. ఈ యుద్ధ అనాథలు సమాజం చిన్న చూపుకు, శ్రమ దోపిడీకి గురవడం, సామాజిక భావోద్వేగ వివక్షలు, మానసిక కంగుబాటు, లైంగిక హింసకి గురవడం, బడులకు దూరంగా వెట్టి చాకిరీలో మగ్గడం లాంటి అమానవీయ చర్యల్లో చిక్కుకొని దుర్భర బతుకులు అనుభవిస్తున్నారు. 'వార్ జోన్ల'లోని అసంఖ్యాక యుద్ధ అనాథల కష్టాలు మరింత వర్ణణాతీతంగా ఉంటాయి.

యుద్ధ అనాథలను అక్కున చేర్చుకుందాం

యుద్ధ అనాథల్ని అక్కున చేర్చుకోవడం, ఉచిత విద్య వైద్య సదుపాయాలు కల్పించడం, అర్హత కలిగిన అనాథలకు ఉద్యోగాల్లో ప్రాధాన్యత ఇవ్వడం, మానవీయ కోణంతో వారి కుటుంబాలకు రక్షణ కల్పించడం, ప్రభుత్వ ప్రభుత్వేతర, పౌర సమాజ కనీస బాధ్యతగా భావించాలి. అనాథల వ్యథలున్న సమాజం నరక సమానమని భావిస్తూ అనాథలకు అమ్మనాన్నలుగా, ఆర్థిక వనరులుగా పౌరసమాజం గొడుగు పట్టడానికి వెనకడుగు వేయరాదు. కుటుంబ పెద్దను జాతి హితం కోసం కోల్పోయిన కుటుంబాలు అనాథలు కాకుండా చూడటం దేశభక్తుల విధి. అనాథల్ని అలక్ష్యం చేసిన సమాజంలో అశాంతి నెలకొనవచ్చని మరువరాదు. అనాథ బాలల బంగారు భవిష్యత్తును ఆదిలోనే తుంచరాదు. అనాథల ఆక్రందనలు, అమానవీయతకు సాక్ష్యాలని గుర్తుంచుకోవాలి. దేశాభివద్ధిలో యుద్ధ అనాథల్ని భాగస్వాములు చేస్తూ, మానవీయతను వికసింప చేద్దాం.

(జనవరి 6 "ప్రపంచ యుద్ధ అనాథల దినం")

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, సెల్:9949700037



చలనశీలతే వరం

అవునూ...
సెత్తుటి చుక్కకు నేర్పిందెవరు?
నిన్ను చూస్తేనే భయపడేంత
ఎరుపెక్కాలి నువ్వని.
ఎప్పుడూ విడివిడిగా ఉండే
కారుమబ్బులను ఎకాయెకి కలిపిందెవరు?
తాత్కాలికంగా వెలుగును
తరిమివేయాలి మీరని.
అప్పటికప్పుడు ఆకులు రాల్చుకొమ్మని
చెట్లను ఆతురత పెట్టిందెవరు?
అవసానాన్ని అంత కష్టపడి
మోయాల్సిన అవసరం మీకు లేదని.
మలినాలన్నీ తొలినాళ్లలోనే తోసివేయమని
నదులకు నిధులిచ్చి మరీ విధులప్పజెప్పిందెవరు?
నీలి రంగుతో ఒళ్ళంతా
నిగనిగలాడాలి నువ్వని.
గమ్యం లేని గమనం చేయమని
గాలికి చెప్పిందెవరు?
ప్రాణులకు చలనశీలతనిచ్చే
వరమవ్వాలి నువ్వని.
కదిలే ప్రతి సృష్టి ప్రేరణాత్మకమైన ఓ కథ
చెబుతూనే ఉంది నేర్చుకో మెల్లగా.
నేడో రేపో నిన్ను నీవు మార్చుకో
అందమైన హరివిల్లుగా...

- కమలేశ్, సెల్ :9160396596

స్కీం వర్కర్ల హక్కుల కోసం...

అచ్చేదిన్ పేరుతో అధికారంలోకి వచ్చిన నరేంద్రమోడీ ప్రభుత్వం గత ఎనిమిదేండ్ల కాలంలో స్కీంలను, స్కీం వర్కర్ల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించింది. నిరసిస్తూ, స్కీంల రక్షణ, స్కీం వర్కర్ల హక్కుల సాధన కోసం దీనిని జనవరి 6న స్కీం వర్కర్లందరూ దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేయాలని స్కీం వర్కర్ల జాతీయ సదస్సు నిర్ణయం చేసింది. అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, ఎన్‌హెచ్ఎం, గ్రామీణ ఉపాధీ హామీ, ఐకెపి వివోఏలు, సర్వశిక్షా అభియాన్ తదితర 72 స్కీంలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. ఇందులో దేశంలో ఒక కోటి మంది, మన రాష్ట్రంలో మూడున్నర లక్షల మంది స్కీం వర్కర్లు గత 40సంవత్సరాలకు పైగా పని చేస్తున్నారు. వీరిలో అత్యధికులు మహిళలు, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువ మంది ఉన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను ప్రజలకు చేరవేయడంలో స్కీం వర్కర్లు కీలకపాత్ర పోషిస్తున్నారు. కరోనా సమయంలో ప్రజలకు సేవలందించి, కరోనాను కట్టడి చేయడంలో స్కీం వర్కర్లు ముఖ్యపాత్ర పోషించారు.



పి. జయలక్ష్మి

అయినా వీరికి ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు కల్పించకుండా ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయి. ఒకవైపు ఆకాశాన్నంటుతున్న నిత్యావసర సరుకుల ధరలు, మరోవైపు చాలీచాలని వేతనాలతో స్కీం వర్కర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మోయలేని పనిభారంతో కునారిల్లుతున్నారు. ఆశా, మధ్యాహ్నభోజనం తదితర స్కీం వర్కర్లకు నేటికి ప్రసూతి సెలవులు కూడా లేవంటే స్కీం వర్కర్ల సమస్యల పట్ల ప్రభుత్వాలు ఎంత బాధ్యతా రాహిత్యంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. కేంద్రం వీరిని కేవలం వాలంటీర్లుగా భావిస్తూ గౌరవ వేతనం, ప్రోత్సాహకాల పేరుతో స్కీం వర్కర్ల శ్రమను దోచుకుంటున్నది.

దేశవ్యాప్తంగా స్కీం వర్కర్లు సిఐటియు ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించారు. ఈ పోరాటాల ఫలితంగా 2013 మే నెలలో 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, స్కీంల ప్రయివేటీకరణ ఆపాలని తీర్మానం చేసింది. ఈ నిర్ణయం జరిగి 8సంవత్సరాలు దాటింది. అయినా కేంద్ర ప్రభుత్వం వీటిని అమలు చేయడంలేదు. దీనివల్ల ప్రజలు, స్కీం వర్కర్లు తీవ్రంగా నష్టపోతున్నారు. పైగా స్కీం వర్కర్లు ఎలాంటి చట్టాల పరిధిలోకి రారని నిసిగ్గుగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేసింది. ఈ నిర్ణయాన్ని దేశవ్యాప్తంగా స్కీం వర్కర్లు వ్యతిరేకిస్తున్నారు. 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫార్సుల ప్రకారం స్కీం వర్కర్లను చట్టబద్ధ సౌకర్యాల పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. నయా ఉదారవాద విధానాల ప్రారంభంతో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ప్రజలకు కనీస హక్కులు కల్పించే బాధ్యత నుంచి వైదొలగి, ఖర్చుల తగ్గింపు పేరుతో పొదుపు చర్యలను ప్రవేశపెడుతున్నాయి. నిరంతర పోరాటాలు, అనేక ప్రజా ఉద్యమాల కారణంగా ప్రభుత్వాలు శాశ్వత వ్యవస్థలు, శాఖల స్థానంలో కనీసం కొన్ని 'సంక్షేమ పథకాలను' ప్రవేశ పెట్టవలసి వచ్చింది. ముఖ్యంగా ఆహారం, ఆరోగ్యం, విద్య మొదలైన ప్రాథమిక హక్కులను నిర్ధారించడానికి చట్టాలను ప్రవేశపెట్టవలసి వచ్చింది. ఈ నేపథ్యంలో వచ్చినవే అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, ఎన్‌హెచ్ఎం తదితర స్కీంలు.

సుప్రీంకోర్టు, కాగ్ నివేదిక, యూనిసెఫ్ లాంటి జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఈ స్కీంల సేవలు బాగున్నాయని, స్కీంలను ఇంకా బలోపేతం చేయాలని సూచించాయి. 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ అయితే స్కీమ్‌లను ప్రయివేటీకరణ చేయకూడదని తీర్మానమే చేసింది. కానీ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఈ అంశాలను పరిగణలోకి తీసుకోవడం లేదు. పైగా స్కీంలను నిర్వీర్యం చేసే అనేక ప్రయత్నాలు ఈ కాలంలో చేసింది. స్కీంల పరిరక్షణ కోసం ఆలోచించే ప్రణాళికా సంఘాన్ని రద్దు చేసింది. దీని స్థానంలో స్కీంలను నిర్వీర్యం చేయడానికి నిటి ఆయోగ్‌ను ప్రవేశపెట్టింది. స్కీంలకు ఈ కాలంలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయింపులు పెంచలేదు సరికదా 60శాతానికి తగ్గించింది. స్కీంలను ఎప్పుడైనా నిలుపుదల చేసే విధంగా అధికారాన్ని తన గుప్పిట్లో పెట్టుకున్నది.



స్కీంలలో ప్రత్యక్ష నగదుబదిలీ, స్కీం సేవలకు ఆధార్‌ను లింక్ చేయడం, ఎన్ఇపి 2020 కింద 3-6 సంవత్సరాల పాఠశాల పిల్లలను విద్యాశాఖకు అప్పగించడం, కార్పొరేట్‌లు నడిపే కేంద్రీకృత వంటగదులను ప్రవేశపెట్టడం ద్వారా మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రయివేటీకరించడం, జాతీయ డిజిటల్ మిషన్ ద్వారా ప్రజారోగ్యాన్ని ప్రయివేటీకరించటం మొదలైన విధానాలన్నీ స్కీంలను నీరు గార్చడానికి కేంద్ర ప్రభుత్వం వేస్తున్న ఎత్తుగడలే.

మన దేశానికి స్వాతంత్యం వచ్చి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కాలాన్ని అమృత కాలంగా పేర్కొంటూ దేశవ్యాప్తంగా అమృతోత్సవాలు జరపాలని బీజేపీ ప్రభుత్వం నిర్ణయం చేసింది. కానీ రెండోవైపు మన దేశాన్ని పోషకాహారలోపం, నిరక్షరాస్యత నుంచి విముక్తి చేయాలనే లక్ష్యాన్ని మాత్రం నెరవేర్చలేకపోయింది. దీనికి భిన్నంగా ప్రభుత్వాలు ఒకదాని తర్వాత ఒకటిగా ప్రజా వ్యతిరేక చర్యలు తీసుకుంటున్నాయి. ఈ విధానాల ఫలితంగా దేశంలో 50శాతం మంది పిల్లలు పోషకాహారలోపంతో బాధపడుతున్నారు. 79శాతం మంది మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వ శిశు అభివృద్ధి కేంద్ర మంత్రిత్వశాఖ గణాంకాల ప్రకారం భారతదేశంలో జన్మించిన 2.5కోట్ల మంది పిల్లలలో కేవలం 1.75కోట్లమంది మాత్రమే తమ మొదటి పుట్టినరోజును చూడగలుగుతున్నారు. అంటే ప్రతి సంవత్సరం ఒక సంవత్సరం కంటే తక్కువ వయస్సున్న 75లక్షల మంది పిల్లలు మరణిస్తున్నారు.

ప్రభుత్వాలు అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాల వల్ల ధనిక, పేదల మధ్య అంతరం నిరంతరం పెరుగుతున్నది. ప్రపంచంలో ప్రసవ సమయంలోను ఆ తర్వాత సంభవిస్తున్న మాతా శిశు మరణాలలో 50శాతం మన భారతదేశంలోనే ఉన్నాయి. ప్రపంచంలో ఆకలితో అలమటించే దేశాలలో మన దేశం గత సంవత్సరం కంటే ఆరు పాయింట్లు పడిపోయి మొత్తం 121దేశాల్లో 107వ స్థానానికి చేరుకుంది. ఆకలి, పోషకాహార లోపాన్ని పరిష్కరించడంలో తమ పని తీరును కేంద్ర ప్రభుత్వం ఏ మాత్రం మెరుగుపర్చుకోలేదు. ఈ అంశాలన్నీ దేశంలో స్కీంల ప్రాధాన్యత మరింత అవసరమని తెలియజేస్తున్నాయి.

పై అంశాలతో పాటు బీజేపీ ప్రభుత్వం స్కీంలలో మతాన్ని ముందుకు తీసుకువచ్చి మూఢనమ్మకాలను పెంచే ప్రయత్నం చేస్తున్నది. ఉత్తరప్రదేశ్ తదితర బీజేపీ పాలిత రాష్ట్రాలలో పిల్లలకు తల్లులకు కోడిగుడ్డు పెట్టకూడదని అక్కడి ప్రభుత్వాలు నిర్ణయం చేస్తున్నాయి. స్వయంగా ప్రధాన మంత్రిగారే మన్‌కీ బాత్ కార్యక్రమంలో దేశంలో పోషకాహారలోపం తగ్గాలంటే భజన చేయాలని చెప్పారు. పోషకాహార లోపాన్ని తగ్గించాల్సిన ప్రభుత్వాలే పెంచే ప్రయత్నం చేస్తే ఈ దేశ భవిష్యత్ ఎమవుతుందో అర్థం చేసుకోవచ్చు.

> కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా స్కీం వర్కర్ల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నది.ఈ నేపథ్యంలో పేదల కోసం స్కీంలు అమలు జరగాలంటే, స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలంటే పోరాటం తప్ప మరో మార్గంలేదు. స్కీంల రక్షణ కోసం, స్కీం వర్కర్ల హక్కుల సాధన కోసం 2023 జనవరి 6న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాలలో రాష్ట్రంలోని స్కీం వర్కర్లందరూ ఐక్యంగా పెద్ద సంఖ్యలో నిరసన కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయాల్సిన అవసరం ఉంది.


కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా స్కీం వర్కర్ల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నది. స్కీంల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించడం లేదు. పైగా ప్రయివేటీకరణ విధానాలను ఐసిడిఎస్, మధ్యాహ్న భోజనం, మెడికల్ & హెల్త్‌లో అమలు చేయాలని అనేక ప్రయత్నాలు చేస్తున్నది. అనేక రంగాలలో విపరీతంగా పని భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం పెంచుతున్నది. కానీ పెంచిన పనికి అనుగుణంగా వేతనాలు పెంచడం లేదు. స్కీం వర్కర్ల సమస్యలు పరిశీలించి, పరిష్కారం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. పైగా పోరాటాలపైన ఉక్కుపాదం మోపి అణిచివేయాలని చూస్తున్నది.

ఈ నేపథ్యంలో పేదల కోసం స్కీంలు అమలు జరగాలంటే, స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలంటే పోరాటం తప్ప మరో మార్గంలేదు. స్కీంల రక్షణ కోసం, స్కీం వర్కర్ల హక్కుల సాధన కోసం 2023 జనవరి 6న రాష్ట్ర వ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాలలో రాష్ట్రంలోని స్కీం వర్కర్లందరూ ఐక్యంగా పెద్ద సంఖ్యలో నిరసన కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయాల్సిన అవసరం ఉంది.

సెల్:9490098605

మొలకలతో రుచికరమైన వంటలు

మొలకెత్తిన విత్తనాలు తింటే ఎన్నో పోషకాలు లభిస్తాయని నిపుణుల సూచన. అయితే మొలకలు తినడానికి కొందరు ఇష్టపడరు. అలాంటి వారు మొలకలను నేరుగా తినకుండా రుచికరమైన పదార్థాలను వండుకుని తింటే చాలా బాగుంటుంది. అందుకే ఈరోజు మొలకతో చేసిన కొన్ని రకాల వంటల గురించి తెలుసుకుందాం. ఒక సారి మీరూ ట్రై చేసి చూడండి.



మొలకల సలాడ్



కావల్సిన పదార్థాలు: పెసర మొలకలు - అర కిలో, ఉల్లిగడ్డ - ఒకటి, టమోట - ఒకటి (సన్నగా తరగాలి), పచ్చిమిర్చి - ఒకటి (సన్నగా తరగాలి), కారం - పావు టీస్పూను, చాట్ మసాలా -టీస్పూను, నిమ్మరసం - టీ స్పూను, ఆలూ లేదా మోరంగడ్డ - ఒకటి (ఉడికించాలి), కొత్తిమీర - కొద్దిగా, ఉప్పు - తగినంత.

తయారు చేసే విధానం: మొలకల్ని నీళ్లతో కడగాలి. నీళ్ళ చేర్చి ఉడకబెట్టాలి. వీటికి నిమ్మరసం, ఉప్పు, కొత్తిమీర కూడా చేర్చి కలిపి సర్వ్ చేయాలి.

మొలకల చట్నీ



కావల్సిన పదార్థాలు: పెసర మొలకలు - కప్పు, వెల్లుల్లి - రెండు రెబ్బలు, చింతపండు - నిమ్మకాయంత, అల్లం - చిన్న ముక్క, ఉల్లిగడ్డ - ఒకటి, కందిపప్పు - మూడు టీస్పూన్లు, ధనియాలు - టీస్పూను, పండు మిర్చి - నాలుగు, కరివేపాకు - కొద్దిగా, ఉప్పు, నూనె - సరిపడా.

తయారు చేసే విధానం: ఉల్లిగడ్డ, అల్లం, వెల్లుల్లి సన్నగా తరగాలి. బాండీలో నూనె వేడి చేసి కందిపప్పు, ధనియాలు, పండు మిర్చి, కరివేపాకు వేసి వేయించి పక్కనుంచాలి. బాండీలో మిగిలిన నూనెలో తరిగిన వెల్లుల్లి, ఉల్లి, అల్లం ముక్కలు వేసి వేయించి పక్కనుంచాలి. అదే బాండీలో మొలకలు వేసి దోరగా వేయించి తీయాలి. అన్నీ చల్లారాక మొదట కందిపప్పు, ధనియాలు, పండు మిర్చి, కరివేపాకు, చింతపండు, ఉప్పు మిక్సీలో వేసి తిప్పాలి. తర్వాత వెల్లులి, అల్లం, ఉల్లి మిశ్రమం వేసి తిప్పాలి. చివర్లో మొలకలు వేసి పలుకగా మారాక తీసి వేడి అన్నంతో తినాలి.

శనగ మొలకల వడ



కావల్సిన పదార్థాలు: శనగ మొలకలు - పావు కిలో, బియ్యంపిండి - అరకప్పు, ఉల్లిగడ్డ - రెండు, పచ్చిమిర్చి - మూడు, అల్లం, వెల్లుల్లి పేస్ట్ - రెండు టీస్పూన్లు, కొత్తిమీర - కొద్దిగా, కరివేపాకు - కొన్ని, ఉప్పు, నూనె - సరిపడా.

తయారు చేసే విధానం: ఉల్లిగడ్డ సన్నగా తరగాలి. శనగ మొలకలు, పచ్చిమిర్చి, కారం, మిక్సీలో వేసి పేస్ట్ చేసుకోవాలి. దీనికి ఉల్లి ముక్కలు, బియ్యంపిండి, అల్లం, వెల్లుల్లి పేస్ట్, ఉప్పు, కొత్తిమీర, కరివేపాకు కలపాలి. బాండీలో నూనె వేడిచేసి ఈ పిండిని చిన్న ముద్దలు తీసుకుని వడల్లా వేసి వేయించుకోవాలి.



చపాతి

కావల్సిన పదార్థాలు: పెసర మొలకలు - కప్పు, గోధుమపిండి - రెండు కప్పులు, పనీర్ తురుము - పావు కప్పు, పచ్చిమిర్చి - రెండు, వెల్లుల్లి - మూడు రెబ్బలు, ఉప్పు, నెయ్యి, నూనె - తగినంత.

తయారు చేసే విధానం: గోధుమ పిండి, ఉప్పు, నెయ్యి, నీళ్ల చేర్చి పిండిని ముద్దగా కలిపి పెట్టుకోవాలి. మొలకల్ని ఉడికించి పలుకుగా రుబ్బి పక్కనుంచాలి. పచ్చిమిర్చి, వెల్లుల్లి పేస్ట్ చేసుకోవాలి. పాన్‌లో నూనె వేడిచేసి అల్లం, వెల్లుల్లి, పేస్ట్ వేసి వేయించి మొలకల ముద్ద, పనీర్, ఉప్పు వేసి కలిపి పొయ్యి నుంచి దింపాలి. తర్వాత పిండితో చపాతీలు ఒత్తుకోవాలి. రెండు చపాతీల మధ్య చేసి పెట్టుకున్న మొలకల మిశ్రమం ఉంచి అంచులు మూసేయాలి. పెనం మీద నూనె వేసి ఈ చపాతీలు రెండు వైపులా కాల్చుకుని సర్వ్ చేయాలి.

మంచి ఆహారం తీసుకోండి



అమ్మాయిలే కాదు అమ్మలూ... సరైన పోషకాహారం తీసుకునే విషయంలో ఒకింత వెనకే ఉంటున్నారంటున్నాయి సర్వేలు. రోజంతా ఉత్సాహంగా ఉండాలంటే శరీరానికి సమతులాహారం అందాలంటారు పోషకాహార నిపుణులు. అల్పాహారం కాస్త ఎక్కువైనా తప్పులేదు. నూనెలేని ఇడ్లీ, దోశ వంటివి ఏవైనా ఓకే. అయితే దాంతో పాటు రెండు చొప్పున ఖర్జూరాలూ, గుడ్లూ తీసుకోండి. ఓ గ్లాసు పాలు తాగేయండి. ఇవి రోజంతా చురుగ్గా ఉండటానికి కావలసిన పోషకాల్ని అందిస్తాయి.

- మధ్యాహ్నం భోజనంలో సాధ్యమైనంతవరకూ ఆకుకూరలు, కాయగూరలు, బఠాణీలూ, బీన్స్, పుట్టగొడుగులూ, పప్పు ధాన్యాలూ గుడ్లూ, చేపలూ, చికెన్ వంటివి ఉండేలా చూడొచ్చు. అయితే ఒకే తరహా ఆహారాన్ని రోజూ తినే పద్ధతి వద్దు. ఒక్కో రకం పదార్థం నుంచి ఒక్కో పోషకం కీలకంగా ఉండొచ్చు. అందుకే అన్ని రకాలూ...మార్చి మార్చి తీసుకోవాలి. రోజూ ఓ కప్పు పెరుగు తినడం మాత్రం మరిచిపోవద్దు. అప్పుడే పోషకాహార లేమి ఉండదు. జీవక్రియల పనితీరూ మెరుగుపడుతుంది.
- మధ్నాహ్న భోజనమయ్యాక సాయంత్రం ఆకలి పిలుస్తూ ఉంటుంది. ఆ సమయంలో నాలుగైదు బాదం గింజలూ, మొక్కజొన్న, పండ్ల ముక్కలూ, చిరుధాన్యాల పిండితో చేసిన మురుకులూ, బెల్లం చిక్కీలు... వంటివి ఉంటే కడుపూ నిండుతుంది. పోషకాలూ, పీచూ వంటివి శరీరానికి అందుతాయి.

ఇట్ల చేద్దాం



కరివేపాకు మొక్కపై ఫంగస్, బ్యాక్టీరియాల ప్రభావం పడినప్పుడు కొంచెం వంటసోడా, వేపనూనె, నీటిని కలిపి చల్లితే ప్రయోజనం కనిపిస్తుంది.

పిల్లలకు సహాయపడండి



చిన్నప్పుడు పిల్లలను 'పెద్దయ్యాక నువ్వు ఏమవుతావ్?' అని అడిగితే డాక్టర్, ఇంజినీర్, లాయర్, టీచర్.. ఇలా ఏదో ఒకటి చెబుతారు. కానీ వారి వయసు పెరిగే కొద్దీ వారి అభిరుచులు కూడా మారుతుంటాయి. కానీ, చాలామంది విద్యార్థులు వారి ముందున్న ఆప్షన్స్‌లో ఏది ఎంచుకోవాలో తెలియక తర్జనభర్జన పడుతుంటారు. ఇలాంటప్పుడు తల్లిదండ్రులుగా పిల్లల కెరీర్‌లో ఎలా సహాయపడాలో తెలుసుకుందాం...

వారికి ఏది ఇష్టమో గుర్తించండి: వివిధ కారణాల వల్ల కొంతమంది తమ లక్ష్యాలను చేరుకోలేకపోతారు. వాటిని తమ పిల్లలు సాధించాలని తపన పడుతుంటారు. దాంతో అనుకోకుండానే పిల్లలపై ఒత్తిడి పడుతుంది. కాబట్టి, పిల్లలు తమ లక్ష్యాలను ఎంచుకునే విషయంలో మీ వ్యక్తిగత ఆసక్తులు, ఒత్తిడి వారిపై పడకుండా సూచనలివ్వండి. స్కూల్ దశ నుండే వారు ఏయే అంశాలపై మక్కువ చూపుతున్నారో గమనించండి. ప్రముఖుల పుస్తకాలను చదివేలా ప్రోత్సహించండి. ఇలా చేయడం వల్ల పిల్లలకు కెరీర్‌పై ఓ స్పష్టమైన అవగాహన ఏర్పడుతుంది. దానిని బట్టి కెరీర్ విషయంలో నిర్ణయం తీసుకోవడం వారికి సులభమవుతుంది.

అవగాహన పెరిగేలా: నేటి యువతలో చాలామంది ఒక రంగాన్ని కెరీర్‌గా ఎంచుకుని కొన్ని రోజుల తర్వాత మరో రంగంలోకి మారుతుంటారు. దీనికి కారణం మొదట వాళ్లు ఎంచుకున్న రంగంపై ప్రాక్టికల్‌గా అవగాహన లేకపోవడమే. కాబట్టి వారు ఎంచుకున్న రంగానికి సంబంధించి ఏమైనా పార్ట్ టైం ఉద్యోగాలు ఉన్నాయేమో శోధించమని పిల్లలకు చెప్పండి. అలాగే కొన్ని సంస్థలు ఇంటర్న్‌షిప్ చేసే అవకాశాన్ని కల్పిస్తుంటాయి. ఇంటర్న్‌షిప్, పార్ట్‌టైం జాబ్ ఏది చేసినా చదువుకుంటూనే ఎంచుకున్న కెరీర్‌పై పట్టు సాధించవచ్చు. వీటికోసం ఎక్కడికో వెళ్లాల్సిన పని లేకుండానే ఆన్‌లైన్‌లోనే ఎన్నో అవకాశాలు మన ముందున్నాయి. అందుకే ఈ దిశగా కూడా ప్రయత్నించమని పిల్లలకు సూచించాలి.

అభిరుచికే ప్రాధాన్యం: మనం ఏదైనా కెరీర్ ఎంచుకున్నామంటే అందులో జీతం, సంతృప్తి, ఉద్యోగ భద్రత.. ఇలాంటివి ఎన్నో పరిశీలిస్తాం. అయితే ఈ పద్ధతి అన్ని రంగాల్లో సాధ్యపడదు. కొన్ని సందర్భాల్లో ఎంచుకున్న కెరీర్ మంచిదైనా ప్రస్తుతం డిమాండ్ ఎక్కువగా ఉండకపోవచ్చు. కాబట్టి కెరీర్ విషయంలో పిల్లల అభిరుచిని మాత్రమే పరిగణనలోకి తీసుకోండి. అలాగే కెరీర్ ఎంచుకోవడానికి వారికి వీలైనంత సమయం ఇవ్వండి. ఈ సమయంలో వారు నేర్చుకునే ప్రతీ అంశం ఒక అనుభవంగా ఉంటుంది. ఏది ఏమైనా అంతిమ నిర్ణయాన్ని పిల్లలకే వదిలేయండి. ఒకవేళ మీకు నచ్చని కెరీర్‌ని వారు ఎంచుకున్నా.. మీరు అందించే ప్రోత్సాహాన్ని మాత్రం తక్కువ చేయకండి.

ఆ ప్రోగ్రామ్స్‌కి పంపించండి: ఈ రోజుల్లో ఎన్నో సంస్థలు తరచుగా కెరీర్ ఫెయిర్ నిర్వహిస్తున్నాయి. ఇలాంటి కార్యక్రమాల వల్ల పిల్లలకు ఎంతో సమాచారం ఒక వేదిక పైనే తెలుస్తుంది. కెరీర్‌కు సంబంధించి వివిధ రంగాల్లో ప్రస్తుత పరిస్థితులు ఎలా ఉన్నాయి? భవిష్యత్తులో ఎలాంటి రంగాలు ముందంజలో ఉంటాయి? అనే విషయాలు కూడా తెలుస్తాయి. కాబట్టి, ఇలాంటి కార్యక్రమాలు ఎక్కడ జరిగితే అక్కడికి మీ పిల్లలను తీసుకెళ్లండి. కొంతమంది ఆన్‌లైన్‌లో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వాటి ద్వారా కూడా మీకు కావాల్సిన సలహాలు తీసుకోవచ్చు. ఎన్ని రకాలుగా ప్రయత్నించినా పిల్లలు కెరీర్ విషయంలో ఒక స్పష్టమైన నిర్ణయానికి రాలేకపోతుంటే మాత్రం- నిపుణుల సలహా తీసుకోండి. వివిధ రకాల పరీక్షల ద్వారా పిల్లలకు ఎలాంటి అంశాల పట్ల అభిరుచి, ప్రావీణ్యం ఉన్నాయో వారు శాస్త్రీయంగా కనుక్కునే ప్రయత్నం చేస్తారు. తద్వారా నిర్ణయం తీసుకోవడం సులభమవుతుంది.

సమ్మెతో దిగొచ్చిన మహా సర్కారు

(మొదటిపేజీ తరువాయి)

బుధవారం నుంచి కార్మికులు, ఉద్యోగులు 72 గంటల సమ్మెకు పిలుపునిచ్చారు. నిర్దేశిత సమ్మె ప్రకారం విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు ఆందోళనలో పాల్గొన్నారు. ఈ మూడు విద్యుత్ సంస్థలకు చెందిన వేలాది మంది ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొన్నారు. ఫలితంగా మహారాష్ట్రలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ కోతలు కనిపించాయి.

యూనియన్లతో ప్రభుత్వం చర్చలు

సమ్మె ఎఫెక్టు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కదిల్చేలా చేసింది. మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ప్రభుత్వ అధికారులు.. బుధవారం మధ్యాహ్నం ఉద్యోగ యూనియన్లతో సమావేశమయ్యారు. విద్యుత్ కంపెనీలను ప్రయివేటీకరించే ప్రణాళిక లేదనీ, అదనంగా ప్రభుత్వం ఈ ప్రభుత్వ విద్యుత్ సంస్థల్లో మరింత పెట్టుబడులకు ప్రణాళికలు రచిస్తున్నదని యూనియన్లకు ఫడ్నవీస్ హామీ ఇచ్చారు. "రాష్ట్ర ప్రభుత్వం కంపెనీలను ప్రయివేటీకరించాలనుకోవటం లేదు. మరోపక్క, రానున్న మూడేండ్లలో రాష్ట్ర ప్రభుత్వం ఈ మూడు కంపెనీలలో రూ. 50 వేల కోట్లను ఇన్వెస్ట్ చేయబోతున్నది" అని యూనియన్లతో సమావేశమనంతరం ఫడ్నవీస్ చెప్పారు. అదానీ లైసెన్స్ ప్రతిపాదన ప్రారంభదశలోనే ఉన్నదన్నారు. ప్రభుత్వ హామీతో దిగొచ్చిన విద్యుత్ సంస్థల ఉద్యోగులు, కార్మికులు సమ్మెకు ముగింపు పలికారు.

ద్వేషాలు పెంచే రాజకీయాలు తగవు..

(మొదటిపేజీ తరువాయి)

పొంచివున్నదని తెలిపారు. ఖమ్మం జిల్లా రాజకీయాల్లో ప్రత్యేకత ఉందని, రాష్ట్రమంతా ఒక ఆలోచన చేసినప్పుడు కూడా ఖమ్మం జిల్లా ప్రత్యేక ఆలోచన చేసి చైతన్యం చాటిందన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం మహాసభల తర్వాత ధోరణులు, వార్తలను చూస్తుంటే తన అభిప్రాయం పంచుకోవాలనే ఉద్దేశంతోనే ఈ సమావేశం ఏర్పాటు చేశానన్నారు. మనుషుల మధ్య ద్వేషాలను పెంచే రాజకీయాలతో తాత్కాలికంగా ప్రయోజనం ఉంటుందని ఆశించినా.. భావించినా.. అంచనా వేసినా.. దీర్ఘకాలంలో అది తప్పవుతుందని, నష్టం జరుగుతుందని మాత్రం విజ్ఞప్తి చేయదలిచానని తెలిపారు. జిల్లాలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి లేదని, పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా మరింతగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్లు, డివైడర్లు అభివృద్ధిలో భాగమైనా వాటితోనే సరిపోదని తెలిపారు. ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. లక్ష్యం మేరకు సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయాలన్నారు. ఉమ్మడి జిల్లాలో దళితులు, గిరిజనులు అత్యధికంగా ఉన్నారని, అటువంటి ఈ జిల్లాలో నియోజకవర్గానికి కేవలం 500 దళిత బంధు యూనిట్లు సరిపోవు అన్నారు. పోడు పట్టాల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న చర్యల్లో చాలా లోపాలు ఉన్నాయని తెలిపారు. 36 ఏండ్లుగా స్థానికంగా నివాసం ఉంటేనే పట్టాలిస్తామనడంలో అర్థం లేదన్నారు. టీఆర్ఎస్‌తో స్నేహపూర్వక వాతావరణాన్ని కొనసాగిస్తూనే.. జిల్లా అభివృద్ధికి సూచనలు చేయాలని పార్టీ జిల్లా కమిటీకి సూచిస్తున్నట్టు చెప్పారు. వ్యవసాయ కార్మిక సంఘం మహాసభ పునరుత్తేజాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వర్లు, వై విక్రమ్, బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం, కల్యాణం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన తోట చంద్రశేఖర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ ఏపీ అధ్యక్షుడిగా నియమితులైన తోట చంద్రశేఖర్ బుధవారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో ఆ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్‌ను కలిశారు. ఏపీలో పార్టీ పటిష్టత తదితర అంశాలపై వారు చర్చించారు. బీఆర్ఎస్ ఏపీ అధ్యక్షునిగా నియమించడం పట్ల కేసీఆర్‌కు తోట చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఏపీ నేత చింతల పార్థసారధి పాల్గొన్నారు. బుధవారం ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌ను ఎమ్మెల్యేలు జోగు రామన్న, చంటి క్రాంతి కిరణ్, రాములు నాయక్, సండ్ర వెంకటవీరయ్య, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, తాతా మధు, వరంగల్ మేయర్ గుండు సుధారాణి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఉచిత విద్యుత్‌కు తూట్లు

(మొదటిపేజీ తరువాయి)

బెదిరిస్తున్నట్టు తెలిసింది. ఉచిత విద్యుత్‌పై అధికారులకు అవగాహన చేయించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని వృత్తిదారుల సంఘం నాయకులు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

టీఎస్ఎస్‌పీడీసీఎల్ ఎలక్ట్రిసిటీ బిల్ కమ్ నోటీస్ తేదీ 19 డిసెంబర్ 2022 సమయం 12.12 గంటలు. బిల్ నెంబర్ 0097 ఈఆర్‌ఓ నెంబర్ 069 జహీరాబాద్ ఏరియా కోడ్ 0905, సర్వీస్ కనెక్షన్ నెంబర్ 0001 28698, యుఎస్‌సీ 113260548, పేరు చాకలి పాండరి, అడ్రస్ 3-1-155 గడీ జహీరాబాద్, జిల్లా సంగారెడ్డి పేరిట రూ.36,700 కరెంట్ బిల్లు జారీ చేయబడింది. ఇది జహీరాబాద్ పట్టణంలోని చాకలి పాండరి అనే నిరుపేద రజక వృత్తిదారుడికి ఉన్న చిన్నపాటి ఇస్త్రీ డబ్బాకు వచ్చిన కరెంట్ వినియోగ ఛార్జీల బిల్లు. పాండరి నిరుపేద. సొంత ఇల్లు శిథిలమవ్వడంతో ఓ పాత రేకుల ఇంట్లో కిరాయికి ఉంటూ అక్కడే ఇస్త్రీ చేసుకుంటున్నారు. ఆ ఇంటికి గృహావసరాల కోసం 24133 సర్వీస్ నెంబర్‌తో ఒక మీటరు ఉంది. దానితో పాటు ఇస్త్రీ షాపు నడుపుకునేందుకు ప్రభుత్వం ఉచిత కరెంట్ కింద ఎంపిక చేసినందున విద్యుత్ శాఖ నుంచి లాండ్రీ షాప్ కోసం 28698 సర్వీస్ నెంబర్‌తో మరో మీటర్ పెట్టారు. ఉచిత కరెంట్ కోసం మీటర్ పెట్టి ఏడాది దాటింది. ఎప్పుడూ కరెంట్ బిల్లు ఇవ్వలేదు. తీరా 2022 డిసెంబర్ 19వ తేదీన బిల్లు కొట్టి చేతిలో పెట్టారు. అందులో రూ.36700 బిల్లు వేశారు. వచ్చిన బిల్లులో ఉచిత కరెంట్ కింద రూ.2641 తీసి వేసి రూ.34484 బిల్లు కట్టాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారు. ఇదే సర్వీస్ నెంబర్ 28698 పేరిట 2022 సెప్టెంబర్ 17న ఒక బిల్లు ఇచ్చారు. అందులో రూ.175 బిల్లు మాత్రమే ఉంది. ఆ బిల్లును చాకలి పాండరి చెల్లించాడు. డిసెంబర్ 19న మాత్రం అదే సర్వీస్ నెంబర్‌పై రూ.36700 బిల్లు ఇచ్చిన అధికారులు కనీసం రూ.10 వేలైనా కట్టాలని లేదంటే కరెంట్ తీసేస్తామని హెచ్చరించినట్టు పాండరి తెలిపారు. ఉన్నతాధికారులకు చెప్పినా స్థానిక విద్యుత్ ఏఈ, డీఈ పట్టించుకోవడంలేదన్నారు. జహీరాబాద్‌కు చెందిన అల్గోల్ పాండు అనే రజకుడి లాండ్రీ షాప్‌కు కూడా రూ.45 వేలు బిల్లు వచ్చింది. మరో షాప్‌కు రూ.25 వేల బిల్లు వేశారు. చాకలి పాండు అనే రజకుడు తన షాప్‌కు రూ.2500 కరెంట్ బిల్లు కట్టలేదని కరెంట్ కట్ చేశారు. బిల్లు కట్టించుకుని తిరిగి కనెక్షన్ ఇచ్చారు. సంగారెడ్డి పట్టణంలోని వీరభద్రనగర్‌లో చాకలి హనుమంతు లాండ్రీషాప్ మీటర్ నెంబర్ 65261508కి ఈ నెల 3వ తేదీన బిల్లు ఇచ్చారు. 59 యూనిట్లు వాడినట్టుగా రూ.1267 బిల్లు వేశారు. స్థానిక లైన్‌మెన్ హనుమంతుకు ఫోన్ చేసి కరెంట్ బిల్లు కట్టాలని ఒత్తిడి చేస్తున్నారు. గత నెలలో రూ.600 బిల్లు ఇచ్చారు. నవంబర్‌లో రూ.400 బిల్లు ఇచ్చారు. ఉచిత కరెంట్ మీటర్‌కు నెలకోతీరుగా బిల్లు ఇస్తూ డబ్బులు చెల్లించాలని ఒత్తిడి చేస్తున్న పరిస్థితి ఉంది. సంగారెడ్డి పట్టణంలో రాజు అనే వృత్తిదారునికి కూడా రూ.2500 బిల్లు వస్తే కట్టించుకున్నారు. సిద్దిపేట, మెదక్, పటాన్‌చెరు, గజ్వేల్, హుస్నాబాద్, నర్సాపూర్, ఆందోల్ వంటి ప్రాంతాల్లో కరెంట్ బిల్లులు కట్టాలని ఒత్తిడి చేస్తున్నారు.

పథకం ఉద్దేశం మంచిదే.. ఆచరణలోనే ఇబ్బందులు

2021 ఏప్రిల్ ఒకటి నుంచి హేర్ సెలూన్ షాపులు, రజకుల లాండ్రీ షాప్‌లకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. ఈ స్కీమ్ కింద మెదక్ జిల్లాలో లాండ్రీ షాపుల కోసం 1661 మంది దరఖాస్తు చేసుకోగా వీటిలో ఎక్సిస్టెడ్ ఓల్డ్ కనెక్షన్ 17 మందికి కేటగిరి 2(ఎ) ద్వారా మీటర్లు పెట్టారు. కొత్తగా 1644 మీటర్లు ఇచ్చారు. 3 దోబీ ఘాట్లతో పాటు 889 హేర్ సెలూన్లకు ఉచిత మీటర్లు పెట్టారు. సంగారెడ్డి జిల్లాలో 2165 మంది లాండ్రీ షాప్ కోసం దరఖాస్తు చేయగా పాతవి 80, కొత్తవి 2013 కలిపి 2093 లాండ్రీ షాపులకు ఉచిత మీటర్లు పెట్టారు. 1433 మంది సెలూన్ షాపులు దరఖాస్తు చేసుకోగా పాతవి 566, కొత్తగా 828 సెలూన్లకు ఉచిత మీటర్లు బిగించారు. సిద్దిపేట జిల్లాలో 2637 లాండ్రీ షాపులకు మీటర్లు పెట్టారు. క్యాటగిరి 2(ఎ) కింద ఉచిత మీటర్లు ఇవ్వడంతో యూజర్, సర్ ఛార్జీలు లబ్దిదారులు చెల్లించాలి. ఎనర్జీ ఛార్జీలు 250 యూనిట్లలోపు అయితే సబ్సిడీ వర్తిస్తది. క్యాటగిరి 2(ఎ) అనేది కమర్షియల్ అయినందున లాండ్రీ షాపులకు అధిక బిల్లులు పడుతున్నాయి. దీన్ని ఎల్‌టీ 4 కిందికి మార్చాలని రజక వృత్తిదారులు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్యాటగిరిలో అయితే అదనపు ఛార్జీలేవీ ఉండవు. 250 యూనిట్ల వరకు ఉచితం వర్తిస్తుంది. ఆ పైన వినియోగిస్తే యూనిట్‌కు రూ.4 ఛార్జీ మాత్రమే పడుద్ది. దీని వల్ల చిన్నపాటి లాండ్రీ షాపులతో పాటు డ్రై క్లీనర్ షాపులకు కూడా ఉపయోగపడుతుంది. ఎల్‌టీ 4 క్యాటగిరి కింత ఇప్పటికే కమ్మరి, కుమ్మరి, అప్పడాల తయారీ వంటి వాళ్లకు ఉచిత కరెంట్ వర్తిస్తుంది. పవర్‌లూమ్స్‌కు యూనిట్‌కు రూ.4 లెక్కన ఛార్జీలు పడుతున్నాయి. ఇప్పటికైనా రజకులకు కూడా ఎల్‌టీ 4 క్యాటగిరిలోకి మార్చాలని డిమాండ్ చేస్తున్నారు.

ఎల్‌టీ 4 క్యాటగిరి కింద మార్చాలి:
పైళ్ల ఆశయ్య, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

లాండ్రీ షాపులకు ఉచిత విద్యుత్ పథకం వల్ల ఉపయోగం జరుగుతుంది. క్యాటగిరి 2(ఎ) కింద కాకుండా ఎల్‌టీ 4 క్యాటగిరి వర్తింపజేయాలి. అప్పుడే రజక వృత్తిదారులకు లాభం జరుగుద్ది. క్యాటగిరి 2(ఎ)లో లాండ్రీషాపుల యజమానులు యూజర్, సర్ ఛార్జీలు చెల్లించాల్సి వస్తుంది. అవి ఒకేసారి కలిపి బిల్లులుగా వేయడం వల్ల భరించలేని పరిస్థితి ఉంది. ఎల్‌టీ 4కు మార్చడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే మంత్రి గంగుల కమలాకర్‌ను, ట్రాన్స్‌కో ఉన్నతాధికారులను కలిసి విన్నవించాం. ఉచిత విద్యుత్ పథకం గురించి లబ్దిదారులకు అవగహన కల్పించాలి. ప్రతి నెలా ఎనర్జీ ఛార్జీలు కాకుండా యూజర్, సర్ ఛార్జీలు భరించేలా లబ్దిదారులకు అవగహన కల్పించాలి. లాండ్రీషాపుల నుంచి బిల్లులు వసూలు చేయడం ఆపేయాలి.

లాండ్రీ షాపులపై ఒత్తిడి చేయవద్దు:
మాదవరెడ్డి, ట్రాన్స్‌కో ఎస్ఈ, సంగారెడ్డి

లాండ్రీ షాపుల యజమానులపై కరెంట్ బిల్లుల గురించి ఒత్తిడి చేయొద్దని సిబ్బందికి చెప్పాం. క్యాటగిరి 2(ఎ) కింద యూజర్, సర్ ఛార్జీలు పడతాయి. వాటిని లబ్దిదారులు చెల్లించాల్సి ఉంటది. అవి ఎప్పటికప్పుడు కట్టుకుంటే ఏమీ ఇబ్బంది ఉండదు. 250 యూనిట్ల లోపు కరెంట్ వినియోగించే లాండ్రీషాపుల యజమానుల్ని ఇబ్బంది పెట్టొద్దని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. జోగిపేట, జహీరాబాద్‌లో బిల్లుల సమస్యలు నా దృష్టికి వచ్చాయి. వాటిని పరిష్కరిస్తాం.

రెండో రోజూ మెట్రో సమ్మె

నవతెలంగాణ - సిటీబ్యూరో

మెట్రో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు రెండో రోజూ సమ్మె కొనసాగించారు. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని మెట్రో టికెటింగ్ సిబ్బంది విధులు బహిష్కరించి బుధవారం ఉదయం 11 గంటలకు ఉప్పల్ మెట్రో డిపో ఎదుట ఆందోళన చేపట్టారు. అయితే, విధుల్లో చేరకపోతే ఉద్యోగం నుంచి తొలగిస్తామంటూ మావెన్ కో ఏజెన్సీ-కియోలిస్ సంస్థ ప్రతినిధులు నోటీసులు ఇచ్చి భయపెడుతున్నారని పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి రోజు యాజమాన్యం చర్చలు జరిపి ప్రస్తుత వేతనానికి రూ.800 మాత్రమే పెంచుతామని, విధులకు హాజరుకాకపోతే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని హెచ్చరించింది. అయితే, వేతనం స్వల్పంగా పెంచుతామనడంపై ఉద్యోగులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ సమ్మె విరమించబోమని స్పష్టం చేశారు. సమ్మె కొనసాగిస్తామని టికెటింగ్ సిబ్బంది తేల్చిచెప్పారు. మూడు కారిడార్లకు చెందిన ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నట్టు తెలిపారు. ఐదేండ్లుగా పని చేస్తున్నప్పటికీ వేతనాలు ఏమాత్రం పెంచకుండా తక్కువ వేతనంతో ఎక్కువ పనిగంటలు చేయిస్తూ.. శ్రమను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. స్టేషన్‌కు 20 మంది చొప్పున మొత్తం 1000 మంది ఉద్యోగులు ఉంటారని, తమ జీవితాలతో ఏజెన్సీ నిర్వాహకులు ఆటలాడుతున్నారన్నారు. మొదటి రోజు సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులతో చర్చలు జరిపినట్టు.. విధుల్లో చేరుతున్నారని ప్రచారం చేసి తప్పుదారి పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు ప్రయాణికులను ఇబ్బంది పెట్టే ఉద్దేశం లేదని, రోజుకు 15గంటలు పని చేయించుకుంటూ సరిగా వేతనాలు చెల్లించడం లేదని, భోజన విరామం సమయం కూడా ఇవ్వడం లేదన్నారు. ఉద్యోగాలు పోయినా పర్వాలేదు.. ఇన్నేండ్లు ఉద్యోగం చేసిన తమకు లాభం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. తమ డిమాండ్లను నెరవేర్చాలని, ఆ తర్వాతే విధుల్లో చేరుతామని తెలిపారు. వేతనాలు పెంచే వరకు సమ్మెలో ఉంటామని తెలిపారు.

విధుల్లోకి మెట్రో ఉద్యోగులు..?

సమ్మె చేస్తున్న హైదరాబాద్ మెట్రో రైల్ ఉద్యోగులతో యాజమాన్యం చర్చలు సఫలమైనట్టు తెలుస్తోంది. వేతనం పెంపు, వీక్లీ ఆఫ్‌తోపాటు ఇతర డిమాండ్లపై చర్చించి త్వరలోనే స్పష్టత ఇస్తామని మావెన్ కో- కియోలిస్ సంస్థ ప్రతినిధులు ఉద్యోగులకు చెప్పినట్టు సమాచారం. కాబట్టి తక్షణమే విధుల్లోకి చేరాలని ప్రతినిధుల చేసిన విజ్ఞప్తి మేరకు.. మెట్రో కాంట్రాక్టు ఉద్యోగులు నేటి నుంచి విధుల్లోకి హాజరు కానున్నట్టు తెలుస్తోంది. అయితే తమ డిమాండ్లు నెరవేర్చకుంటే మరోసారి సమ్మెలోకి వెళ్తామని ఉద్యోగులు అల్టిమేటం జారీ చేసినట్టు తెలిసింది.

మెట్రో రైల్ ఉద్యోగులకు సీఐటీయూ మద్దతు

మెట్రో రైల్ ఉద్యోగుల న్యాయమైన పోరాటానికి సీఐటీయూ గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేసింది.

ఈ మేరకు అధ్యక్షకార్యదర్శులు జె.కుమారస్వామి, ఎం.వెంకటేష్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ జీవో ప్రకారం అన్ స్కిల్డ్ కార్మికులకు నెలకు రూ.18,486 వేతనం ఇవ్వాలని, కానీ హైదరాబాద్ మెట్రో రైల్ యాజమాన్యం టికెటింగ్ ఉద్యోగులకు కేవలం రూ. 11వేల వేతనం ఇవ్వడం చాలా అన్యాయమన్నారు. కార్మికులకు కనీస వేతనాలు, చట్టపర హక్కులు కల్పించకుండా శ్రమ దోపిడీ చేస్తున్నదని పేర్కొన్నారు. ఉద్యోగులపై చర్యలు తీసుకుంటామని బెదిరించడం చాలా దుర్మార్గమన్నారు. హెచ్ఎంఆర్ యాజమాన్యానికి చిత్తశుద్ధి ఉంటే కార్మికుల న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని పేర్కొన్నారు. కార్మికులపై ఎలాంటి చర్యలు తీసుకున్నా సీఐటీయూ ప్రత్యక్షంగా ఆందోళనలో పాల్గొంటుందని హెచ్చరించారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటాన్ని కొనసాగించాలని హైదరాబాద్ మెట్రో రైల్ ఉద్యోగులకు సీఐటీయూ పిలుపునిస్తుందని పేర్కొన్నారు.

బీజేపీ నేత సహా నలుగురి అరెస్ట్

(మొదటిపేజీ తరువాయి)

ఏడుగురికి స్వల్ప గాయాలయ్యాయని అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి చర్చి ధ్వంసం, పోలీసు అధికారులపై దాడి తదితరాలకు సంబంధించి మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని చెప్పారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా నారాయణ్‌పూర్‌లో భద్రతా బలగాలను మోహరించామని జిల్లా అధికారి తెలిపారు.

13 జిల్లాల స్పౌజ్ సమస్యను పరిష్కరించాలి

- సీఎస్‌కు పీఆర్టీయూటీఎస్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 13 జిల్లాల్లో ఉన్న స్పౌజ్ సమస్యను పరిష్కరించాలని పీఆర్టీయూటీఎస్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సోమేశ్‌కుమార్‌ను బుధవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ కలిసి వినతిప్రతం సమర్పించారు. 317 జీవో అమలు అనంతరం వేర్వేరు జిల్లాలకు కేటాయించిన భార్యాభర్తలైన ఉపాధ్యాయులను ఒకే జిల్లాకు కేటాయించే క్రమంలో మిగిలిపోయిన 13 జిల్లాలకు ఉపాధ్యాయ ఖాళీలను అనుసరించి అవకాశం కల్పించాలని కోరారు. ఉపాధ్యాయులకు యాజమాన్యాల వారీగా కొత్త జిల్లాల సీనియార్టీ ప్రాతిపదికన పదోన్నతులు, బదిలీలు కల్పించాలని సూచించారు. ఆన్‌లైన్‌లో పరస్పర బదిలీల కోసం దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులకు మరో అవకాశం కల్పించాలని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అనుమతి తీసుకుని వెంటనే పరిష్కరిస్తామంటూ సీఎస్ స్పష్టమైన హామీనిచ్చారని పేర్కొన్నారు.

సీఐ మహేందర్ రెడ్డికి సన్మానం



నవతెలంగాణ-మీర్‌పేట్

ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించినందుకు మీర్‌పేట్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎం మహేందర్ రెడ్డి రాచకొండ కమిషనర్‌తో అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు దాసరి బాబు సీఐ మహేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు దాసరి నర్సింహ, అరవింద్, దయాకర్, సుధాకర్, జంగయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ఫీజు గడువు పెంపు

నవతెలంగాణ-హయత్‌నగర్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయంలో చదువుతున్న డిగ్రీ విద్యార్థుల మొదటి సెమిస్టర్, మూడో సెమిస్టర్, ఐదో సెమిస్టర్ పరీక్ష రుసుము ఈనెల 18లోపు చెల్లించాలని హయత్‌నగర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జ్యోత్స్న ప్రభ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ శంకర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీఏ, బీకాం విద్యార్థులు పేపర్‌కు రూ.150 చొప్పున, సైన్స్ విద్యార్థులు రూ.150తో పాటు ప్రయోగ పరీక్షలు కూడా చెల్లించాలని తెలిపారు. సెమిస్టర్-1 పరీక్షలు ఫిబ్రవరి 11 నుంచి 17 వరకు, సెమిస్టర్-3 పరీక్షలు ఫిబ్రవరి 20 నుంచి 26 వరకు, సెమిస్టర్- 5 పరీక్షలు ఫిబ్రవరి 27 నుంచి మార్చి 6 వరకు ఉంటాయని వివరించారు. పరీక్ష ఫీజులు ఆన్‌లైన్‌లో www.braouonline.in చెల్లించాలని సూచించారు. పూర్తి సమాచారం కోసం 7382929771 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు



నవతెలంగాణ-హైదరాబాద్

లూయిస్ బ్రెయిలీ 214వ జయంతి వేడుకలను మలక్‌పేట్‌లోని అంధ బాలికల పాఠశాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి డీఈఓ ఆర్.రోహిణి, న్యాయ సేవా సహకార సంస్థ సెక్రెటరీ (జడ్జి) మురళీ మోహన్, సైదాబాద్ కార్పొరేటర్ అరుణ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ అంధుల లిపి ఆద్యుడు లూయిస్ బ్రెయిలీ అని అన్నారు. ఆయన చేసిన కృషి ఈనాడు వేల మంది విద్యార్థుల విద్యార్జనకు దోహదపడిందని కొనియాడారు. కార్యక్రమంలో సైదాబాద్ డిప్యూటీ ఎంఈఓ రాధాకృష్ణ, హిమాయత్‌నగర్ డిప్యూటీ ఎంఈఓ విజయలక్ష్మి, ఇన్‌చార్జి హెచ్‌ఎం ఫాతిమా బేగం, ప్రయిమరీ ఇన్‌చార్జి సుమతి, పీఆర్‌టీయూ సెక్రెటరీ తిరుపతి రెడ్డి, మండల ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలి

- రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్

నవతెలంగాణ-ఉప్పల్

శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్ అన్నారు. పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ దామోదర్ గుప్తా, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్, స్థానిక ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డితో కలిసి ఉప్పల్‌లో నూతనంగా నిర్మిస్తున్న ట్రాఫిక్ పోలీస్ భవనాన్ని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ శాంతి భద్రతలు చక్కగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. సీఎం కేసీఆర్ ఆశయాలకు అనుగుణంగా రాచకొండ కమిషనరేట్ పనిచేస్తుందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు, డ్రగ్స్ మహమ్మారిని ఎదుర్కొనేందుకు కాలనీ సంఘాలందరితో కలిసి పని చేస్తామన్నారు. కళాశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఉప్పల్ పీఎస్ నూతన భవనాన్ని త్వరలోనే ప్రారంభించేందుకు ముహూర్తం నిర్ణయించనున్నట్లు సీపీ వెల్లడించారు. మొదటిసారిగా ఉప్పల్‌కు వచ్చిన సందర్భంగా సీపీ డీఎస్ చౌహాన్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి ఇతర నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏసీపీ నరేష్‌రెడ్డి, ఉప్పల్ ఇన్‌స్పెక్టర్ గోవింద్ రెడ్డి, ఎస్సైలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



దశలవారీగా హస్తినాపురం డివిజన్ అభివృద్ధి

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ-హస్తినాపురం

హస్తినాపురం డివిజన్‌లో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని, దీనికోసం నిర్దిష్ట ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. స్థానిక కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ ఆధ్వర్యంలో డివిజన్‌లోని ఖాద్రి కాలనీవాసులు ఎమ్మెల్యేని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కాలనీలో నీటి కనెక్షన్లు ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం కాలనీలో నెలకొన్న మౌలిక సమస్యలను పరిష్కరించాలని ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు నీటిబిల్లు మినహాయింపుపై జలమండలి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కాలనీ ప్రతినిధులు జమీర్, సయ్యద్ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

పెద్దఅంబర్‌పేట మున్సిపల్ 8వ వార్డులో రూ.30లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ చెవుల స్వప్న, వైస్ చైర్‌పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, కమిషనర్ సత్యనారాయణ రెడ్డి, కౌన్సిలర్ పండుగుల జయశ్రీ రాజు లతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్ద అంబర్‌పేట మున్సిపల్ 8వ వార్డులోని కోహెడ రోడ్డులో ప్రజా సౌకర్యం దృష్ట్యా రూ.30 లక్షలతో సీసీ రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. అలాగే మౌలిక సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్స్ కందాడ అనుపమ సుప్రసేనారెడ్డి, వడ్డేపల్లి విద్యావతి విజేందర్ రెడ్డి, రోహిణీ రెడ్డి, మణెమ్మ పాశం అర్చన, మల్‌రెడ్డి దీపిక, పసుల రాజేందర్, దండెం కృష్ణారెడ్డి, మురళీధర్ రెడ్డి , మద్ది నరేందర్ రెడ్డి, గ్యారాల శ్రీనివాస్, డీఈఈ అశోక్ కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి పైప్‌లైన్ కోసం రూ.4 కోట్లు మంజూరు

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ-ఎల్బీనగర్

ఎల్బీనగర్‌లో తాగునీటి పైప్‌లైన్ కోసం రూ.4 కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. వాటర్ వర్క్స్ మేనేజర్ రాజు, వినోద్, ఏఎస్‌సీసీ ప్రతినిధి పూర్ణచందర్ రావుతో కలిసి బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో నూతన తాగునీటి పైప్‌లైన్ కోసం దాదాపు రూ. 4 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. అధికారులందరూ కలిసి ఒక యాక్షన్ ప్లాన్ ఏర్పాటు చేసుకొని ఎక్కడెక్కడ తాగునీటి పైప్‌లైన్స్ వేయాలో పక్క ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. వచ్చే వేసవికాలం నాటికి శివారు ప్రాంతాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీజీఎం సరిత, శ్రీను, రమ్యభారతి తదితరులు పాల్గొన్నారు.

బస్తీ దవాఖాన నిర్మాణ పనుల పరిశీలన



నవతెలంగాణ-ఘట్‌కేసర్

పోచారం మున్సిపల్ పరిధిలోని యమ్నంపేట్ పోచారం లలో నిర్మిస్తున్న బస్తీ దవాఖాన పనులను చైర్మెన్ బోయపల్లి కొండల్ రెడ్డి బుధవారం పరిశీలించారు. నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. కార్యక్రమంలో వైస్ చైర్మెన్ రెడ్యానాయక్, కమిషనర్ సురేష్, నాయకులు పోచారం బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొంగాళ్ల బాలేష్, నర్రి కాశయ్య, బద్దం జగన్మోహన్ రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పడం ఖాయం

- బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహా రెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహా రెడ్డి అన్నారు. బుధవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బోయిన్‌పల్లి గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో టీపీసీసీ రాష్ట్ర కార్యవర్గం, జిల్లా అధ్యక్షులు, అనుబంధ సంఘ అధ్యక్షులు, టీపీసీసీ సభ్యులకు నిర్వహించిన శిక్షణ శిబిరంలో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కేంద్రంలో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించటం, రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో నియంత పాలన సాగుతుందని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెపుతారని, కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుక రావటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్కేపురం డివిజన్ బీఆర్‌ఎస్ మహిళా అధ్యక్షురాలు లిక్కి ఊర్మిళ రెడ్డి ఆధ్వర్యంలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు ఇతర ఇతర వస్తువులను మంత్రికి అందజేశారు. కార్యక్రమంలో బుజ్జిబాయి, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-సరూర్‌నగర్

బీజేపీ నాయకుల ఆరోపణలు అవాస్తవం

- బీఆర్‌ఎస్ మాజీ అధ్యక్షుడు టంగుటూరి నాగరాజు



నవతెలంగాణ-హయత్‌నగర్

శిలాఫలకాన్ని ధ్వంసం చేసారని బీజేపీ నాయకులు చేసిన ఆరోపణలను మన్సూరాబాద్ బీఆర్‌ఎస్ మాజీ అధ్యక్షుడు టంగుటూరి నాగరాజు ఖండించారు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 24న కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి షటిల్ కోర్టు ప్రారంభించారని చెప్పడం అవాస్తవమని తెలిపారు. ఇప్పటివరకు ఇక్కడ ఎలాంటి ప్రారంభోత్సవాలు జరగలేదని, బీజేపీ నాయకుల మన్సూరాబాద్ గుండా రాజకీయానికి ఇది నిదర్శనమన్నారు. వెల్ఫేర్ కాలనీ అసోసియేషన్ డిసెంబర్ 25న జరిపిన జనరల్ బాడీ సమావేశంలో అసోసియేషన్ రద్దు చేసి త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసినట్లు తమకు తెలిసిందన్నారు. కార్పొరేటర్ ఆయనకు అనుకూలంగా ఉన్నటువంటి మాజీ అధ్యక్షునితో ఈనెల 2న శిలాఫలకాన్ని ఏర్పాటు చేసి డిసెంబర్ 24న ప్రారంభోత్సవం చేసినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఇకనైనా వక్రబుద్ధి మానుకొని అభివృద్ధికి సహకరించాలని కోరారు. సమావేశంలో రవి, బాలరాజు, సురేష్, గణేష్, శ్రవణ్ కుమార్, ధన్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

న్యూమధురానగర్ కాలనీలో డ్రయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

- మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్



నవతెలంగాణ-బడంగ్‌పేట్

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్‌గూడ న్యూ మధురానగర్ కాలనీలో డ్రయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. బుధవారం అల్మాస్‌గూడ న్యూ మధురానగర్ కాలనీలో మున్సిపల్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు శివారెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో డ్రయినేజీ వ్యవస్థ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. డ్రయినేజీ సమస్య కారణంగా దుర్గంధం, అంటువ్యాధులు ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్థానిక ప్రజా ప్రతినిధులకు ఎన్నోసార్లు వినతిపత్రాలు ఇచ్చి మొరపెట్టుకున్నా ఫలితం లేదని కాలనీవాసులు తెలిపారు. బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. డ్రయినేజీ సమస్యను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యూ మధురానగర్ కాలనీ వాసులు, బీజేపీ, బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు

నవతెలంగాణ-హైదరాబాద్ : భారతదేశంలో ప్రైవేటు వలయంలో అతి పెద్ద బ్యాంకు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు తదుపరి దశ పరివర్తన ప్రయాణాన్ని కొనసాగించేందుకు మైక్రోసాఫ్ట్ భాగస్వామ్య ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ సందర్భంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు గ్రూపు హెడ్-ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ రమేశ్ లక్ష్మీనారాయణ్ మాట్లాడుతూ... మైక్రోసాఫ్ట్ తమ భాగస్వామ్యం బ్యాంకు నిర్వహించేందుకు, భవిష్యత్తులో బ్యాంకును నిర్మించేందుకు పెట్టుబడి చేసే తమ సాంకేతికత పరివర్తన వ్యూహంలో భాగంగా ఉందన్నారు. మైక్రోసాఫ్ట్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శశి శ్రీధరన్ మాట్లాడుతూ... హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు డిజిటల్ పరివర్తన ప్రయాణంలో భాగమయ్యేందుకు, ఈ శ్రేణిలో అత్యుత్తమ ఉత్పత్తులు అలాగే సేవలను సృష్టించేందుకు తాము చాలా సంతోషిస్తున్నామన్నారు. ఈ ఉత్పత్తులు, సేవలు మైక్రోసాఫ్ట్ క్లౌడ్ ప్లాట్ ఫారం, సాంకేతికతలను జారీ చేయడం ద్వారా కఠిన భద్రత అలాగే అనుకరణ కొలమానాలకు అనుగుణంగా ఉందన్నారు. ఈ భాగస్వామ్యం మైక్రోసాఫ్ట్ 365 తో బ్యాంకు డిజిటల్ వర్క్స్ ట్రాన్స్ఫర్మేషను కొనసాగించనుందన్నారు.

వికలాంగుల జీవనోపాధికి చేయూతనివ్వాలి

- శ్రీరాజమాత ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఉదయ్‌రెడ్డి



నవతెలంగాణ-ఘట్‌కేసర్

వికలాంగుల జీవనోపాధికి దాతలు చేయూత అందించాలని శ్రీరాజమాత ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఉదయ్‌రెడ్డి సూచించారు. అన్నోజిగూడలోని వికలాంగుల కాలనీకి చెందిన అన్వర్ పాషాకి ఓ షాపు కోసం రూ.25వేలు అందజేశారు. ఈషాపును ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఉదయ్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరోనా వ్యాప్తిచెందిన నాటి నుంచి వికలాంగుల కాలనీలో సామాజిక సేవలు అందిస్తున్నామన్నారు. డాక్టర్ పద్మ, టీవీ సీరియల్ నటుడు ముఖేష్ గౌడ్ సౌజన్యంతో షాపును ఏర్పాటు చేయించామన్నారు ఇలాంటి సేవా కార్యక్రమాలను ఫౌండేషన్ ద్వారా మరెన్నో కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సంస్థ వైస్ ప్రెసిడెంట్ మనోజ్ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

ఈవీలను గ్లోబల్ హబ్ మార్చుతున్న ఓలా

నవతెలంగాణ-హైదరాబాద్ : 21వ శతాబ్దంలో ఆధిపత్యాన్ని సాధించేందుకు భారతదేశానికి ఇది చక్కని అవకాశం. తన ఆశయాలు, ప్రణాళికలతో పాటు ఇటువంటి అవకాశం ద్వారా ఓలా ప్రేరణ పొంది, భారతదేశాన్ని ఈవీలను గ్లోబల్ హబ్ మార్చుతోంది. ఓలా తన మొదటి స్కూటర్, ప్రపంచంలోనే అతిపెద్ద 2 వీలర్ ప్లాంట్ నిర్మాణానికి సంబంధించి ప్రకటనతో 15 ఆగస్టు 2021న తన ప్రయాణాన్ని ప్రారంభించింది. ప్రకటన విడుదలైన కేవలం 15 నెలలలోనే ఓలా ఇప్పటికే ఆదాయం, పరిమాణం రెండింటిలోనూ భారతదేశంలో అతిపెద్ద ఈవీ కంపెనీగా, అలాగే వేగంగా అభివృద్ధి చెందుతున్న కంపెనీగా మారింది. కంపెనీ 2022లో దాదాపు 1,50,000 ఈవీలను విక్రయించింది. భారతదేశంలో 2030 నాటికి విక్రయించే అన్ని 2వీలర్లు, కార్లు ఎలక్ట్రిక్గా ఉండే మిషన్ ఎలక్ట్రిక్ కోసం కృషి చేస్తోంది. విద్యుత్తుతో నడిచే 2వీలర్లతో కోర్ టెక్నాలజీలు, సప్లయ్ చెయిన్, ఛార్జింగ్ ఇన్ఫ్రా వంటి మౌలిక సదుపాయాలతో ప్రపంచ స్థాయి, పోటీ సామర్థ్యాలను నిర్మించడానికి కంపెనీని అనుమతిస్తుంది.

ప్రజా సమస్యల పరిష్కారంలో బీఆర్‌ఎస్ విఫలం

- బీజేపీ రాష్ట్ర నాయకులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మహేశ్వరం నియోజకవర్గం పురాతన జల్‌పల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు కపిల్ గౌడ్ ఆధ్వర్యంలో జల్‌పల్లిలో బూత్‌స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశానికి మహేశ్వరం నియోజకవర్గ పాలక్ పొంగులేటి సుధాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు కొలన్ శంకర్ రెడ్డి, ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్, తూళ్ల వీరేందర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో మాయమాటలు, హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. ఆతర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో పూర్తిగా విఫలమైందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు అధికార పార్టీకి చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.



మహేశ్వరం నియోజకవర్గ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీతారెడ్డి ఆధ్వర్యంలో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు ఉపయోగపడే వస్తువులను, నోట్‌బుక్స్, పెన్నులు మంత్రికి అందజేశారు. కార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్ బీఆర్‌ఎస్ మాజీ మహిళా అధ్యక్షురాలు శైలజ రెడ్డి, స్వప్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-సరూర్‌నగర్

అమెజాన్.ఇన్‌పై హోమ్ షాపింగ్ స్ప్రీతో కొత్త సంవత్సరం

నవతెలంగాణ-హైదరాబాద్ : కొత్త ఆరంభం కోసం ప్రణాళిక చేయండి. అమెజాన్.ఇన్ పై హోమ్ షాపింగ్ స్ప్రీతో మీ ఇంటిని నవీకరించడంలో సహాయపడే ఉత్పత్తులను కనుగొనండి. కస్టమర్స్ శీతాకాలం అవసరాలతో తమ ఇంటిని నిర్వహించవచ్చు, ఆరోగ్యవంతమైన జీవన శైలిని పొందవచ్చు. తమ ఫిట్ నెస్ ప్రయాణాన్ని ఆరంభించవచ్చు సరైన హోమ్ ఇంప్రూవ్ మెంట్ ఉత్పత్తులలో పెట్టుబడి పెట్టవచ్చు. ఆ విధంగా చేస్తూనే ఆదా కూడా చేయవచ్చు. బజాజ్, హావెల్స్, డైసన్, ఎలక్ట్రోలక్స్, ఓరియెంట్ ఎలక్ట్రిక్, క్రాంప్టన్, మిల్టన్, ఫిలిప్స్, యురేకా ఫోర్బ్స్, ఉషా, లివ్ ప్యూర్, స్లీప్ క్యాట్, ఇంకా ఎన్నో వాటిని ఈ బ్రాండ్స్ నుండి హోమ్ అండ్ కిచెన్ ఉపకరణాలు సహా శీతాకాలానికి అవసరమైన వాటిపై 2023 జనవరి 7, 8 తేదీల్లో 70శాతం వరకు తగ్గింపుతో ఉత్తేజభరితమైన ఆఫర్స్ పొందవచ్చని ఆ సంస్థ తెలిపింది.

నవతెలంగాణ 7
మల్కాజిగిరి
గురువారం 05 జనవరి 2023

ఉద్యోగం కోసం వెళ్లిన వ్యక్తి అదృశ్యం


దేవేందర్

నవతెలంగాణ-జవహర్‌నగర్

ఉద్యోగ అన్వేషణ కోసం ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. కార్పొరేషన్‌లోని బాలాజీనగర్ జ్యోతికాలనీలో గుగులోతు దేవేందర్ భార్య చంద్రకళతో కలిసి నివాసముంటున్నాడు. ఈ నెల 25న దేవేందర్ హైటెక్ సిటీలో ఉద్యోగ అన్వేషణకు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లి ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో ఆయన ఆచూకీ కోసం చుట్టుప్రక్కల, బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. ఈ మేరకు భార్య చంద్రకళ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మంచినీటి సమస్యను పరిష్కరిస్తాం



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

మంచినీటి సమస్యను పరిష్కరిస్తామని కీసర ఎంపీపీ మల్లారపు ఇందిరా లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం చీర్యాల గ్రామంలోని ఎన్‌జిఆర్ కాలనీలో హెచ్ఎండబ్ల్యూఎస్ నిధులు రూ. 30 లక్షలతో నీటి సరఫర పైపు లైన్ పనులను సర్పంచ్ టి.ధర్మేందర్‌తో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ గ్రామంలో దశల వారిగా అభివృద్ధి పనులు చేపడతామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ తిరుమల రెడ్డి, వార్డ్ సభ్యులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

యువత పాశ్చాత్య ధోరణిని వీడి సన్మార్గంలో నడవాలి

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్
- సికింద్రాబాద్‌లో యువజన ఉత్సవాలను ప్రారంభించిన మంత్రి



నవతెలంగాణ-కంటోన్మెంట్

యువత పాశ్చాత్య ధోరణిని వీడి సన్మార్గంలో నడవాలని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం సికింద్రాబాద్‌లోని జింఖానా గ్రౌండ్ హైదరాబాద్ జిల్లా స్థాయి యువజనోత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాలలో కూడా యువత రాణించాలని సూచించారు. తరచుగా క్రీడలు, సాంస్కృతిక పోటీలలో పాల్గొనడం వలన విద్యార్థులకు మానసిక ఒత్తిడిల నుంచి ఉపశమనం లభిస్తుందని అన్నారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, పాశ్చాత్య సంస్కృతి బారినపడి భవిష్యత్‌ను అంధకారం చేసుకోవద్దని చెప్పారు. మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో గౌరవం, గుర్తింపు ఉందన్నారు. వాటిని ఆచరిస్తూ ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగే పోటీలలో ప్రతిభను చాటి మీ తల్లిదండ్రులకు గుర్తింపు తీసుకురావాలని అన్నారు. విద్యారంగం క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అన్ని జిల్లా కేంద్రాలలో స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు, వసతులు కల్పించేందుకు మన బస్తీ-మన బడి కార్యక్రమాన్ని చేపట్టినట్టు వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పోటీలలో పాల్గొంటున్న విద్యార్థినీ, విద్యార్థులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

అధికారులు మాట్లాడుతూ.. యువజనోత్సవాలలో భాగంగా బాలురు, బాలికలకు వేరువేరుగా సాంస్కృతిక పోటీలు, కబడ్డీ పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇక్కడ ఎంపికైన వారు ఈ నెల 9,10 తేదీలలో మహబూబ్ నగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని వివరించారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన వారు 12 నుంచి 16 వ తేదీ వరకు కర్నాటక రాష్ట్రంలోని హుబ్లీ లో జరిగే జాతీయ పోటీలలో పాల్గొంటారని చెప్పారు. ఎమ్మెల్యే సాయన్న, జిల్లా స్పోర్ట్స్ అధికారి సుధాకర్ రావు, అర్జున అవార్డు గ్రహీత అనుకుమార్, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

తెలియని లింక్‌లు క్లిక్ చేయకపోవడం మంచిది

- ఏసీపీ సైబర్ క్రైమ్, ఇన్స్పెక్టర్లు ఎస్.వీ హరికృష్ణ, ఎం. సురేందర్
- విద్యార్థులకు సైబర్ క్రైమ్‌పై అవగాహన



నవతెలంగాణ-హయత్‌నగర్

రాచకొండ సైబర్ సిబ్బందితో కలిసి కొర్రెములలోని నల్లా నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏసీపీ సైబర్ క్రైమ్, ఇన్స్పెక్టర్లు ఎస్.వీ హరికృష్ణ, ఎం. సురేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సైబర్ మోసాలకు గురికాకుండా, సైబర్ నేరాల నివారణ చర్యలు తీసుకునేలా విద్యార్థులను ఉద్దేశించి వారు ప్రసంగించారు. ప్రధానంగా సైబర్ నేరాలు, మోసాలపై వివరించారు. పెట్టుబడి పేరుతో జరుగుతున్న మోసాలు, సులువుగా రుణాలిస్తామని ప్రచారం చేస్తున్న లోన్ యాప్ మోసం, గిఫ్ట్‌ల పేరుతో బోల్తాకొట్టిస్తున్నతీరుతో పాటు వివిధ వెబ్‌సైట్లలో సమాచారం సేకరించి పెండ్లీ చేసుకుంటామని నమ్మించి డబ్బులు వసూళ్లు చేస్తున్న తీరు, ఓటీపీ, కేవైసీ అప్‌డేట్స్ పేరుతో జరుగుతున్న నేరాలపై వివరించారు. అంతేకాకుండా ఉద్యోగాలిప్పిస్తామని మోసం చేస్తున్న తీరుతోపాటు కస్టమర్ కేర్ పేరుతో జరుగుతున్న మోసాలు, సోషల్ మీడియా వేదికగా బోల్తాకొట్టించి అందిన కాడికి దండు కున్న సైబర్ నేరాలపై వివరించారు. మోసాలకు గురైన బాధితులు తక్షణ చర్యల కోసం 1930 టోల్ ఫ్రీ నంబర్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు. ముఖ్యంగా గుర్తు తెలియని లింక్‌లను ఓపెన్ చేయవద్దని వారు సూచించారు. కష్టపడకుండా ఏదీ సాధించలేమన్నారు. సులువుగా ఉద్యోగాలు, కష్టపడకుండానే డబ్బులు వస్తాయని ఎవరైనా ఫోన్ చేసినా, మేయిల్ ద్వారా సంప్రదించినా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు.

ఆనంద్‌బాగ్‌లో ఫుట్ పాత్ కబ్జాను అడ్డుకోవాలి



- సీపీఐ(ఎం) మల్కాజిగిరి మండల కమిటీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆనంద్‌బాగ్‌లో ఫుట్ పాత్ కబ్జాల ను అడ్డుకోవాలని సీపీఐ(ఎం) మల్కాజిగిరి మండల కమిటీ డిమాండ్ చేసింది. ఆనంద్‌బాగ్ చౌరస్తా నుంచి సఫిల్‌గూడాలోని ఎన్టీఆర్ విగ్రహం వరకు కుడివైపు, జైన్ బాలాజీ బిగ్ టౌన్ యాజమాన్యం వారి స్థలంలో అధునాతన టౌన్ షిప్ నిర్మించారు. వారి టౌన్ షిప్ పొడవునా, రోడు పక్కన ఉన్న ఫుట్ పాత్‌ను దాదాపు సగం వరకూ కబ్జా చేసి గ్రిల్ నిర్మించుకున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాగే బస్ స్టాండ్ తీసేయడం వల్ల ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. పబ్లిక్ టాయిలెట్లు తొలగించడం వల్ల చుట్టూ ఉన్న వ్యాపారస్తులకు ఇబ్బంది కలుగుతున్నది. ఆటో ట్రాలీ అడ్డా తొలగించటం వల్ల, ట్రాలీ డ్రైవర్‌లు ఇలా అనేక రకాల ప్రజలు ఇబ్బంది పడుతూ సీపీఐ(ఎం) దృష్టికి తెచ్చారు. దీన్ని లోతుగా అధ్యయనం చేసిన సీపీఐ(ఎం) మల్కాజిగిరి డెలిగేషన్ .. జీహెచ్ఎంసీ సర్కిల్ డీసీ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. అందుకు అధికార సానుకూలంగా స్పందించారు. ఈ సమస్య జోనల్ కమిషనర్, గ్రేటర్ కమిషనర్ పరిధిలో ఉన్నదని చెప్పారు. జైన్ బిల్డర్స్ పై నుంచి పర్మిషన్స్ తెచ్చుకున్నారు అని వివరించారు.ప్రజలకు నష్టం కలిగించే విధానాలను తాము తీవ్రంగా ఖండిస్తున్నాం ,అని సీపీఐ(ఎం) తెలిపింది. ఈ సమస్య మీద పూర్తిగా వివరాలు సేకరించి, అవసరమైతే అఖిల పక్ష పార్టీల మద్దతు తీసుకుని ఉద్యమం నిర్వహించడం జరుగుతుంది అని హెచ్చరించారు. పేదలు చిన్న ఇల్లు నిర్మించు కుంటే సవాలక్ష రూల్స్ అడ్డొస్తాయి కానీ వీరికి ఫుట్ పాత్ ఆక్రమించడం కోసం పర్మిషన్స్ ఎలా ఇచ్చారు, ఇది చట్ట విరుద్ధం కాదా?అని ప్రశ్నించింది. ఈ సమస్య మీద ఎమ్మెల్యే మైనం పల్లి హనుమంతరావు , స్థానిక కార్పొరేటర్లు, అఖిల పక్ష పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు అందరూ తప్పకుండా స్పందించాలని విజ్ఞప్తి చేసింది. దీని మీద ప్రజానుకూల నిర్ణయం రాని పక్షంలో ప్రజాగ్రహాన్ని చవిచూడాల్సివస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి నర్సింగ్ రావ్, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు శ్రీనివాస్, బీసీడబ్ల్యూ నాయకులు యాదగిరి, సీపీఐ(ఎం) నాయకులు ఇమాంపాష పాల్గొన్నారు.

నవతెలంగాణ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జేటీసీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

నవతెలంగాణ తెలుగు దినపత్రిక నూతన డైరీ, క్యాలెండర్‌ను హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(జేటీసీ) జె.పాండురంగ నాయక్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్యాలెండర్, డైరీలోని ప్రతి పేజీని ఆయన ఎంతో ఆసక్తిగా పరిశీలించారు. అనంతరం జేటీసీ మాట్లాడుతూ నవతెలంగాణ తెలుగు సమగ్ర దినపత్రిక దినదినాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.



మంత్రికి పోలీసుల శుభాకాంక్షలు

నవతెలంగాణ-బేగంపేట

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను పలువురు పోలీసు అధికారులు బుధవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. చిలకలగూడ, బోయిన్ పల్లి, తిర్మలగిరి సీఐలు నరేష్, రవి కుమార్, శ్రవణ్, ఐటీ సెల్ సీఐ పరశురాంలు కలిసి పుష్పగుచ్చాలను అందజేశారు. మంత్రి కూడా వారికి శుభాకాంక్షలు తెలిపారు.

చక్రిపురం కాలనీలో పర్యటించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కాప్రా

కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ బుధవారం చర్లపల్లి డివిజన్ చక్రిపురం కాలనీలో పర్యటించి కాలనీ వాసుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీలోని డ్రయినేజీ లైన్‌కు పై కప్పులు అమర్చాలని స్థానికులు కోరడంతో ఇంజనీరింగ్ ఏఈతో కార్పొరేటర్ మాట్లాడి వెంటనే పనులు చేపట్టాలని, అక్కడే పై కప్పులు చేసి అమరుస్తామని తెలిపారు. అదే విధంగా కాలనీలో డ్రయినేజీపై నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలియజేయడంతో వారి ఇంటికి వెళ్లి మాట్లాడి సమస్యను పరిష్కరించారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు రాఘవ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు జగన్మోహన్ రెడ్డి, మురళీధర్ , డివిజన్ నాయకులు నాగిల్ల బల్ రెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, నర్సింహ, విజయ్, మహిపాల్ రెడ్డి, కే శ్రీనివాస్, రామకృష్ణ, కృష్ణ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, మురళిధర్ తదితరులు పాల్గొన్నారు

33 కేవి లైన్ వలన తరచూ విద్యుత్ ప్రమాదాలు

చర్లపల్లి డివిజన్ ఆదర్శ్ నగర్ కాలనీలో 33 కేవి లైన్ వలన తరచూ విద్యుత్ ప్రమాదాలు, షార్ట్ సర్క్యూట్‌లు ఏర్పడి కాలనీ వాసులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారు. గత పాలకుల నిర్లక్ష్యం మూలన కాలనీ మధ్యలో నుంచి 33కేవి విద్యుత్ లైన్ ఏర్పాటు చేశారని... తదనంతరం కాలనీ అభివృద్ధి చెందడంతో 33 కేవి లైన్‌తో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు చెబుతున్నారు. ఈ మేరకు బుధవారం కాలనీ వాసులు చిందం నరసింహ, వెనుగంటి విజయ్ కుమార్, చిట్టిబాబు, రాజు స్థానిక కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించినకార్పొరేటర్ ఎలక్ట్రికల్ డిఈ చంద్రశేఖర్‌ను కలిసి



వెంటనే కేవీ లైన్ అలైన్‌మెంట్ మార్చాలని తగు చర్యలు చేపట్టాలని కోరారు. డివిజన్ నాయకులు బాల్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్,రామకృష్ణ, కాలనీవాసులు పాల్గొన్నారు

సమస్యల పరిష్కారానికి సంఘటితంగా పోరాటాలు..



నవతెలంగాణ-కాప్రా

ఎస్ఐ, కానిస్టేబుల్ సమస్యల పరిష్కారానికి సంఘటితంగా పోరాటాలు నిర్వహిస్తామని ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యల పరిష్కార పోరాట సమితి మేడ్చల్ జిల్లా కోఆర్డినేటర్స్ టి. సత్య ప్రసాద్(ఏఐ వై ఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు), ఏడే.సతీష్ కుమార్ (ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు), శివానంద్ (టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు), శశిధర్, రవి (ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు) పిలుపునిచ్చారు. ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమాజీగూడాలోని ప్రెస్ క్లబ్‌లో రాష్ట్ర సదస్సు జరగనున్నట్టు ఈ సదస్సుకు అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులు, యువజన, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, మేధావులు హాజరు అవుతున్నారని తెలిపారు. బుధవారం ఈసీఐఎల్‌లోని నీలం రాజశేఖర్ రెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో టి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నదని, తెలంగాణ స్టేట్ లెవెల్ పోలీసు రిక్రూట్మెంట్ బోర్డ్ ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల జీవితాలతో చెలాగాటమాడుతున్నదని వారు ధ్వజమెత్తారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉద్యోగ నోటిఫికేషన్‌ల ప్రకటన అంటూ నిరుద్యోగులకు నష్టం చేసే విధి విధానాలను అమలు చేస్తూ అన్యాయం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో జరుగుతున్నది కొలువుల జాతర కాదని కొలువుల దందా అని వారు విమర్శించారు. అశాస్త్రీయ విధానా లతో పోలీసు రిక్రూట్మెంట్ బోర్డ్ వ్యవ హరిస్తున్నదని, దీని కారణంగానే అభ్యర్థులు పోరాటం చేస్తున్నారని, కనీసం ముఖ్య మంత్రి అయినా సమీక్ష చేసి సమస్యను పరిష్కరించాల్సిన గురుతర బాధ్యతను మరచి చోద్యం చూడటం సిగ్గు చేటన్నారు. ఎస్సై, కాని స్టేబుల్ అభ్య ర్థుల సమస్యల పరిషారానికై జైలుకైనా సిద్ధమన్నారు.



పాకెట్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ నూతన సంవత్సర పాకెట్ క్యాలెండర్‌ను పూర్వపు సమాచార కమిషనర్ ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయవాదులకు తోడ్పాటునందించడంతోపాటు న్యాయవాదుల సమస్యలే పరిష్కారంగా పోరాడుతున్న ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలన్నారు. నేటి పరిస్థితులలో సామాన్యులకు న్యాయం అందేలా కృషి చేయాలని కోరారు. హైదరాబాద్‌లోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆలిండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పార్థసారథి, హైదరాబాద్ సిటీ సహాయ కార్యదర్శి నరేందర్ రెడ్డి, నాయకులు కామేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

బాధితున్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కాప్రా



మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీ మాజీ సంక్షేమ సంఘ అధ్యక్షులు, ఆర్టీసీ స్టేట్ సెక్రటరీ నాగిల్ల బాల్ రెడ్డిలు అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాసరెడ్డిలు బాల్ రెడ్డి ఇంటికి వెళ్ళి పరామర్శించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన



నవతెలంగాణ-అంబర్ పేట

అంబర్‌పేట డివిజన్ పరిధిలోనిలోని ప్రేమ్ నగర్‌లో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్డు పనులను బుధవారం అంబర్ పేట డివిజన్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ ఎలాంటి గ్యాప్స్ వదిలేయకుండా వాల్ టూ వాల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు లింగ రావు, తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

రోడ్డు పక్కన ఫుట్ పాత్‌పై పడి ఉన్న గుర్తు తెలియని మృత దేహాన్ని (60) సుల్తాన్ బజార్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై కిరణ్ కుమార్ రెడ్డి వివరాల ప్రకారం ఉదయం చాదర్ ఘాట్ లోని విక్టరీ ప్లేగ్రౌండ్ వద్ద కాలిబాటపై ఓ వ్యక్తి అప స్మారకస్థితిలో పడి ఉన్నట్టు సమాచారం అందింది. పోలీసులు ఘటనా స్థలికి వెళ్లి పరిశీలించగా అప్పటికే అతడు మృతి చెందినట్టు గుర్తించి శవపంచ నామా నిర్వహించి ఉస్మానియా మార్చు రీకి తరలించామన్నారు. మృతుడి వివరాలు తెలియరాలేదు. ఒంటిపై తెలుపు రంగు చొక్కా, బూడిదరంగ ప్యాంటు ధరించి ఉన్నాడు. మృతుడి సంబంధీ, కులుంటే సుల్తాన్ జార్ పోలీసులను సంప్రదించాలని సూచించారు.

ఖాళీ టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

మంత్రి సబితా ఇంద్రారెడ్డి కార్యాలయం ముట్టడి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 44 వేల టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయడానికి నోటిఫికేషన్ జారీ చేయాలని రాజ్య సభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం బషీర్ బాగ్ లోని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి కార్యాలయాన్ని నిరుద్యోగులు ముట్టడించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో 24 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయడంతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలల్లో 12 వేలు, ఎయిడెడ్ పాఠశాలల్లో 4,900 టీచర్ పోస్టులు, ఆదర్శ పాఠశాలల్లో 2,000, కస్తూర్బా పాఠశాలల్లో 1,200, ప్రభుత్వ పాఠశాలల్లో 4 వేల కంప్యూటర్ టీచర్ పోస్టులు, 10 వేల పిఈటి పోస్టులు, 5 వేల ఆర్ట్స్, క్రాఫ్ట్, డ్రాయింగ్ పోస్టులు, 3 వేల లైబ్రేరియన్ పోస్టులు, 4 వేల జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, 10 వేల అటెండర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయనీ, ఇవన్నీ భర్తీ చేయకుండా విద్యార్థుల భవిష్యత్, నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందన్నారు. ఖాళీలను భర్తీ చేయకుండా ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందన్నారు. వెంటనే ఖాళీలను భర్తీ చేయాలనీ, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ మాట్లాడుతూ సర్కార్ విద్యను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కులాల విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్ర జరుగుతుందన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేస్తుందన్నారు. పేద కులాలకు గొర్రెలు, బర్రెలు, పందులు, చేపలు కాదని చదువు కావాలన్నారు. రాష్ట్రంలో 7 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల బీఈడీ, డీఈడీ చేసిన అభ్యర్థులు ఖాళీగా ఉన్నారనీ, వీరందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ విద్యా సంస్థలు రాష్ట్ర ప్రజలను ఫీజుల పేరుతో దోచుకుంటూ అప్పుల పాలు చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ నేతలు అనంతయ్య, రాజ్ కుమార్, భాస్కర్, పలు జిల్లాల నిరుద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గ్లోబల్ అలూమ్ని మీట్



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఠాగూర్ ఆడిటోరియంలో బుధవారం రాత్రి రెండో రోజు ఉస్మానియా విశ్వవిద్యాలయం గ్లోబల్ అలూమ్ని ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. ఉస్మానియాలో చదువుకుని పారిశ్రామిక దిగ్గజాలుగా ఎదిగిన వారు ఉస్మానియాతో పరస్పర అవగాహనా ఒప్పందాలు చేసుకున్నారు. దాదాపు రూ.8 లక్షల విలువైన స్కాలర్ షిప్పులను పూర్వ విద్యార్థులు ప్రకటించారు. ఆయా విభాగాలకు పూర్వ విద్యార్థులు రూ.దాదాపు 2 కోట్ల వరకు విరాళాలు ఇచ్చారని ఓయూ అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అకాడమియా అండ్ ఇండస్ట్రీ లింకేజీ అనే అంశంపై ఒరెండో రోజు మొదటి ప్యానల్ డిస్కషన్ నిర్వహించారు. ఈ చర్చకు భాను ప్రకాశ్ వర్ల మోడరేటర్‌గా వ్యవహరించారు. క్యావియం నెట్ వర్క్స్ సీఈఓ సయ్యద్ బషరత్ అలీ, ఓయూ ఫ్యాకల్టీ ఆఫ్ మేనేజ్‌మెంట్ బోర్డ్ మెంబర్ డాక్టర్ రాజు ఎస్.గన్నవరపు, టీ హబ్ సీఈఓ మహంకాళి శ్రీనివాస రావు, సోలిక్స్ టెక్నాలజీస్ సీఈఓ సాయి గుండవల్లి, ప్రొ.కృష్ణారెడ్డి సహా పలు కంపెనీల సీఈఓలు పాల్గొన్నారు. రెండో బృంద చర్చలో భాగంగా ఉస్మానియా అల్యూమినీ కనెక్ట్ టు రి కనెక్ట్ తో పాటు ఉన్నత విద్య-సవాళ్ల అనే అంశంపై తెలంగాణ యూనివర్సిటీ వీసీలు, మాజీ వీసీ లు పాల్గొన్నారు. ప్రొ.ఘంటా చక్రపాణి ఈ చర్చకు మోడరేటర్‌గా వ్యవహరించారు. దాదాపు 12 మంది వీసీలు పాల్గొన్న బృంద చర్చా వేదికపై ఒక్క మహిళ కూడా లేకపోవటంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత వీసీ, మణిపూర్ విశ్వవిద్యాలయం వీసీ ప్రొ.తిరుపతిరావు, విశ్రాంత వీసీ ప్రొ.సులేమాన్ సిద్ధిఖీ, శాతవాహన విశ్వవిద్యాలయం వీసీ ప్రొ.మల్లేశం, తెలుగు విశ్వవిద్యాలయం వీసీ ప్రొ.కిషన్‌రావు, మాజీ వీసీలు, ప్రస్తుత వీసీలు ప్రొ.భాగ్యనారాయణ, ప్రొ.సత్యనారాయణ, ప్రొ.రామచంద్రం, ప్రొ.రవిందర్ గుప్త, ప్రొ.సీతారామరావు, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.లింబాద్రి, పొ.వెంకటరమణ, ప్రొ.కృష్ణ దేవరాయ చర్చలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీసీ డి. రవిందర్ యాదవ్, రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీ నారాయణ, డైరెక్టర్ ప్రొ.రాజశేఖర్, యూజీసీ డీన్ ప్రొ.మల్లేశం అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

పీజీ, రీసెర్చ్ బ్లాక్ నిర్మాణానికి సహకరిస్తాం

ఉస్మానియా న్యాయ కళాశాల ఆవరణలో పీజీ, రీసెర్చ్ బ్లాకు నిర్మాణం కోసం తన వంతు సహకారం అందిస్తానని ఓయూ వీసీ ప్రొ.డి.రవీందర్ అన్నారు. అల్యూమినీ సమావేశాలు విజయవంతం కావడానికి న్యాయ కళాశాల కూడా తోడ్పాటు అందించిందని అల్యూమినీ న్యాయ కళాశాల, హాస్టల్ అభివృద్ధి కోసం తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అల్యూమినీ ప్రముఖులను రిజిస్ట్రార్ లక్ష్మీనారాయణతో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా రూ.5లక్షల విరాళం ప్రకటించడంతోపాటు మిగతా అల్యూమినీ సహకారంతో బిల్డింగ్ నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు తాను బాధ్యత తీసుకుంటానని ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాయ కళాశాల అల్యూమినీ అసోసియేషన్ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది, మాజీ నేషనల్ బార్ కౌన్సిల్ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు ప్రకటించారు. బుధవారం న్యాయ కళాశాల సెమినార్ హాల్‌లో డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ లా ప్రొఫెసర్ డాక్టర్ గాలి.వినోద్ కుమార్ అధ్యక్షతన జరిగిన గ్లోబల్ లా అల్యూమినీ మీట్ సమావేశంలో వక్తలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో న్యాయ కళాశాల అమ్యూమినీ, హెడ్ డిపార్ట్మెంట్ ఆఫ్ లా ప్రొ.వెంకటేశ్వర్లు, లీగల్ సెల్ కన్వీనర్ ప్రొ.విజయలక్ష్మి, సీనియర్ ప్రొ.జీబి రెడ్డి, న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాధిక యాదవ్, పీజీ నాయకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనురాధ, న్యాయ విద్యార్థులు, పరిశోధకులు, నాన్ టీచింగ్ స్టాఫ్, ఇతర ప్రొఫెసర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్‌ను అగ్రగామిగా నిలిపేందుకు కృషి

డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్



నవతెలంగాణ-ఓయూ

అభివృద్ధి కార్యక్రమాల అమలు, సంక్షేమ కార్యకలాపాల నిర్వహణలో సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని నిత్యం అగ్ర స్థానంలో నిలిపేందుకు నిరంతరం శ్రమిస్తున్నామనీ, ఈ క్రమంలో భవిస్యత్తు అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకుని ప్రణాళికా బద్ధంగా సదుపాయాలను కల్పిస్తున్నామని డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావుగౌడ్ వెల్లడించారు. నామాలగుండులో సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ వార్డు కార్యాలయ నిర్మాణ పనులను పద్మారావుగౌడ్ బుధవారం ప్రారంభించారు. రూ.2 కోట్ల మేరకు నిధులతో దాదాపు 795 చదరపు గజాల స్థలంలో మూడంస్తులతో ఈ కొత్త భవనాన్ని నిర్మించనున్నారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ కొత్త వార్డు కార్యాలయ భవనాల నిర్మాణ పనులను ఏడాదిలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సితాఫల్‌మండి ప్రభుత్వ స్కూల్‌లో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీలను ప్రారంభించి స్థానికుల దశాబ్దాల కలను నేరవేర్చగాలిగామని తెలిపారు. రూ.29 కోట్ల ఖర్చుతో కొత్త భవనాల నిర్మాణ పనులను అతి త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. కుట్టి వెల్లోడి ప్రభుత్వాస్పత్రి కొత్త భవనాలు రూ.11.60 కోట్లు మంజురయ్యాయనీ, నిర్మాణ పనులను త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. మెట్టుగూడ నుంచి ఆలుగడ్డ బావి మీదుగా చిలకలగూడ ప్రధాన రహదారిలో రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి రూ.30 కోట్లు, సితాఫలమండి-తార్నాక మధ్య మనికేశ్వరినగర్ ప్రాంతంలో రైల్వే ట్రాక్ వల్ల రెండు వైపులా రాకపోకలు సాగించే వారు నిత్యం ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నిర్మాణానికి రూ.20 కోట్లు మంజూరు చేయించామని తెలిపారు. కొత్త సంవత్సరం 'లష్కరులో అభివృద్ధి పనులు చురుకుగా సాగే సంవత్సరం'గా మారనుందని పద్మారావుగౌడ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్ రెడ్డి, కార్పొరేటర్ సామల హేమ, యువ నేతలు కిషోర్ కుమార్, రామేశ్వర్ గౌడ్, జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ దశరత్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

గౌడ సామాజికవర్గం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

నవతెలంగాణ-ముషీరాబాద్



రాష్ట్ర ప్రభుత్వం గౌడ సామాజికవర్గం అభివృద్ధికి కట్టుబడి ఉన్నదని ఆబ్కారీశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో మంత్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గౌడ సామాజికవర్గాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం దేశంలో ముందు వరుసలో నిలబెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్, కన్వీనర్ ఆయిలి వెంకన్న గౌడ్, వైస్ చైర్మన్ గడ్డమీద విజయ్ కుమార్ గౌడ్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దామోదర్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ రాజు గౌడ్, నాయకులు శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఫిలింనగర్ బాధితులకు మాజీ ఎమ్మెల్యే సహకారం

నవతెలంగాణ-బంజారాహిల్స్



మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సొంత ఖర్చులతో జూబ్లీహిల్స్ డివిజన్, ఫిలింనగర్ ప్రాంతంలో దుర్గభవానినగర్ బస్తీలో ఇటీవల షార్ట్ సర్క్యూట్‌తో 4 ఇండ్లు కాలిపోయిన బాధితుల కుటుంబాలకు మంగళవారం బీరువాలు, వంట సామగ్రి ఇతర నిత్యావసర సరుకులను అందజేశారు.

ప్రతి ఒక్కరూ ఈ శ్రమ కార్డులను తీసుకోవాలి



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ఈ శ్రమ కార్డులను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ప్రమీల తెలిపారు. నేడు యూసఫ్ గూడ లేబర్ అడ్డా వద్ద ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. అసంఘటిత రంగ కార్మికులు, అడ్డా కూలీలు, ఇంటి పని వారు, ఆటో డ్రైవర్స్, టైలర్స్, ఇస్త్రీ చేసేవారు, ఈఎస్ఐ, పీఎఫ్ లేని కార్మికులందరూ ఈ శ్రమ కార్డుల కోసం అర్జీలు పెట్టుకోవాలని తెలిపారు. వెంగళరావు నగర్ డివిజన్ యూసఫ్‌గూడ లేబర్ అడ్డా వద్ద కార్మికులందరికీ బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ కార్మికులందరినీ ఈ శ్రమ పరిధిలోకి కేంద్ర ప్రభుత్వం తీసుకొని రావాలని నిర్ణయం చేసినట్టు తెలిపారు. అందులో భాగంగానే ఈ ఈ కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. ప్రమాదవశాత్తు యాక్సిడెంట్‌లో చనిపోతే రూ.2 లక్షలు అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాపర్తి అశోక్, ప్రసాద్, కాజా మియా, ముత్తయ్య. తదితరులు పాల్గొన్నారు.

దానకిశోర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ నాన్ గెజిటెడ్ సంఘం జలమండలి విభాగం నాయకులు బుధవారం ఎండీ దానకిశోర్‌ను ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అనాథ ఆశ్రమం, వృద్ధాశ్రమాల్లో ఉంటున్న వారికి దుప్పట్లు, బెడ్ షీట్లు పంపిణీ చేయడానికి ముందుకొచ్చారు. ఈ మేరకు వాటిని ఎండీకి అందజేయగా.. ఆయన వారిని అభినందించారు. ఎండీని కలిసిన వారిలో టీఎన్జీవో జలమండలి విభాగం అధ్యక్షుడు మహేష్ కుమార్, జనరల్ సెక్రెటరీ అజయ్‌సింగ్, నాయకులు సంతోష్, సాయికృష్ణ ఉన్నారు.

పత్రికలు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండాలి



నాగర్‌కర్నూల్ జెడ్పీ వైస్ చైర్మన్ రాగూర్ బాలాజీ సింగ్

నవతెలంగాణ-అంబర్‌పేట

పత్రికలు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండాలి అని నాగర్ కర్నూల్ జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ రాగూర్ బాలాజీ సింగ్ అన్నారు. బుధవారం నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నవతెలంగాణ దినపత్రిక ముందుందన్నారు. కార్మికుల సమస్యల కోసం నిరంతరం పోరాడే ఏకైక దినపత్రిక నవతెలంగాణ అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పొనుగోటి రవీందర్ రావు, రమేష్ గౌడ్, నవతెలంగాణ సిబ్బంది, వివిధ పత్రికల రిపోర్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

రాంమనోహర్ లోహియా ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలి



నవతెలంగాణ-ధూల్‌పేట్

గోషామహల్ చుడీబజార్‌లోని రాంమనోహర్ లోహియా ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలని మాదిగ బందు మిత్ర సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్.సుమన్ కుమార్ డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుడీబజార్, జుమ్మెరాత్ బజార్‌లో ఎంతో మంది నిరుపేద ప్రజలు జీవిస్తుంటారన్నారు. వారికి ఉపయోగకరంగా ఉన్న ఫంక్షన్ హాల్ లేకపోవడంతో పదేండ్లుగా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రస్తుతం అధికారులు నిర్మాణ పనులను అర్థాంతరంగా నిలిపేయడంతో నిర్మించిన పనులు పగుళ్ళు ఏర్పడి చెడిపోవటమే కాకుండా నిర్మాణ వ్యయం కూడా పెరుగే అవకాశం వున్నదన్నారు. 70 శాతం పనులు మాత్రమే పూర్తి అయ్యాయనీ, మిగిలిన పనులను అధికారులు వెంటనే స్పందించి నిర్మాణం పూర్తి చేసి స్థానిక ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు.



రైతాంగానికి ఆధునిక వ్యవసాయ పద్ధతుల పట్ల అవగాహన కల్పించాలి

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య

నవతెలంగాణ-అడిక్‌మెట్

రైతాంగానికి ఆధునిక వ్యవసాయ పద్ధతుల పట్ల అవగాహణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. బుధవారం విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అధ్యక్షతన రైతులకు చేయూతనందించడమే లక్ష్యంగా ఏర్పాటైన కేతివాల్ అంకుర సంస్థ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద రైతులకు భరోసా ఇవ్వడానికి కేతివాలా సంస్థ ముందుకు రావడం అభినందనీయమన్నారు. దేశంలో 70 శాతం మంది వ్యవసాయంపై ఆధార పడుతున్న కేంద్ర ప్రభుత్వం తగిన చేయూతనందించలేకపో తుందన్నారు. సన్నకారు రైతులకు వడ్డీ లేని రుణాలు ఇచ్చి పంటకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామంటూ కేతివాలా సంస్థ ముందుకు రావడం ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కేతివాలా సంస్థ ఫౌండర్ కె.లక్ష్మణ్, సత్యనారాయణమూర్తి, తరుణ్, సురేష్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు గుజ్జ కృష్ణ. రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మాదిగ సంక్షేమ సంఘం డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం నాలుగో ఆవిర్భావ సభను బుధవారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అధ్యక్షులు గడ్డ యాదయ్య మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరై సంఘం నూతన సంవత్సర 2023 డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మాదిగలకు పెద్దపీట వేస్తున్నారనీ, దళితులను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి దళిత బంధు పథకం తీసుకొచ్చారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కులాలను ఎప్పుడూ మరువలేదన్నారు. రైతులకు రైతుబంధు ఇస్తున్న తీరుగా దేశంలోనే ఏ రాష్ట్రంలో లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ మేధావుల ఫోరం నాయకులు చీమ శ్రీనివాస్, కొంపల్లి నరేష్, సంపూర్ణ, సరస్వతి, చింతల రాములు, యాతాకుల శేఖర్, మహేందర్ మీసాల రాము, ముత్యపాక నర్సింగ్ రావు, బీఆర్ఎస్ రాంనగర్ డివిజన్ అధ్యక్షులు రావులపాటి మోజస్, సీనియర్ నాయకులు ముచ్చ కుర్తి ప్రభాకర్, గజ్జల సూర్యనారాయణ, గజ్జల సంపూర్ణ, జనార్ధన్, విజయ్ పాల్గొన్నారు.

జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం ప్రారంభం



నవతెలంగాణ-ఓయూ

తార్నాకలోని లాలాపేట్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. పిల్లలకు వ్యాధి నిరోధక టీకాను తప్పనిసరిగా ఇప్పించాలన్నారు. భవిష్యత్‌లో హెపటైటీస్, పోలియో, తదితర దీర్ఘ కాలిక వ్యాధులు రాకుండా పిల్లల తల్లిదండ్రులు తప్పనిసరిగా చిన్నారులకు టీకాలు ఇప్పించాలన్నారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా టీకాలను ఇస్తున్నట్టు తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి, యూపీఎస్సీ మెడికల్ ఆఫీసర్ సరిత, సూపర్వైజర్ స్వరూప, నర్సులు గీత, సత్య, హాస్పిటల్ సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ హైదరాబాద్ -1 డిపోలో సంస్థకు, ఉద్యోగుల సంక్షేమంలో ఉత్తమ సేవలందించిన డిపో టైర్ మెకానిక్ వెంకన్నకు ఉద్యోగుల సంక్షేమ మండలి ప్రశంస పత్రాన్ని అందజేస్తున్న ఆర్టీసీ ఎండీ వి.సజ్జనార్. నవతెలంగాణ-ధూల్‌పేట్



టీపీసీసీ కార్యవర్గ శిక్షణా శిబిరంలో ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బోయిన్‌పల్లిలోని కార్యాలయంలో నిర్వహించిన టీపీసీసీ కార్యవర్గ సభ్యుల ఒక్కరోజు శిక్షణా శిబిరంలో ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి పాల్గొన్నారు.

హైదరాబాద్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎం.యాదగిరి రాజు



నవతెలంగాణ-ధూల్ పేట్

హైదరాబాద్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎం.యాదగిరి రాజు, ప్రధాన కార్యదర్శిగా సి.మహేష్, కోశాధికారిగా కె.సి.వి.ఎస్.ప్రసాద్ ఎన్నికయ్యారు. అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో హైదరాబాద్ జిల్లా అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా చైర్మన్‌గా టి. మల్లికార్జునరెడ్డి, చీఫ్ అడ్వైజర్‌గా సి.ఉమాశంకర్, అసోసియేట్ ప్రెసిడెంట్లుగా బి.మల్లికార్జున్, షేక్ మొహమ్మద్, ఉపాధ్యక్షులుగా బి.లేఖా సింగ్, ఎం.కృష్ణ ప్రసాద్, ఇ.నాగరాజు, జాయింట్ సెక్రెటరీలుగా బి.రాజేష్ కుమార్, ఆర్.మానస, సి.అరుణ్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా టి.ప్రసాద్, వి.శ్రీనివాసులు, ఎం.గురునాథ్ రావు, ఎం.కుమార్, పబ్లిసిటీ సెక్రెటరీలుగా మహ్మద్ యూసుఫ్, ఎస్.అశ్విన్ కుమార్, ఎం.అనిత, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా ఖలీమ్‌ఖాన్, డి.ఆనంద్, టి.కరణ్ సింగ్, బి.రజనీకాంత్, కార్తీక్ చౌహాన్, పి.రాజేశ్వర్, జి.జమున ఏకగ్రీవంగా నియమితులైయ్యారు. హైదరాబాద్ జిల్లా నూతన అడహక్ కమిటీ ఏర్పాటులో సహకరించిన హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్ళకు, కొత్త కార్యవర్గాన్ని ఆమోదించిన సెంట్రల్ అసోసియేషన్లోని రాష్ట్ర కమిటీ సభ్యులకు నూతన కార్యవర్గం కృతజ్ఞతలు తెలియజేసింది. జిల్లా అసోసియేషన్‌కు ఎళ్లవేళల సహాయ సహకారాలు అందించాలని కోరారు.

డిప్యూటీ మేయర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు



నవతెలంగాణ-ఓయూ

జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ కమిషనర్ దశరథ్, ఎంటహెచ్ రవీందర్ గౌడ్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్ రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక సంఘం అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డిని తార్నాకలోని తమ క్యాంప్ కార్యాలయంలో మర్యాపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అనాథ వృద్ధులకు అన్నదానం


నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్ గృహకల్పకు చెందిన బీఆర్ఎస్ నాయకులు అనివేణి రమేష్ మెడికల్ మిత్రబృందం నేతృత్వంలో బుధవారం రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు జన్మదిన సందర్భంగా దుండిగల్ గండిమైసమ్మ పరిధిలోని పల్లవి ఆశ్రమంలో నివాసం ఉంటున్న అనాథ వృద్ధులు అందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమేష్ సహచర మిత్రులు, పల్లవి ఆశ్రమ యాజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ

నవతెలంగాణ-శామీర్‌పేట

నూతన సంవత్సరం పురస్కరించుకుని మూడు చింతలపల్లి ఎంపీపీ హారిక మురళీగౌడ్ బుధవారం కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడు చింతలపల్లి సర్పంచ్ జాము రవి, ఎంపీటీసీ పారుపల్లి నాగరాజు పాల్గొన్నారు.



మల్టీపర్పస్ ఫంక్షన్ హాళ్ల అద్దె స్థిరీకరణ

రెండవ స్టాండింగ్ కమిటీలో 9అంశాలకు ఆమోదం

నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీ పరిధిలోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాళ్ల అద్దె, మెయింటెనెన్స్ కోసం అద్దె స్థిరీకరణకు కమిటీ ఆమోదం లభించింది. మల్టీపర్పస్ ఫంక్షన్ హాళ్ల నిర్వహణపై కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడానికి స్టాండింగ్ కమిటీ ఆమోదించింది. నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన బుధవారం జరిగిన రెండో స్టాండింగ్ కమిటీ సమావేశంలో 9 అంశాలను అమోదించారు. వాటిలో ముఖ్యమైనవి ఇలా ఉన్నాయి.



- శేరిలింగంపల్లి జోన్ హఫీజ్‌పేట్ కొండాపూర్ ఆర్టీఏ ఆఫీస్ హైటెక్ సిటీ మహీంద్ర అశ్విత నుంచి వరల్డ్ వన్ ఇంటర్నేషనల్ స్కూల్ వయా వంసత్ సిటీరోడ్ హెచ్‌టీలైన్‌కు ఇరువైపులా 10 మీటర్ల రోడ్డు వెడల్పునకు మాస్టర్ ప్లాన్‌లో ప్రభుత్వం ద్వారా మార్పులు చేసేందుకు, 19 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం.
- ఎల్బీనగర్ జోన్ ఉప్పల్ సర్కిల్ ఆదర్శనగర్ వార్డు నెం.7 చిలుకానగర్‌లో రూ.3కోట్ల వ్యయంతో ఆధునిక గ్రేవ్‌యార్డ్ అభివృద్ధికి పరిపాలన ఆమోదానికి కమిటీ ఆమోదం.
- ఖైరతాబాద్ సర్కిల్ సనత్‌నగర్‌లో రోడ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ కింద ఓల్టాస్ నుండి అయ్యప్పస్వామి టెంపుల్ కమాన్ వరకు ప్రతిపాదిత 18 మీటర్ల రోడ్డు వెడల్పునకు 34 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం.
- అడిషనల్ కమిషనర్ ఎస్టేట్స్ ద్వారా జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ఉన్న మల్టీపర్పస్ ఫంక్షన్ హాళ్ల అద్దె, మెయింటెనెన్స్ కోసం అద్దె స్థిరీకరణకు కమిటీ ఆమోదం. మల్టీపర్పస్ ఫంక్షన్ హాళ్ల నిర్వహణపై కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడానికి ఆమోదం.
- బంజారాహిల్స్ రోడ్ నెం.11 నుంచి మినిస్టర్స్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ వరకు ప్రతిపాదిత 12 మీటర్ల రోడ్డు వెడల్పునకు మాస్టర్ ప్లాన్‌లో మార్పులు చేయడానికి 7 ఆస్తుల సేకరణకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపేందుకు కమిటీ ఆమోదం.
- ఎఫ్‌సీఐ గోడౌన్ మెయిన్ రోడ్ నుంచి చర్లపల్లి రైల్వే స్టేషన్ వరకు 24 మీటర్ల, 30 మీటర్ల అప్రోచ్ రోడ్డు కోసం మాస్టర్ ప్లాన్‌లో మార్పునకు, ఎఫ్‌సీఐ గోడౌన్ రోడ్ (భారత్ గ్యాస్) నుంచి చర్లపల్లి రైల్వే బౌండరీ వయా ఐఓసీఎల్ వరకు 30 మీటర్ల రోడ్డు వెడల్పు, ఎఫ్‌సీఐ గోడౌన్ రోడ్ నుంచి గ్రోసేన్ హెల్త్ కేర్ ప్రయివేట్ లిమిటెడ్ వరకు 24 మీటర్ల రోడ్డు వెడల్పునకు, పినాకిల్ జబరేటర్స్ నుంచి ఆదిత్య గ్రూప్ వరకు, ఎస్ఎం ఎల్ పాలిమర్స్ నుండి మణిదీప్ టెక్నో వరకు 24 మీటర్ల రోడ్డు వెడల్పునకు కమిటీ ఆమోదం తెలిపింది. 112 ఆస్తులు సేకరణ చర్లపల్లి స్టేషన్ బస్టాప్ నుంచి రైల్వే స్టేషన్ టర్మినల్ వరకు, 15 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం.
- ఆర్‌డీపీ కింద షేక్‌పేట్ దర్గా జంక్షన్ (ఓల్డ్ ముంబాయి) రోడ్డు నుంచి జీహెచ్ఎంసీ పరిధి వరకు ప్రతిపాదిత 24 మీటర్ల రోడ్డు వెడల్పునకు, మాస్టర్ ప్లాన్ ద్వారా ఓల్డ్ ముంబాయి రోడ్డు నుంచి నాలా, సంజోష్ డోనట్స్ జీహెచ్ఎంసీ లిమిట్స్ వరకు 24 మీటర్ల రోడ్డు వెడల్పునకు మాస్టర్ ప్లాన్‌లో భాగంగా నాలా నుంచి సంజోష్ డోనట్స్ 18 మీటర్ల నుంచి 24 మీటర్లకు వెడల్పు పెంచేందుకు, 36 ఆస్తుల సేకరణకు కమిటీ ఆమోదం.
- ఖైరతాబాద్ జోన్ అర్బన్ బయోడైవర్సిటీ కింద బంజారాహిల్స్ రోడ్ నెం.11 లేక్‌వ్యూ అపార్ట్‌మెంట్ ఎదురుగా జీహెచ్ఎంసీ పార్కు దత్తత, బ్యూటిఫికేషన్, మెయింటెనెన్స్ సీఎస్ఆర్ ద్వారా ఒక సంవత్సరం పాటు రొగ్జానా ప్రాపర్టీస్ ప్రయివేట్ లిమిటెడ్ నిర్వహణ చేయడానికి ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ ఎంఓయూ చేయడానికి అనుమతి ఇస్తూ కమిటీ ఆమోదం.

మార్చిలోపు అందుబాటులోకి తేవాలి



- రెండు ఎస్టీపీలను సందర్శించిన జలమండలి ఎండీ
- జరుగుతున్న నిర్మాణపనులపై ఆరా

నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి నిర్మిస్తున్న ఎస్టీపీల ప్రాజెక్టు ప్యాకేజీ-1లో భాగంగా నిర్మిస్తున్న నల్ల చెరువు, పెద్ద చెరువు మురుగు నీటి శుద్ధి కేంద్రాలను ఎండి దానకిశోర్ బుధవారం సందర్శించారు. మొదటగా పెద్ద చెరువును సందర్శించిన ఆయన ఐఎన్‌డీ, ఇన్‌లెట్ తదితర పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రెండు ఎస్టీపీల సివిల్ పనులను వేగంగా పూర్తి చేసి మార్చిలోపు అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్టీపీల్లో భాగమైన ఐఎన్‌డీ, వెట్ వెల్, ఇన్‌లెట్, అవుట్ లెట్ తదితర నిర్మాణ పనులు ఏకకాలంలో చేపట్టడం ద్వారా వేగంగా పూర్తి చేయవచ్చని సూచించారు. సరిపడా కార్మికులు, యంత్రాలు ఉండేలా చూసుకోవాలని, కార్మికుల రక్షణకు కచ్చితమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని ఎస్టీపీల ప్రాంతాల్లో ఆహ్లాదకర వాతావరణం, పచ్చదనం కోసం గార్డెనింగ్, అవసరమైన మొక్కలు నాటాలని సూచించారు. అనంతరం నల్లచెరువు ఎస్టీపీ వద్దకు వెళ్లి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈడీ డా.ఎం. సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, ఎస్టీపీ సీజీఎం, అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE M.A.C.T-CUM-XII-ADDI CHIEF JUDGE CITY CIVIL COURTS AT SECUNDERABAD
O.P.NO. 29 OF 2022

K. Arvind Kumar V/S Gurrampalli Srisailam & Others

NOTICE

To,
R2. M/s. Dinesh Travels Rep. P. Lingaswamy,R/O. H.no.8-1-129-SN-145, Shaikpe.Banjarahills, Telangana-500008

WHEREAS the Petitioner has filed the above case for compensation under M.V Act and Rules and the same is posted for your appearance and counter on 18.01.2023. Hence, you are requested to appear before the said Hon'ble Court, at 10.30 AM either in you person or through your Advocate on the said date, otherwise, the matter will be decided in your absence.

// BY ORDER/
M/s P.Srinivas, M Dhanalakshmi.N.Raju Naik K Sneha, Advocates.
COUNSEL FOR THE PETITIONERS
HNO5-18/1,"SHREE" NIVAS, Sreeram Nagar Colony, Ampuram, Kapra, ECIL, Hyderabad-500 062 Mobile: 9246365011.

సీనియర్ సిటిజన్స్ సంక్షేమానికి బీఆర్ఎస్ సర్కార్ కృషి

- గుర్తింపు కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే కేపీ వివేకానందగౌడ్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి బీఆర్ఎస్ సర్కార్ కృషి చేస్తుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, చింతల్ డివిజన్ పరిధిలోని చంద్రానగర్ కమ్యూనిటీ హాల్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ బి.విజయ్ శేఖర్‌గౌడ్ కలిసి సీనియర్ సిటిజన్స్‌కు గుర్తింపు కార్డులను అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్‌కు గుర్తింపు కార్డులు పంపిణీ చేయడం పట్ల సంతోషంగా ఉందని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు ఏనాడు సీనియర్ సిటిజన్స్‌ను గుర్తించలేదని, కానీ ప్రత్యేక రాష్ట్రం సాధించిన తర్వాత సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అందరి సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఇందులో భాగంగా భగత్‌సింగ్ నగర్ మదర్‌థెరిసా వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బీసు వెంకటేశంగౌడ్‌కు సన్మానం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ తంగ లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకుడు మహ్మద్ మక్సూద్ అలీ, కాలనీవాసులు డేగ కృష్ణమూర్తి, శ్రీనివాస్ గౌడ్, శంకర్‌గౌడ్, జే.వెంకటేష్, శ్యామల, గడ్డం రమేష్, రాజిరెడ్డి, సత్తిరెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా భారత్ జోడో యాత్ర సందేశాన్ని దేశవ్యాప్తంగా వ్యాప్తి చేయడం లక్ష్యంగా జనవరి 26 నుండి ప్రారంభంకానున్న హాత్ సే హాత్ జోడో కార్యక్రమం కోసం బోయిన్‌పల్లి గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో టీపీసీసీ శిక్షణ తరగతుల్లో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కందాడి జ్యోత్స్న శివారెడ్డి

-నవతెలంగాణ,బాలానగర్



ట్రస్మా ఆధ్వర్యంలో క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ (ట్రస్మా) కుత్బుల్లాపూర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా రూపొందించిన 2023 క్యాలెండర్, డైరీని బుధవారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ తన నివాసం వద్ద కార్యాలయంలో మేడ్చల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు శివరాత్రి యాదగిరి కమిటీ సభ్యులతో కలిసి సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల సంక్షేమం తన సహాయ సహకారాలు అందజేస్తారని తెలిపారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకు రావాలని, పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షురాలు అల్వాల వనజ అశోక్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచారి, కోశాధికారి నర్సిరెడ్డి, ఉపాధ్యక్షులు ఛాయాదేవి, పరశురామ్‌గౌడ్, రాజు, సాయి, శబానా అఫ్రోజ్ పాల్గొన్నారు.

మర్రి లక్ష్మణ్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-మేడ్చల్

ఎంఎల్ఆర్ గ్రూప్ విద్యా సంస్థల అధినేత మర్రి లక్ష్మణ్‌రెడ్డికి గుండ్ల పోచంపల్లి మున్సిపల్ బీఆర్ఎస్ నాయకులు మారేపల్లి సుధాకర్, యువ నాయకుడు కుండ భానుచందర్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



పాస్ పోర్టు పోయినది

నేను 23-12-2022న ఎర్రగడ్డ నుండి అమీర్‌పేటకు సిటీ బస్సులో ప్రయాణిస్తుండగా పాస్‌పోర్టు పోగొట్టుకున్నాను. ఎవరైనా కనుగొంటే దయచేసి నాకు తెలియజేయండి.
సుజాత 81437 60097


చిన్నారులకు సరైన సమయంలో టీకాలు వేయించాలి

జెడ్పీటీసీ శైలజవిజయానందా రెడ్డి



నవతెలంగాణ-మేడ్చల్

చిన్నారులు సకాలంలో టీకాలు తీసుకుంటే వారి ఎదుగుదలలో ఎలాంటి సమస్యలు ఉండవని మేడ్చల్ మండల జెడ్పీటీసీ శైలజ విజయా నందరెడ్డి అన్నారు. మండలంలోని శ్రీరంగవరం గ్రామ పంచాయతీ పరిధిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం సర్పంచ్ విజయనందరెడ్డి ఆధ్వర్యంలో చిన్నారులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కటిక ప్రకాష్, ఉపసర్పంచ్ జి నర్సింహా, వార్డు సభ్యులు ప్రకాష్ రెడ్డి, యాదయ్య గౌడ్, అమర్నాథ్ గౌడ్, డాక్టర్ శైలజ, ఆస్పత్రి సిబ్బంది,ఆశ వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.



చిన్నారులకు తప్పనిసరిగా టీకాలు వేయించి వ్యాధులబారి నుండి రక్షించాలని కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ అన్నారు. బుధవారం మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో గల దూదిఖాన, పాత ప్రభుత్వ ఆసుపత్రిల వద్ద టీకా కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ 9వ నెల పిల్లలందరికీ తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల సూపర్ వైజర్ మల్లీశ్వరి, ఏఎన్ఎమ్‌లు జయలత, రజిని, సింధు ఆశా వర్కర్లు వసంత, లక్ష్మీ, మమత, లావణ్య, రజిత, రెబ్క తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE M.A.C.T-CUM-XXVII-ADDL CHIEE JUDGE CITY CIVIL COURIS AT SECUNDERABAD
O.P. NO. 78 OF 2018

D. Arun Jyothi V/S P. Prabhakar Reddy & Other

NOTICE

To,
R2.Chandra Shekar Kondapalli, S/o, K. Ramu Naidu.R/o. P.No.116, Hasthinapuram (South) Saroomagar, Hyderabad- 500 035

WHEREAS the Petitioner has filed the above case for compensation under M.V Act and Rules and the same is posted for your appearance and counter on 20.01. 2023.Hence, you are requested to appear before the said Hon'ble Court, at 10.30 AM either in your person or through your Advocate on the said date, otherwise, the matter will be decided in your absence.

//BY ORDER//
M/s P.Srinivas, M.Dhanalakshmi.N.Raju Naik K Sneha, Advocates.
COUNSEL FOR THE PETITIONERS
HNO5-18/1,"SHREE" NIVAS, Sreeram Nagar Colony, Ampuram, Kapra, ECIL, Hyderabad-500 062 Mobile: 9246365011.

IN THE COURT OF THE 111RD SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT SECUNDERABAD
S.OP.No. 37 OF 2021

Between:-
Smt. Vedugani Brunda Devi ..... Petitioner
AND
1.Smt.V. Devi /o Not known to Fetitioner. 5/14-15/1, Laxminagar, HB Colony, Moula Ali, Hyderabad-40.
2.Smt. V. Spandana w/o Dinesh, D/o Late Vedugeni Krishna and Vedugani Drunda Devi,R/o House No.75-111-46-4-18,Bellary Chowrastha, Yamaha Show Roon, eetha Nagar, Kurnool 518 003
3.M/s. The Personnel officer (F&S) T. S. R. T. C, Musheerabad, Near RTC Cross Road, Hyderabad.
.. Respondents

The above and Petitioner herein filed a succession O.P.against the Respondents to receive the service benefits of deceased Late Vedugeni Krishna Employee of R-3 and the same is posted to 9/01/23 of ore the Hon'ble 111rd senior Civil Judge. Therefore Respondent shall appear before the Hon'ble said Court on the stipulated Date 9-01-2023 10:30 AM by person son or through their Counsel without fail or else this Hon'ble Court shall at then exparte and proceed for further order in favour of the Petitioner.

BY THE ORDERS OF THE 111RD SENIOR CIVIL COURT CITY CIVIL COURT SECUNDERABAD
SD/-
Counsel for the Petitioner
K.suresh Saager, Advocate
Cell No.798986205I.

IN THE COURT OF THE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No.3051 OF 2021

BETWEEN :
CANARA BANK, PATHERGATTY BRANCH, HYDERABAD ...PLAINTIFF
AND
M/S.RISING SHOE CO and others ...DEFENDANTS
01.M/S. RISING SHOE CO, Represented by its Partners D.No.22-7-269/1/K, Nizam Bagh, Chatta Bazar, Deewam Devdi Charminar, HYDERABAD-500 002.
02.MOHAMMED NAYEEM,S/o. Mohammed Abban H.No. 19-3-423/1/17, Ajantha Stadium, Jhanuma, HYDERABAD-053.
03.Smt MEHER UNNISA,W/o.Mohammed Nayeem,H.No.19-3-423/1/17, Ajantha Stadium, Jhanuma, HYDERABAD-053.
The Plaintiff above named filed the above suit for recovery of money against the Defendants and the matter now posted to 31.01.2023 for your appearance. If you fail to appear before the Honorable Court on 31.01.2023 at 10.30 A.M. either in person or through Counsel the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
M/s.DISHIT BHATTACHARJEE B.SATISH
ADVOCATES
FLAT No.101 and 102, NIRMAN TOWER EAST MARREDPALLY, SECUNDERABAD - 500 026.

IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE AT: CHEVELLA
O.S. 567 OF 2022

Between:
Penmetsa Srinivasa Varma & anr ....Plaintiffs
AND
The Thasildar, Kukatpally Mandal, Medchal-Malkajgiri District, & anr ....Defendants
To
All concerned

Please take notice that the above OS filed by the Plaintiffs against you, for suit for declaration of legal heirs & stands posted to 24-01-2023 @ 10.30 A.M. for your appearance. If you fail to attend and appear before the Court on above mentioned day and at that time either in person or through an Advocate/Pleader duly instructed, the matter will be heard and decided Exparte

(BY ORDER OF THE COURT)
T.S.V. CHAKRAVARTHY
SAIBABA PAMPANA
ADVOCATES
Flat No 301,MIG II 738, KPHB Colony,KUKATPALLY HYDERABAD-85

IN THE COURT OF THE HON'BLE MACT-CUM-II ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD
M.V.O.P.No. 1849 OF 2019

Between:
P. Ashanna & Others ......Petitioners
AND
Bogiri Vijaya & Others ....Respondents
To
BOGIRI VIJAYA W/o.D.V. Shekar, aged: Major, Occ: Andhra Bank Employee, C/o.Kunja Vignan Kumar R/o.H.No.2-1-67/A/14, Road No.3, Ajay Nagar Colony, Bandlaguda Mandal, Uppal, Medchal District, T.S.(Owner of the Crime vehicle No.AP-07-BK-2772)
- RESPONDENT No.1

Whereas the above named Petitioners filed Petition claiming compensation against the Respondents and the case is posted for appearance of Respondent No.1. Therefore you are hereby directed to appear before the Hon'ble Court on 31-01-2023 at 10.30 a.m., failing which the case will be heard and decided as per law.

// BY ORDER OF THE COURT //
P. NARASIMHA, Advocate
Plot No.68, Road No.6, CMR Colony, Almasguda(V), Balapur(M), RR.Dist. Hyderabad TS Cell# 9100085959

IN THE COURT OF THE HON'BLE IM ADDL. JUNIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT AT MEDCHAL
O.S.No. 794 of 2022

BETWEEN:
Smt.Vani Adluri & anothe ....Plaintiffs
AND
The Tahsildar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District & others ....Defendants

NOTICE

All Concerned (Defendant No.2)

Please take notice that the above named Plaintiffs have filed the above Suit for Declaration of Legal Heirs of the deceased late Ravinder Adluri. The above matter is posted to 30-01-2023 for objections if any. Any person having any objection in issuance of legal heirs' certificate in favour of the Plaintiffs are hereby directed to appear before the Hon'ble Court on the above said date at 10.30 a.m. either in person or through an Advocate. Failing which, the matter will be decided ex-parte.

(BY COURT ORDER)
Sd/-
C.S.N. RAJU
ADVOCATE
COUNSEL FOR THE PLAINTIFFS, 103, NIRVANA APARTMENTS, PAVANI ESTATES COMPLEX, KHAIRATABAD, HYDERABAD. PHONE: 040 23313927.

IN THE COURT OF HON'BLE XXV ADDITIONAL CHIEF CIVIL JUDGE: CITY CIVIL COURTS: AT HYDERABAD
O.S.No. 100 OF 2020

Between:
Mr. Mahaveer Chand Jain ...Plaintiff
AND
Mohammed Abdul Farooq & Another .....Defendant
To
1.Mohammed Abdul Farooq, S/o Mohammed Abdul Kareem,Aged Major, Occ: Business,R/o 22-6-800, Mandi Miralam, Hyderabad.
2.Mohammed Arif, S/o Mohammed Abdul Kareem,Aged Major, Occ: Business, R/o 22-6-800, Mandi Miralam,Hyderabad.

Whereas plaintiff has instituted a suit against you for RECOVERY OF AMOUNT OF RS.25,90,000/- and you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such question on the 31st day of JANUARY, 2023 at 10-30 clock.

Take notice that in default of your appearance on the day before mentioned the suit will be heard and determined in your absence.

By Order of Court
M/S DMA Advocates
DAMODAR MUNDRA,DINESH K GILDA G VENKATESH,SHREYA MUNDRA, DIVYA MUNDRA.
Advocates
102, II Floor, KGN Plaza, Street No.8, Himayatnagar, Hyderabad

IN THE COURT OF THE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No.3051 OF 2021

BETWEEN :
CANARA BANK, PATHERGATTY BRANCH, HYDERABAD ...PLAINTIFF
AND
M/S.RISING SHOE CO and others ...DEFENDANTS
01.M/S. RISING SHOE CO, Represented by its Partners D.No.22-7-269/1/K, Nizam Bagh, Chatta Bazar, Deewam Devdi Charminar, HYDERABAD-500 002.
02.MOHAMMED NAYEEM,S/o. Mohammed Abban H.No. 19-3-423/1/17, Ajantha Stadium, Jhanuma, HYDERABAD-053.
03.Smt MEHER UNNISA,W/o.Mohammed Nayeem,H.No.19-3-423/1/17, Ajantha Stadium, Jhanuma, HYDERABAD-053.
The Plaintiff above named filed the above suit for recovery of money against the Defendants and the matter now posted to 31.01.2023 for your appearance. If you fail to appear before the Honorable Court on 31.01.2023 at 10.30 A.M. either in person or through Counsel the matter will be decided in your absence.

//BY ORDER OF THE COURT//
M/s.DISHIT BHATTACHARJEE B.SATISH
ADVOCATES
FLAT No.101 and 102, NIRMAN TOWER EAST MARREDPALLY, SECUNDERABAD - 500 026.

IN THE COURT OF THE ADDITIONAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT,AT : HAYAT NAGAR
O.S. No. 11 of 2021

Between:
Mr. Syed Aziz Pasha and others ..... Plaintiffs
AND
M/s. Sneha Pragathi Estates Pvt. Ltd., and others ....Defendants
To
Sri Sanjeeva Reddy, S/o. Sanjeeva Reddy, 49 years, Occ: Business,R/o. F.No. 401, Prashanthi Kuteer, Near Andhra Bank Main Road,Srinagar Colony, Hyderabad.

Please take notice that the above Plaintiffs that filed O.S.No. 11 of 2021 on the file of Addl. Junior Civil Judge, RR District at Hayath Nagar for declaration and mandatory injunction in which you are arrayed as Defendant No.3. The above Suit stands posted to 25-01-2023 for your appearance. If you fail to attend the Court on the said date either personally or through your Advocate, the same will be decided by setting you éxparte.

//BY THE ORDER OF THE HON'BLE COURT //
Mrs. A. ANASUYA, B.Sc., B.L., Advocate,
202, Sai Sudha Residency H.No. 1-1-336/39/A/3, Vivek Nagar, Chikkadpally, Hyderabad -500 020
Mobile No. 9246106664

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE - CUM- VIII METROPOLITAN MAGISTRATE; MEDCHAL - MALKAJGIRI DIST. AT : MEDCHAL
O.S.No. 186 of 2021

Between:
Sri Padala Ramana Rao ....Petitioners/Plaintiffs
AND
Sri Kolan Veerender Reddy and others ...Respondents/Defendants

SUMMONS

To,
Sri. Chakali Venkateshwarulu, S/o. Chakali Kullaiswamy,Aged about : 39 years, Occ: Business,R/o. Plot No. 157, Janapriya West City,Opp. JPN Nagar, Miyapur,Hyderabad, Telangana State - 500 049 (DEFFENDANT NO.3)

Please take notice that the Plaintiff has filed the above suit for Specific Performance of the Agreement of Sale, Dated : 26.02.2018. The above matter is posted to 06.02.2023 for your appearance and written statement if any. Therefore you are requested to appear on 06.02.2023 at 10.30 A.M. before the above said court in person or by an Advocate duly instructed. If you fail to appear before the above said court the matter will be heard and determined in accordance with law.

(BY ORDER OF THE COURT)
M/s. B. Aravind Reddy
Counsel for Plaintiff
HIG-2, Phase-II, Block-3, Flat-8, Near Water Tank, Baghlingampally,Hyderabad-500044.
Mobile:, 9618836353

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE - CUM- VIII METROPOLITAN MAGISTRATE; MEDCHAL - MALKAJGIRI DIST. AT : MEDCHAL
O.S.No. 186 of 2021

Between:
Sri Padala Ramana Rao ...Petitioners/Plaintiffs
AND
Sri Kolan Veerender Reddy and others ...Respondents/Defendants

SUMMONS

To,
Sri. Chakali Venkateshwarulu, S/o. Chakali Kullaiswamy,Aged about : 39 years, Occ: Business,R/o. Plot No. 157, Janapriya West City,Opp. JPN Nagar, Miyapur,Hyderabad, Telangana State - 500 049 (DEFFENDANT NO.3)

Please take notice that the Plaintiff has filed the above suit for Specific Performance of the Agreement of Sale, Dated : 26.02.2018. The above matter is posted to 06.02.2023 for your appearance and written statement if any. Therefore you are requested to appear on 06.02.2023 at 10.30 A.M. before the above said court in person or by an Advocate duly instructed. If you fail to appear before the above said court the matter will be heard and determined in accordance with law.

(BY ORDER OF THE COURT)
M/s. B. Aravind Reddy
Counsel for Plaintiff
HIG-2, Phase-II, Block-3, Flat-8, Near Water Tank, Baghlingampally,Hyderabad-500044.
Mobile:, 9618836353

IN THE COURT OF HONBLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT MEDCHAL
O.S. NO. 651 OF 2022

Between
Smt Samanthula Lakshmi & 5 Others ....Plaintiffs
And
All Concerned & 2 Others ....Defendants
To
All Concerned

NOTICE

Take Notice that the above said Plaintiffs have filed the above suit for Declaration to declare themselves as the Legal Heirs and successors of Late Sri Samanthula Lakshmana Rao being the absolute owners and possessors of the Suit Schedule Property. Therefore as per orders of the Hon'ble court this notice is published to all the concerned and the above case stands posted to 01.02.2023 for objections, if any If any person or persons having any objections or claims in the above matter they may appear on 01.02.2023 at 10.30 am either in person or through an advocate before the Hon'ble court, failing which the matter will be decided on merits

SUIT SCHEDULE PROPERTY

All that open Plot bearing Plot No. 116,admeasuring 138 Square Yards equivalent to 115Sq Mtrs, in survey No 538/A situated at Gowdavelly Village and Gram Panchayat,Medchal Mandal and Municipality Medchal-Malkajgiri District (Erstwhile Ranga Reddy District), and bounded as follows.
North:Plot No 113.South:Survey No.537. East:Plot No. 115.West:20' Wide Road

// BY ORDER OF THE HON"BLE COURT //
Y.SUDHAKAR RAO
ADVOCATE
Counsel For Plaintiffs
Off: H.No.1-4-28, Street No.7, Habsiguda, Hyderabad-500007.
Ph. 9347258219, 9182903272
Email: yeligala_sac@yahoo.com

ఎయిర్ అంబులెన్స్‌లో ముంబయికి పంత్

• మోకాలి గాయాలకు తక్షణ శస్త్రచికిత్స





మాక్స్ హాస్పిటల్ నుంచి ఎయిర్ అంబులెన్స్‌కు రిషబ్ పంత్, పక్కన అతడి కుటుంబ సభ్యులు

ముంబయి : భారత క్రికెటర్ రిషబ్ పంత్‌ను ఎయిర్ అంబులెన్స్‌లో డెహ్రాడూన్ నుంచి ముంబయికి తీసుకొచ్చారు. డిసెంబర్ 30న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రిషబ్ పంత్ బుధవారం వరకు డెహ్రాడూన్‌లోని మాక్స్ హాస్పిటల్‌లో చికిత్స అందించారు. తల, వెన్నెముక ఎంఆర్ఐ స్కానింగ్‌లు సాధారణంగా రావటంతో మాక్స్ హాస్పిటల్‌లోనే పంత్‌కు చికిత్స కొనసాగించారు. కానీ రిషబ్ పంత్ మోకాలి గాయాలకు (లిగమెంట్ టియర్) తక్షణ శస్త్రచికిత్స అవసరమని వైద్య బృందం భావించింది. వైద్యుల సూచనల మేరకు రిషబ్ పంత్ విమాన అంబులెన్స్‌లో ముంబయికి చేర్చారు. ముంబయిలోని కోకిలాబెన్ ధీరూబాయ్ అంబాని హాస్పిటల్ అండ్ మెడికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో రిషబ్ పంత్‌కు శస్త్రచికిత్స చేయనున్నారు. గతంలో సచిన్ టెండూల్కర్, యువరాజ్ సింగ్, రవీంద్ర జడేజా, జస్‌ప్రీత్ బుమ్రా సహా ఒలింపిక్ అథ్లెట్లకు వైద్య చికిత్స అందించిన డాక్టర్. దిన్షా పర్దివాలా పర్యవేక్షణలో పంత్‌కు సర్జరీ చేయనున్నారు.

బీసీసీఐ కీలక నిర్ణయం : డెహ్రాడూన్‌లోని మాక్స్ హాస్పిటల్ వైద్యులతో కలిసి బీసీసీఐ వైద్యుల ప్యానల్ పంత్‌కు చికిత్స అందించింది. రిషబ్ పంత్ మోకాలి గాయాలకు ఇప్పటికీ ఎంఆర్ఐ స్కానింగ్ తీయాల్సి ఉంది. పలుమార్లు రిషబ్ పంత్‌ను పరిశీలించిన వైద్య బృందం అతడి మోకాలి గాయాలకు తక్షణ చికిత్స అవసరమని భావించారు. ఈ విషయాన్ని బీసీసీఐ వైద్య బృందం బీసీసీఐ ఆఫీస్ బేరర్లకు తెలియజేసింది. దీంతో బీసీసీఐ సొంత ఖర్చుతో రిషబ్ పంత్ కోసం విమాన అంబులెన్స్‌ను సిద్ధం చేసింది. రిషబ్ పంత్ వైద్య చికిత్సకు అయ్యే ఖర్చులు వైద్య బీమా కిందకు రానుండగా.. ఎయిర్ అంబులెన్స్ ఖర్చు బీసీసీఐ భరించనుంది. యువ క్రికెటర్ కోసం బీసీసీఐ తీసుకున్న నిర్ణయాన్ని మాజీ క్రికెటర్లు, అభిమానులు స్వాగతించారు.

ఇక బోర్డు పర్యవేక్షణ : రిషబ్ పంత్‌ను ఎయిర్ అంబులెన్స్‌లో ముంబయికి తీసుకొచ్చిన బీసీసీఐ.. ఇక నుంచి అతడి వైద్య చికిత్స, రిహాబిలిటేషన్ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించనుంది. ముంబయిలోని కోకిలాబెన్ అంబానీ ఆసుపత్రిలో శస్త్రచికిత్స అనంతరం రిహాబిలిటేషన్ బాధ్యతను సైతం బోర్డు తీసుకోనుంది. 'రిషబ్ పంత్ లిగమెంట్ టియర్ గాయాలకు శస్త్రచికిత్స అవసరం. పంత్ రికవరీ, రిహాబిలిటేషన్ ప్రక్రియను బీసీసీఐ వైద్య బృందం పర్యవేక్షిస్తుంది. రిషబ్ పంత్ కోలుకునేందుకు అవసరమైన వైద్యం అందించేందుకు బోర్డు అన్ని ప్రయత్నాలు చేస్తుంది. ఈ సమయంలో రిషబ్ పంత్‌కు అన్ని విధాలుగా బోర్డు అండగా నిలుస్తుంది' అని బీసీసీఐ ఓ ప్రకటనలో తెలిపింది.

రిషబ్ పంత్ మళ్లీ మైదానంలోకి అడుగుపెట్టే సమయంపై వైద్యులు కచ్చితంగా ఏమీ చెప్పటం లేదు. తీవ్ర ప్రమాదంలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్న రిషబ్ పంత్ కనీసం 3-6 నెలలు క్రికెట్‌కు దూరమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. పంత్ మోకాలి గాయలకు సర్జరీల అనంతరం పూర్తి సమాచారం వెల్లడించే అవకాశం ఉంది. ఈ ఏడాది భారత్ మూడు ప్రధాన ఈవెంట్లకు సిద్ధమవుతోంది. అక్టోబర్-నవంబర్‌లో వన్డే వరల్డ్‌కప్ ఉండగా, జూన్‌లో ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఆడాల్సి ఉంది. మార్చిలో ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ టెస్టు సిరీస్, ఆ వెంటనే ఐపీఎల్ 2023 సీజన్. ఆసీస్‌తో టెస్టులు, ఐపీఎల్‌కు రిషబ్ పంత్ అందుబాటులో ఉండేది, లేనిది మరో వారం రోజుల్లో తేలనుంది.

సిరీస్ పట్టేస్తారా?

• శ్రీలంకతో రెండో టీ20 నేడు • రాత్రి 7 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో

కొత్త ఏడాదిని విజయంతో ఆరంభించిన టీమ్ ఇండియా.. స్వదేశీ సీజన్‌ను సిరీస్ విజయంతో మొదలెట్టేందుకు సిద్ధమవుతోంది. ఉత్కంఠగా సాగిన వాంఖడె టీ20లో భారత్ 2 పరుగుల తేడాతో గెలుపొందినా.. లంకేయులు చివరి బంతి వరకు పోటీనిచ్చారు. నేడు శ్రీలంకపై తిరుగులేని విజయంతో సిరీస్ కైవసం చేసుకోవాలని యువ భారత్ ఉవ్విళ్లూరుతోంది. భారత్, శ్రీలంక రెండో టీ20 పోరు నేడు.

నవతెలంగాణ-పుణె



యువ జట్టు పొట్టి సిరీస్‌పై కన్నేసింది. ముంబయిలో అంచనాలను అందుకునే ప్రదర్శన చేయకపోయినా.. నాణ్యమైన శ్రీలంక జట్టుపై మెరుగ్గానే రాణించింది. ఫలితంపై ఆలోచన లేకుండా, ఒత్తిడి సమయాల్లో రాటుదేలే అనుభవానికే జట్టు మేనేజ్‌మెంట్ ప్రాధాన్యత ఇస్తోంది. వాంఖడె మ్యాచ్‌లో చివరి ఓవర్ అక్షర్ పటేల్‌కు ఇవ్వటంతో పాండ్య ఈ విషయాన్ని చాటాడు. నేడు పుణెలో శ్రీలంకపై సాధికారిక విజయంతో సిరీస్‌ను సొంతం చేసుకోవాలని పాండ్యసేన భావిస్తోంది. చివరి వరకు పోరాడినా పరాజయం పాలైన శ్రీలంక నేడు సిరీస్ సమమే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. పుణెలో మరో టీ20 థ్రిల్లర్ ఖాయం!.

బ్యాటింగ్‌పైనే ఫోకస్ : యువ జట్టు బ్యాటింగ్ లైనప్ సైతం సీనియర్ల తరహాలోనే తేలిపోయింది!. టాప్ ఆర్డర్‌లో ఎదురుదాడి మంత్ర ఫలించలేదు. వరుస వికెట్లు మిడిల్ ఆర్డర్‌పై ఎనలేని ఒత్తిడికి కారణమైంది. లోయర్ ఆర్డర్‌లో దీపక్, అక్షర్ రాణించటంతో భారత్ మంచి స్కోరు సాధించింది. తొలి ఓవర్లో తుఫాన్ రేపిన ఇషాన్ తర్వాత నెమ్మదించాడు. గిల్ సైతం అరంగేట్రంలో నిరాశపరిచాడు. రుతురాజ్ గైక్వాడ్ బెంచ్‌పై అవకాశం కోసం చూస్తున్నాడు. స్వల్ప స్కోర్లతో గిల్ తుది జట్టులో నిలువలేదు. నేడు ఇషాన్ తోడుగా గిల్ ధనాధన్‌కు చూడనున్నాడు. స్టార్ బ్యాటర్ సూర్య వాంఖడెలో నిరాశపరిచినా.. పుణెలో అతడు ప్రతాపం చూపితే భారీ స్కోరు ఖాయం. సంజు శాంసన్ నిలకడగా సులువుగా వికెట్ పారేసుకుంటున్నాడు. హార్దిక్ పాండ్య, శాంసన్, దీపక్ హుడాలు మెరిస్తే భారత బ్యాటింగ్ కష్టాలు తీరినట్టే. ఇక బౌలింగ్ విభాగంలో భారత్ డెత్ ఓవర్ల సమస్యను అధిగమించలేదు. ఏకపక్షమనుకున్న మ్యాచ్‌లో 19వ ఓవర్లో హర్షల్ ధారాళంగా పరుగులు ఇచ్చాడు. దీంతో మ్యాచ్ ఉత్కంఠకు దారితీసింది. డెత్ ఓవర్లలో ఈ బలహీనతను అధిగమించాలి. అర్షదీప్ సింగ్‌ను తుది జట్టులోకి తీసుకునే అవకాశం లేకపోలేదు. లెగ్ స్పిన్నర్ చాహల్ సైతం వాషింగ్టన్ సుందర్ బెర్త్ కోల్పోయే పరిస్థితి నెలకొంది.

పుంజుకోవాలని..! : సిరీస్‌ను సమం చేయాలనే సంకల్పంతో శ్రీలంక బరిలోకి దిగుతోంది. టాప్ ఆర్డర్‌లో బ్యాటర్లు విఫలమైనా మిడిల్, లోయర్ ఆర్డర్ మెరుపులతో శ్రీలంక చివరి బంతి వరకు పోరాడింది. బంతితో భారత్‌పై గొప్ప ప్రదర్శన చేసిన లంకేయులు.. బ్యాట్‌తో ఆ స్థాయిలో మెరవలేదు. నిశాంక, అసలంక, భానుక, ధనంజయ డిసిల్వ నుంచి జట్టు భారీ ఇన్నింగ్స్‌లు ఆశిస్తోంది. వానిందు హసరంగ మరోసారి బంతితో, బ్యాట్‌తో ఆ జట్టుకు కీలకం కానున్నాడు. స్పిన్‌కు సహకరించే పుణె పిచ్‌పై హసరంగ, మహీశ్‌లు భారత్‌కు సవాల్ విసరనున్నారు.

పిచ్, వాతావరణం : పుణె పిచ్ నల్లమట్టితో తయారు చేశారు. సహజ సిద్ధంగా బ్యాటింగ్‌కు, నాణ్యమైన స్పిన్‌కు అనుకూలం. భారత్ ఇక్కడ మూడు టీ20లు ఆడింది. ఐపీఎల్ మ్యాచుల ఫలితాలనూ పరిశీలిస్తే, తొలుత బౌలింగ్ చేసిన జట్టుకు విజయావకాశాలు అధికంగా ఉన్నాయి. మ్యాచ్ రోజు వాతావరణ ఉక్కపోతగా ఉండనుంది. ఎటువంటి వర్షం సూచనలు లేవు.

తుది జట్లు (అంచనా) :

భారత్ : కిషన్ (వికెట్ కీపర్), గిల్, సూర్య, సంజు శాంసన్, హార్దిక్ పాండ్య (కెప్టెన్), దీపక్ హుడా, అక్షర్ పటేల్, హర్షల్ పటేల్, శివం మావి, ఉమ్రాన్ మాలిక్, యుజ్వేంద్ర చాహల్/వాషింగ్టన్ సుందర్.

శ్రీలంక : నిశాంక, మెండిస్ (వికెట్ కీపర్), డిసిల్వ, అసలంక, రాజపక్స, శనక, హసరంగ, కరుణరత్నె, మహీశ్, రజిత, మధుశంక.

ఫార్ములా ఈ జోరు షురూ

• మొదలైన టికెట్ల అమ్మకాలు • ఫిబ్రవరి 11న ప్రధాన రేసు

నవతెలంగాణ-హైదరాబాద్



ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హైదరాబాద్ గ్రాండ్ ప్రీ (ఫార్ములా ఈ) రేసు దిశగా తొలి అడుగు పడింది. ఫార్ములా ఈ ప్రపంచ చాంపియన్‌షిప్‌లో భాగంగా మొత్తం 17 రౌండ్ల రేసులు నిర్వహిస్తారు. ఈ ఏడాది చాంపియన్‌షిప్‌లో నాల్గో రేసుకు తొలిసారి హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వనుంది. 2013 తర్వాత తొలిసారి భారత్ అంతర్జాతీయ రేసింగ్ (ఫార్ములా) ఈవెంట్‌కు వేదిక కానుండగా.. 2026 వరకు ఫార్ములా ఈ రేసు ఆతిథ్య హక్కులు హైదరాబాద్ సొంతం చేసుకుంది. ఫిబ్రవరి 11న హైదరాబాద్ గ్రాండ్ ప్రీ రేసు జరుగనుండగా.. ఫిబ్రవరి 10న 11 జట్ల నుంచి 22 మంది డ్రైవర్లు ఫుల్ స్పీడ్‌తో ప్రాక్టీస్ చేయనున్నారు. ఈ సందర్భంగా ఫార్ములా ఈ రేసు ఈవెంట్లను టికెట్లను నిర్వాహకులు బుధవారం నుంచి అందుబాటులోకి తీసుకొచ్చారు.

నాలుగు విభాగాల్లో.. : ఫార్ములా ఈ రేసు టికెట్లను నాలుగు విభాగాల్లో అందుబాటులో ఉంచారు. రూ.1000, రూ.3500, రూ.6000, రూ.10000 ధరకు నాలుగు విభాగాల్లో టికెట్లను అమ్మకానికి ఉంచారు. గతంలో ఆస్ట్రేలియాతో భారత్ టీ20 మ్యాచ్ సందర్భంగా ఆఫ్‌లైన్ టికెట్ల కౌంటర్ల వద్ద తొక్కిసలాటను దృష్టిలో ఉంచుకుని 22,500 టికెట్లను ఆన్‌లైన్‌లోనే ఉంచినట్టు పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ వెల్లడించారు. బుక్‌మైషో యాప్ నుంచి తొలి టికెట్‌ను అరవింద్ కుమార్ కొనుగోలు చేశారు.

ట్రాక్‌కు గ్రీన్ సిగ్నల్ : హుస్సేన్ సాగర తీరంలో 2.8 కిలోమీటర్ల రేసింగ్ ట్రాక్‌కు అంతర్జాతీయ ఆటోమొబైల్ సమాఖ్య ఆమోదం లభించింది. ఇండియన్ రేసింగ్ లీగ్ ఫైనల్స్ సందర్భంగా ఎఫ్ఐఏ ప్రతినిధి రెండు రోజుల పర్యటనకు హైదరాబాద్‌కు వచ్చారు. ట్రాక్‌పై సంతృప్తి వ్యక్తం చేసినా, పలు మార్పులను సైతం సూచించారు. ఈ మేరకు ఇప్పటికే రేసింగ్ ట్రాక్‌లో మార్పులు చేస్తున్నారు. ప్రపంచ శ్రేణి లెవల్-2 ట్రాక్ సర్టిఫికెట్ ఆశిస్తోన్న హైదరాబాద్..ఐఆర్ఎల్ అనుభవాలను గమనంలో ఉంచుకుని ఫార్ములా ఈ రేసును లోపరహితంగా నిర్వహించేందుకు పక్కా ప్రణాళికలు రచిస్తోంది. ఫిబ్రవరి 10, 11న జరిగే హైదరాబాద్ గ్రాండ్ ప్రీ కోసం గంటలకు 335 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో దూసుకెళ్లే జనరేషన్ 3 ఎలక్ట్రిక్ కార్లను ప్రత్యేకంగా తయారు చేశారు. ఆటోమోటివ్ దిగ్గజాలు మెక్‌లారెన్, మసరెటి, పోర్షే, జాగ్వార్, నిసాన్ కార్లతో దేశీయ మహీంద్రా కార్లు పోటీపడనున్నాయి. ఫిబ్రవరి 10న మధ్యాహ్నం 12 నుంచి 4.30 వరకు ప్రాక్టీస్ సెషన్, మళ్లీ ఫిబ్రవరి 11 ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4 వరకు ప్రాక్టీస్ సెషన్ ఉండనుంది. ఫిబ్రవరి 11 సాయంత్రం 4.30 గంటలకు ప్రధాన రేసు నిర్వహిస్తారు. ప్రాక్టీస్ సెషన్లను వీక్షించేందుకు టికెట్లు లేకుండానే అభిమానులను అనుమతించనున్నారు.

ఈ మొబిలిటి షో : హైదరాబాద్ ఫార్ములా ఈ రేసుకు తెలంగాణ ప్రభుత్వం సైతం ఓ భాగస్వామి. అంతర్జాతీయ ఫార్ములా ఈ రేసుకు ముందు ఈ మొబిలిటి ఈవెంట్‌ను నిర్వహించనుంది. ఫిబ్రవరి 6 నుంచి హైదరాబాద్‌లో స్థిరత్వం, ఈ మొబిలిటి షో ఆరంభం కానుంది. పర్యావరణ అనుకూల, కాలుష్య రహిత ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ఈ ఈవెంట్ ద్వారా ప్రోత్సహించనున్నారు.



ఆంధ్ర పైచేయి!

• హైదరాబాద్‌తో రంజీ మ్యాచ్

విజయనగరం : హైదరాబాద్ బౌలర్ల నిలకడలేని ప్రదర్శన కొనసాగుతుంది. తొలి ఇన్నింగ్స్‌లో గొప్పగా రాణించిన పేసర్లు.. రెండో ఇన్నింగ్స్‌లో ప్రభావం చూపలేకపోయారు. తొలి ఇన్నింగ్స్‌లో 135 పరుగులకు కుప్పకూలిన ఆంధ్ర.. రెండో ఇన్నింగ్స్‌లో 230/3తో మెరుగైన స్థితిలో నిలిచింది. ఓపెనర్ జ్ఞానేశ్వర్ (72, 96 బంతుల్లో 15 ఫోర్లు), కెఎస్ భరత్ (70 నాటౌట్, 52 బంతుల్లో 12 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్థ సెంచరీలు కొట్టారు. కెప్టెన్ హనుమ విహారి (33), రికీ భుయ్ (43 నాటౌట్) రాణించారు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆంధ్ర 168 పరుగుల ముందంజలో కొనసాగుతుంది. హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో 197 పరుగులకే కుప్పకూలింది. శశాంక్ (47), తన్మయ్ (35), అలంకృత్ (29) చెప్పుకోదగిన పరుగులు చేశారు.

డిఫరెంట్ కాన్సెప్ట్‌తో పాప్ కార్న్ : నాగ్



మురళిగంధం, భోగేంద్రగుప్తా, నాగార్జున, చలపతిరాజు, అవికాగోర్, సాయి రోనక్

అవికా గోర్, సాయి రోనక్ జంటగా నటిస్తున్న చిత్రం 'పాప్ కార్న్'. ఎం.ఎస్.చలపతి రాజు సమర్పణలో ఆచార్య క్రియేషన్స్, అవికా స్క్రీన్ క్రియేషన్స్ బ్యానర్స్‌పై భోగేంద్ర గుప్తా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మురళి గంధం దర్శకత్వం వహిస్తున్నారు. ఫిబ్రవరి 10న సినిమాను గ్రాండ్ రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.

బుధవారం ఈ చిత్ర ట్రైలర్ లీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అక్కినేని నాగార్జున విచ్చేసి, ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'నిర్మాతలకు ఈ సినిమా పెద్ద హిట్ కావాలి. లిఫ్ట్‌లో సాంగ్ కొరియోగ్రఫీ చేసిన అజయ్‌కి అభినందనలు. డైరెక్టర్ మురళి టెన్షన్ పడనక్కర్లేదు. సినిమా డిఫరెంట్‌గా ఉంది. అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉంది. అవికా గోర్ హీరోయిన్‌గానే కాదు, నిర్మాత కూడా అయ్యింది. ఈ పాప్ కార్న్ సినిమాను పెద్ద హిట్ చేస్తారనే నమ్మకం ఉంది' అని అన్నారు.

'ఈ సినిమాకు డైరెక్టర్ ఎంత ముఖ్యమో.. అవికాగోర్ కూడా అంతే ముఖ్యం. సినిమా చివరి 45 నిమిషాలైతే అందరికీ బాగా కనెక్ట్ అవుతుంది. పెద్దవాళ్లందరూ మళ్లీ వెనక్కి వెళతారు. చిన్నవాళ్లైతే ఎంజాయ్ చేస్తారు. ప్యూర్ లవ్ స్టోరి. అందుకే వాలెంటైన్స్ డే కంటే ముందే రిలీజ్ చేస్తున్నాం' అని చిత్ర సమర్పకుడు ఎం.ఎస్.చలపతి రాజు చెప్పారు.

చిత్ర నిర్మాత భోగేంద్ర గుప్తా మాట్లాడుతూ, 'నాగార్జున మా 'పాప్ కార్న్' సినిమా ట్రైలర్‌ను విడుదల చేయటం నిజంగానే కిక్ ఇచ్చింది. ఫిబ్రవరి 10న సినిమాను విడుదల చేయాలని అనుకుంటున్నాం' అని అన్నారు.

'డైరెక్టర్‌గా ఇది నా తొలి చిత్రం. అవికా గోర్, సాయి రోనక్, నిర్మాతలకు సపోర్ట్ చేస్తున్న వారందరికీ థ్యాంక్స్' అని చిత్ర దర్శకుడు మురళి గంధం తెలిపారు. నిర్మాత, హీరోయిన్ అవికా గోర్ మాట్లాడుతూ, 'నేను ఈ సినిమాకు నిర్మాతగా చేయటం రిస్క్ అని అన్నారు. రిస్క్ అయినా ఈ సినిమా చేసినందుకు గర్వంగా ఫీల్ అవుతున్నాను. నా జర్నీలో నేను చేసిన ప్రతి విషయాన్ని ఆడియెన్స్ చక్కగా రిసీవ్ చేసుకుని ఎంకరేజ్ చేశారు' అని తెలిపారు.

'సినిమా స్టార్ట్ అయిన 10 నిమిషాల లోపే ఆడియెన్స్ పాప్ కార్న్ ప్రపంచంలోకి వచ్చేస్తారు. లిఫ్ట్‌లో నడిచే కథ కదా.. బోర్ అయిపోతామేమో అని అనుకున్నాను. కానీ మురళి కథను నెరేట్ చేయటం స్టార్ట్ చేయగానే ఎక్కడా బోర్ ఫీల్ కాలేదు. ఈ సినిమా క్లైమాక్స్‌ని ప్రేక్షకులు సీట్ ఎడ్జ్‌లో కూర్చొని చూస్తారు. చేసిన నాకే సినిమా చూస్తే గూజ్‌బమ్స్ వచ్చాయి' అని హీరో సాయి రోనక్ అన్నారు.

ఏ జర్నీ టు కాశీ రిలీజ్‌కి రెడీ



'ఏ జర్నీ టు కాశీ' చిత్ర యూనిట్

వారణాసి క్రియేషన్స్ పతాకంపై చైతన్య రావు, అలెగ్జాండర్ సాల్నికోవ్ , ప్రియా పాల్వాయి, కేటలిన్ గౌడ ముఖ్య తారాగణంతో ముని కృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఏ జర్నీ టు కాశీ'. కె పి లోకనాథ్, దొరడ్ల బాలాజీ, శ్రీధర్ వారణాసి సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం ఈనెల 6న విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను జరిపారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన దర్శకుడు శేఖర్ సూరి మాట్లాడుతూ, "ఏ జర్నీ టు కాశీ' అనే టైటిల్ చాలా బాగుంది. కాశీతో నాకు మంచి అనుబంధం ఉంది. కాశీలో 60 రోజులు ఉన్నాను. ఈ సినిమా ట్రైలర్ చూసాను. చాలా బాగుంది, దర్శకుడి ఉద్దేశం అద్భుతంగా ఉంది. నేటి కాలంలో మన సనాతన ధర్మాన్ని మనం కాపాడుకోవాలి. 'శుద్ధోసి బుద్ధోసి' పాట చాలా అద్భుతంగా ఉంది. ఇలాంటి మంచి కథ తీసిన దర్శక,నిర్మాతలకి నా కృతజ్ఞతలు' అని తెలిపారు.'మా చిత్రం ఈనెల 6న విడుదల అవుతుంది. మంచి చిత్రంతో మీ ముందుకు వస్తున్నాం. అందరు చూసి, మా చిత్రాన్ని హిట్ చేయండి' అని నిర్మాతల్లో ఒకరైన దొరడ్ల బాలాజీ చెప్పారు.

'శుద్ధోసి బుద్ధోసి' పాట పడిన సింగర్ గోమతి అయ్యర్ మాట్లాడుతూ, 'ఈ పాట పాడటానికి నాకు అవకాశం ఇచ్చిన సంగీత దర్శకుడు ఫణి కళ్యాణ్‌కి, చిత్ర యూనిట్ సభ్యులకి నా కృతజ్ఞతలు. ఈ చిత్రం మంచి హిట్ అవాలి' అని అన్నారు.

'ఈ చిత్రంలో ఒక తెలుగు పాట, ఒక సంస్కృత పాట, ఒక ఇంగ్లీష్ పాట చేశాను. ఇలాంటి మంచి చిత్రంలో పని చేయటానికి గొప్పగా ఫీల్ అవుతున్నాను' అని సంగీత దర్శకుడు ఫణి కళ్యాణ్ చెప్పారు.

దర్శకుడు ముని కృష్ణ మాట్లాడుతూ, 'ఈ చిత్రం కాశీ యాత్రకు సంబంధించిన కథ. కాశీ బ్యాక్‌డ్రాప్‌లో ఒక కుటుంబ కథ ఇది. ఈ చిత్రం చాలా ఎంటర్టైన్మెంట్‌గా, ఎమోషనల్ ఫామిలీ డ్రామా కథగా ఉంటుంది. ఈనెల 6న తెలంగాణ, ఆంధ్రలో మంచి మంచి థియేటర్స్‌లో విడుదల అవుతుంది. అందరు చూసి ఆదరిస్తారు అని ఆశిస్తున్నాను' అని అన్నారు.

నవచిత్రం

అంచనాలు పెంచిన ట్రైలర్



విజయ్, రష్మిక మందన్నా

విజయ్, దర్శకుడు వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ అంచనాల చిత్రం 'వారసుడు'. తెలుగు, తమిళంలో సంక్రాంతి కానుకగా ఈనెల 12న గ్రాండ్ రిలీజ్ అవుతుంది. విజయ్ సరసన రష్మిక మందన్న కథానాయిక నటిస్తోన్న ఈ చిత్రాన్ని శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్, పివిపి సినిమా పతాకాలపై ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, శిరీష్, పరమ్ వి పొట్లూరి, పెరల్ వి పొట్లూరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.

'ఈ సినిమా కోసం విడుదలైన ప్రతి ప్రమోషనల్ మెటీరియల్‌కు ట్రిమెండస్ రెస్పాన్స్ వచ్చింది. 'వారసుడు' ఆల్బమ్ చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ని తాజాగా మేకర్స్ విడుదల చేశారు. 'ఇల్లు అనేది ఇటుక ఇసుకేరా.. వదిలేసి వెళ్లిపోవచ్చు. కుటుంబం అలా కాదు కదా' అని జయసుధ వాయిస్ ఓవర్‌తో మొదలైన ట్రైలర్ .. ఆద్యంతం ఒక రోలర్ కోస్టర్ రైడ్ అనుభూతిని ఇచ్చింది. ఫ్యామిలీ డ్రామా, యాక్షన్, ఎమోషన్స్, ఎంటర్‌టైన్‌మెంట్ ఇలా అన్నీ ఎలిమెంట్స్‌తో పండక్కి విందు భోజనం లాంటి సినిమా 'వారసుడు' అనే నమ్మకాన్ని ఇచ్చింది ట్రైలర్. విజయ్ ఎంట్రీ అభిమానులకు గూస్ బంప్స్ తెప్పించింది. తలైవ, రంజితమే పాటలలో విజయ్ చేసిన డ్యాన్స్ మూమెంట్స్ అవుట్ స్టాండింగ్‌గా ఉన్నాయి. విజయ్ యాక్షన్, డైలాగ్స్, ఎమోషన్స్ ఎక్స్‌ట్రార్డినరీగా ఉన్నాయి. విజయ్- రష్మికల కెమిస్ట్రీ చూడముచ్చటగా ఉంది. విజయ్‌కి తండ్రిగా శరత్ కుమార్, తల్లిగా జయసుధ, బ్రదర్స్‌గా శ్రీకాంత్, కిక్ శ్యామ్ కీలక పాత్రల్లో కనిపించారు. ట్రైలర్‌లో శరత్ కుమార్, జయసుధ, శ్రీకాంత్, శ్యామ్ పాత్రలు ఆసక్తికరంగా ఉన్నాయి. ప్రకాష్ రాజ్ పాత్ర రూపంలో విజయ్ కుటుంబానికి ఒక పెద్ద సవాల్ ఎదురౌతుంది. ఆ సవాల్‌ని ఎదుర్కొని కుటుంబాన్ని ఎలా కాపాడుకుంటాడనేది చాలా క్యూరియాసిటీగా చూపించారు'అని చిత్ర బృందం తెలిపింది.

రెండూ మ్యూజికల్ ట్రీట్ ఇచ్చే సినిమాలే



రామజోగయ్య శాస్త్రి

ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా బాలకృష్ణ -గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో 'వీరసింహారెడ్డి', చిరంజీవి- బాబీ కొల్లి కాంబినేషన్‌లో 'వాల్తేరు వీరయ్య' చిత్రాలను నిర్మిస్తున్నారు. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'వీరసింహారెడ్డి' ఈనెల 12న, ఈనెల 13న 'వాల్తేరు వీరయ్య' ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఇప్పటికే విడుదలైన 'వీరసింహారెడ్డి' చిత్రంలోని 'జై బాలయ్య, సుగుణ సుందరి, మా బావ మనోభావాలు..', 'వాల్తేరు వీరయ్య' చిత్రంలోని 'బాస్ పార్టీ, నువ్వు శ్రీదేవి నేను చిరంజీవి, వాల్తేరు వీరయ్య టైటిల్ ట్రాక్, పూనకాలు లోడింగ్' పాటలు బ్లాక్ బస్టర్ హిట్స్ గా నిలిచాయి. 'వీరసింహారెడ్డి'లో అన్ని పాటలకు (సింగిల్ కార్డ్), 'వాల్తేరు వీరయ్య'లోని 'నీకేమో అందమెక్కువ.. నాకేమో తొందరెక్కువ' పాటకు సాహిత్యం అందించారు సినీ గేయ రచయిత రామజోగయ్య శాస్త్రి.

ఈ సందర్భంగా విలేఖరులతో ఈ రెండు చిత్రాల విశేషాలను షేర్ చేసుకున్నారు. 'నీకేమో అందమెక్కువ.. నాకేమో తొందరెక్కువ'..ఈ లిరిక్స్‌లో సౌండింగ్ సరదా అనిపించింది. దేవిశ్రీ ప్రసాద్‌తో చెప్పాను. దాని చుట్టూ ఒక కాన్సెప్ట్ అనుకొని ఒక ట్యూన్ ఇచ్చారు. పాట చాలా అద్భుతంగా వచ్చింది. సంక్రాంతి సినిమాలన్నిటికీ లిరిక్స్ రాయటం హ్యాపీగా ఉంది. 'వీరసింహారెడ్డి', 'వాల్తేరు వీరయ్య'లో అన్ని పాటలు నెక్స్ట్ లెవల్‌లో ఉంటాయి. ఏ పాటకు ఆ పాటే ప్రత్యేకంగా ఉంటుంది. 'క్రాక్' తర్వాత గోపీచంద్‌తో మళ్ళీ కలిసి చేస్తున్నాను. 'వీరసింహారెడ్డి' సింగిల్ కార్డ్ రాశాను. తమన్‌తో కలసి అన్ని పాటలు అద్భుతంగా చేశాం. విడుదలైన మూడు పాటలు సూపర్ హిట్ అయ్యాయి. నాలుగో పాట కూడా అంతకు మించి ఉంటుంది. పెద్ద హీరోల సినిమాలకి రాస్తున్నపుడు అభిమానుల అంచనాలు అందుకోవడం సవాల్‌గా ఉంటుంది. 'వీరసింహారెడ్డి'లో 'మా బావ మనోభావాలు..' పాట ఐడియా నాదే. మనోభావాలు అందరూ సమకాలీనంగా వాడే మాటే. అలాగే 'మాస్ మొగుడు పాట' మంచి ఊపుతో, క్లైమాక్స్‌కి తగ్గట్టుగా ఉంటుంది. ఈ రెండూ సినిమాలు ప్రేక్షకులకు విజువల్ ఫీస్ట్‌తో పాటు మంచి మ్యూజికల్ ట్రీట్ ఇస్తాయి. ఈ రెండు చిత్రాలు బూమ్ బద్దలు రికార్డ్‌లు సృష్టిస్తాయి' అని రామజోగయ్యశాస్త్రి చెప్పారు.

బాలకృష్ణ, చిరంజీవి ఇమేజ్ పాట రాయడానికి ఒక ఊతమిస్తుంది. కొన్ని మాటలు వాళ్ళ ఇమేజ్‌కే రాయగలం. చిరంజీవికి రాసిన పాట విని చాలా బావుందని అన్నారు. అలాగే మనోభావాలు పాట షూటింగ్ జరిగినప్పుడు సెట్‌కి వెళ్లాను. బాలకృష్ణ కూడా బావుందని అభినందించారు. మనోభావాలు పాట విజువల్‌గా కూడా చాలా కిక్ ఇచ్చింది.

ప్రేక్షకులకు కృతజ్ఞతలు



విజయానందంలో 'జగమే మాయ' చిత్ర బృందం

ధన్య బాలకృష్ణ, చైతన్య రావు, తేజ ఐనంపూడి ప్రధాన పాత్రలలో రూపొందిన చిత్రం 'జగమే మాయ'. సునీల్ పుప్పాల దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని జ్యాపి స్టూడియోస్ బ్యానర్ పై ఉదయ్ కోలా, శేఖర్ అన్నే నిర్మించారు. ఇటీవల విడుదలైన ఈ చిత్రం ఘన విజయం సాధించింది. తెలుగు, తమిళం, హిందీ... అన్నీ భాషల ప్రేక్షకులను అలరించి టాప్ ట్రెండింగ్‌లో నిలిచింది.

ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ నిర్వహించిన ప్రెస్ మీట్‌లో హీరో చైతన్య రావు మాట్లాడుతూ,' మంచి కంటెంట్ ఉంటే ప్రేక్షకులు ఆదరిస్తారు అని చెప్పటానికి మరో ఉదాహరణగా మా సినిమా నిలిచింది. ప్రేక్షకులు గొప్పగా ఆదరించారు' అని తెలిపారు. 'అందరికీ సంక్రాంతి జనవరిలో వస్తే మాకు డిసెంబర్ 15న వచ్చింది. ఈ సినిమా విజయాన్ని జీవితంలో మర్చిపోలేను. అందరి నుండి అద్భుతమైన ప్రశంసలు వస్తున్నాయి' అని నాయిక తేజ ఐనంపూడి చెప్పారు.

నిర్మాత ఉదయ్ కోలా మాట్లాడుతూ,'తెలుగుతో పాటు హిందీ, మలయాళం, కన్నడ తమిళంలోనూ విడుదల చేశాం. అన్నీ భాషల్లో టాప్ ట్రెండింగ్‌లో ఉంది. హాట్‌స్టార్ టీంకి కృతజ్ఞతలు. సునీల్ అద్భుతమైన స్క్రిప్ట్‌తో వచ్చాడు. చాలా హార్డ్ వర్క్ చేశాడు. అందరూ వండర్ ఫుల్ పెర్ ఫార్మ్ మెన్స్ చేశారు' అని అన్నారు.

'నిర్మాత ఉదయ్ నన్ను బలంగా నమ్మారు. ప్రేక్షకుల నుండి వస్తున్న ఆదరణ గొప్ప ఆనందాన్ని ఇస్తుంది. ఈ సినిమాకి పని చేసిన అందరికీ కృతజ్ఞతలు' అని దర్శకుడు సునీల్ పుప్పాల తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల

సమస్యలపై నేడు రాష్ట్ర సదస్సు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యల పరిష్కార పోరాట సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు 'రాష్ట్ర సదస్సు' జరగనుంది. ఈ మేరకు ఆ సమితి కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు వలీ ఉల్లా ఖాద్రీ, కె. ధర్మేంద్ర, కోట రమేష్, ఆనగంటి వెంకటేష్, సలీం పాషా, రెహ్మాన్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సదస్సుకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, తెలంగాణ జన సమితి అధ్యక్షులు కోదండరాం, టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, అరుణోదయ సాంస్కృతిక సంఘం అధ్యక్షురాలు విమలక్క, మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి, యువజన, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, మేధావులు, విద్యావేత్తలు హాజరవుతారని తెలిపారు.

9న బీఎన్ శతజయంతి వార్షికోత్సవ సభ

- ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు భీం రెడ్డి నరసింహారెడ్డి (బీఎన్) శత జయంతి వార్షికోత్సవ సభ ఈనెల తొమ్మిదో తేదీన హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నారు. బుధవారం హైదరాబాద్‌లోని ఓంకార్ భవన్‌లో అందుకు సంబంధించిన పోస్టర్‌ను ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎన్ శతజయంతి వార్షికోత్సవ సభను ఈనెల తొమ్మిదో తేదీన ఉదయం 10 నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు నిర్వహిస్తామని చెప్పారు. ఆయన స్ఫూర్తిని కొనసాగిస్తూ తమ పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బీఎన్ శతజయంతి వార్షికోత్సవాలను గతేడాది మార్చి 15 నుంచి ఈ ఏడాది మార్చి 15 వరకు రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాల్లో నిర్వహిస్తున్నామని వివరించారు. 'వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తి- రాజకీయ సామాజిక అంశాలపై బీఎన్ ప్రభావం' అనే అంశంపై పలువురు వామపక్ష పార్టీలు, ప్రజాతంత్ర సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్‌రెడ్డి, వనం సుధాకర్, వరికుప్పల వెంకన్న, వి తుకారాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

మెట్రో రైల్‌టికెట్ కౌంటర్స్ సిబ్బందికి

జీఓ ప్రకారం వేతనాలివ్వాలి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

హైదరాబాద్ మెట్రోరైల్ టికెట్ కౌంటర్స్ సిబ్బందికి జీవో ప్రకారం వేతనాలివ్వాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. మెట్రోలో ఏజెన్సీ ద్వారా ఐదేండ్లుగా పనిచేస్తున్న సిబ్బందికి నెలకు కేవలం రూ.11 వేలు మాత్రమే ఇవ్వడం దారుణమని పేర్కొన్నారు. రిలీవర్స్ రాకపోతే భోజన విరామం కూడా ఇవ్వకుండా డబుల్ డ్యూటీ చేయించడం ఇంకా అన్యాయమని పేర్కొన్నారు. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రయాణం సౌకర్యవంతంగా ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు వచ్చిందని తెలిపారు. టికెట్ కౌంటర్ సిబ్బంది శ్రమను మెట్రో రైల్ యాజమాన్యం గుర్తించాలనీ, రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని జీఓ 63 ప్రకారం కనీస వేతనాలు నిర్ణయించాలని కోరారు. ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి మెట్రో రైలు యాజమాన్యమే సిబ్బందికి నేరుగా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

విశాఖ డెయిరీ చైర్మెన్ అడారి తులసీరావు మృతి బాధాకరం

- శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

విశాఖ డెయిరీ చైర్మెన్ ఆడారి తులసీరావు మృతి పట్ల తెలంగాణ శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. 35 ఏండ్లపాటు చైర్మెన్‌గా ఉన్న తులసీరావు విశాఖ డెయిరీ కోసం విశేషసేవలందించారని గుర్తుచేశారు. ఎప్పుడు కలిసినా ఆయన ఆప్యాయంగా పలుకరించేవారని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ఎక్కువగా చర్చించే వారని గుర్తుచేశారు. తులసీరావు ఇక లేరనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నానని బాధ వ్యక్తపరిచారు.

మంత్రులు హరీశ్‌రావు, సబితకు టిప్స్ నూతన సంవత్సర శుభాకాంక్షలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మంత్రులు టి హరీశ్ రావు, పి సబితా ఇంద్రారెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ బోయినపల్లి వినోద్‌కుమార్, విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, ఇంటర్ విద్యా కమిషనర్ నవీన్ మిట్టల్‌కు తెలంగాణ రాష్ట్ర ఇంటర్ విద్యా పరిరక్షణ సమితి (టిప్స్), టిగ్లా, కాంట్రాక్టు లెక్చరర్స్ సంఘం-475 సంఘాల నేతలు బుధవారం హైదరాబాద్‌లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిప్స్ కన్వీనర్ మాచర్ల రామకృష్ణగౌడ్, టిగ్లా అధ్యక్షులు మైలారం జంగయ్య, నాయకులు ఇద్రైత్ అలీ, కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం-475 ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొప్పిశెట్టి సురేష్, నాయకులు కెపి శోభన్ బాబు, బూర విజయమోహన్, శ్రీనివాస్ రెడ్డి, పోలా రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. కాంట్రాక్టు అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలంటూ మంత్రులను కోరగా, త్వరలోనే అన్ని సమస్యలూ పరిష్కారమవుతాయని హామీ ఇచ్చారని తెలిపారు.

నెలనెలా విద్యుత్తు చార్జీల సవరణ దుర్మార్గం

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటి నరసింహ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నెలనెలా విద్యుత్ చార్జీలను సవరించాలంటూ కేంద్ర విద్యుత్ శాఖ నిబంధనలను సవరించడం దుర్మార్గమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈటి నరసింహ విమర్శించారు. ఇది వినియోగదారులను ప్రత్యక్షంగా దోపిడీ చేయడమేనని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉత్పత్తికి వినియోగించే ఇంధనం చార్జీలు, విద్యుత్ కొనుగోలు ధరలు పెరుగుతున్నాయన్న సాకుతో ఈ భారాన్ని నెలవారీగా వినియోగదారులపై వేసేలా నిర్ణయం తీసుకోవడం సరైంది కాదని తెలిపారు. ఇంధనం, విద్యుత్ కొనుగోలు సర్దుబాటు సర్‌ఛార్జి అంటే వినియోగదారులకు విద్యుత్తు సరఫరా చేయడానికి అయ్యేఖర్చు అనీ, ఈ అదనపు భారాన్ని లెక్కించి వినియోగదారుల బిల్లులో కలపాలంటూ కేంద్ర విద్యుత్ మంత్రుత్వ శాఖ రాష్ట్రాలకు ఆదేశాలివ్వడం సిగ్గుచేటని విమర్శించారు. దేశంలోని తక్కువ ఆదాయ కుటుంబాలు వారి ఆదాయంలో ఎక్కువ వాటాను విద్యుత్ బిల్లులపై ఖర్చు చేస్తున్నాయని తెలిపారు. నెలనెలా విద్యుత్ చార్జీల సవరణను కేంద్ర ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే బలమైన ఉద్యమాలు నిర్వహించి ఈ దోపిడీని అడ్డుకుంటామని హెచ్చరించారు.

కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జిగా మాణిక్‌రావు థాక్రే

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జిగా మాణిక్‌రావు థాక్రే ఏఐసీసీ నియమించింది. ఈమేరకు బుధవారం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు. ఇప్పటివరకు రాష్ట్రానికి ఇంచార్జిగా ఉన్న మాణిక్కం ఠాగూర్‌ను గోవా ఇంచార్జిగా నియమించారు.

మోడీ, కేసీఆర్ వైఫల్యాలపై

చార్జిషీట్ విడుదల చేస్తాం

- బండ్లతోని, గుండ్లతోని అయ్యేదేమీ లేదు
- దేశంలో విచ్ఛిన్నకర సంస్థలు రాజ్యమేలుతున్నాయి
- ధరణి సమస్యలతో ప్రజల అవస్థలు
- 'హాత్ సే హాత్ అభియాన్'ను విజయవంతం చేయండి
- టీపీసీసీ శిక్షణా తరగతుల్లో రేవంత్‌రెడ్డి



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ప్రధాని మోడీ, సీఎం కేసీఆర్ వైఫల్యాలపై చార్జిషీట్ విడుదల చేస్తున్నామని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి చెప్పారు. నిపుణులు సూచనలతో భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. తెలంగాణలో నిరంకుశ పాలన కొనసాగుతున్నదని చెప్పారు. అలాంటి నుంచి విముక్తి కల్పించేది కాంగ్రెస్ మాత్రమేననీ, బండ్లతోని, గుండ్లతోని అయ్యేది ఏం లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఓటరు జాబితాలో కాంగ్రెస్ సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. ధరణితో లక్షలాది మంది సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్ బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలాజీ కేంద్రంలో టీపీసీసీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఒక రోజు శిక్షణా తరగతులను నిర్వహించారు. ధరణి, హాత్ సే హాత్ జోడో అభియాన్, ఎన్నికల నిబంధనలు, ఇన్సూరెన్స్, మీడియా, సోషల్ మీడియా తదితర అంశాలపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అందెశ్రీ రాసిన జయ జయహే తెలంగాణ పాటతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. ఎముకలు కొరికే చలిలో సైతం రాహుల్ జోడో యాత్ర చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో హాత్‌సేహాత్ జోడో అభియాన్ కార్యక్రమం చేపడుతున్నట్టు తెలిపారు. దేశంలో విచ్ఛిన్నకర శక్తులకు భయపడకుండా రాహుల్ ప్రాణాలకు తెగించి యాత్ర చేస్తున్నారని రేవంత్ తెలిపారు. ఈ నేపథ్యంలో పార్టీ ప్రతిష్టను పెంచేలా సందేశాన్ని తీసుకెళ్ళాల్సిన బాధ్యత మన అందరీపై ఉందన్నారు. ధరణితో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఓటర్ల జాబితాలో కాంగ్రెస్ సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తే వాటిని తిరిగి చేర్పించాల్సిన అవసరముందన్నారు. రాష్ట్రంలో విపత్కార పరిస్థితులను పునరావృత్తం కాబోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కష్టపడితే పని చేస్తే కేసీఆర్ ఒక లెక్క కాదనీ, కలిసికట్టుగా ముందుకుపోవాలని కోరారు. దుష్టశక్తులు ఆశించినట్టు తెలంగాణ సమాజానికి నష్టం చేయబోమని ఈ వేదిక ద్వారా కాంగ్రెస్ శ్రేణులు నిరూపించాయనీ, ఆ స్ఫూర్తిని కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. 'పార్టీ ఎలా ఆదేశించినా సామాన్య కార్యకర్తలా పనిచేస్తా. పదవిలో ఉన్నా లేకున్నా పార్టీ కోసం కట్టుబడి పని చేస్తా. పార్టీ కోసం పదవుల్ని, ప్రాణాల్ని త్యాగం చేసేందుకు నేను సిద్ధం. ఏ త్యాగం చేయడానికైనా నేను సిద్ధం' అని రేవంత్ ఈ సందర్భంగా వెల్లడించారు. పోలవరం ప్రాజెక్టుపై బీఆర్‌ఎస్ వైఖరేంటని ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడుకు సంబంధించి కేసీఆర్ తెలంగాణా వైపు ఉంటాడా? రాయలసీమ వైపు ఉంటాడా? గోదావరి, కృష్ణా వివాదాలపై వైఖరేంటని ప్రశ్నించారు. ఆంధ్రా నేతలు కూడా ఇంత దారుణంగా తెలంగాణ ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయలేదన్నారు. 'కార్యోన్ముఖులమై కదులుదాం. ఉప్పెనలా కేసీఆర్ కుటుంబాన్ని కప్పేద్దాం' అంటూ పిలుపునిచ్చారు.

ఆయుష్మాన్ భారత్ నిబంధనలకు విరుద్ధంగా...

- మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ పోస్టుల భర్తీ : టీఎన్ఎస్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆయుష్మాన్ భారత్ నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం 1,365 మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ (ఎంఎల్‌హెచ్‌పీ) పోస్టులను భర్తీ చేస్తున్నదని తెలంగాణ నర్సింగ్ సమితి (టీఎన్ఎస్) విమర్శించింది. ఈ మేరకు బుధవారం టీఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి ధనుంజయ్ ఒక ప్రకటన విడుదల చేశారు. నిబంధనల ప్రకారం ఈ పోస్టులను బీ.యస్సీ (నర్సింగ్) లేదా జీఎన్ఎం నర్సింగ్ అభ్యర్థులతో మాత్రమే భర్తీ చేయాల్సి ఉండగా, ఎంబీబీఎస్, బీఏఎంఎస్ అభ్యర్థులకు అవకాశం కల్పించారని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇందులోనూ ఎంబీబీఎస్ అర్హత కలిగిన వారికి నేరుగా పోస్టింగ్ ఇస్తూ, బీఏఎంఎస్ అభ్యర్థులకు ఎంపిక తర్వాత ఆరు నెలల బ్రిడ్జి కోర్సు (సర్టిఫికేట్ ప్రోగ్రాం ఇన్ కమ్యూనిటీ హెల్త్- సీపీసీహెచ్) చేసేందుకు వెసులుబాటు కల్పించారని తెలిపారు. నర్సులకు మాత్రం రాష్ట్రంలో ఏ విద్యాసంస్థలో లేని ఈ కోర్సును ముందే పూర్తి చేయాలని షరతు విధించి ఎంపిక కాకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారని తెలిపారు. కేవలం ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఇగ్నో) మాత్రమే ఈ కోర్సును ఆఫర్ చేస్తున్నదనీ, అది కూడా రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన అభ్యర్థులకు మాత్రమే ఇస్తున్నదని వివరించారు. దీంతో నర్సులు ఎంపికకు ముందే ఈ ప్రక్రియలో పాల్గొనే అవకాశాన్ని కోల్పోతున్నారని చెప్పారు. దీనికి ఎంఎల్‌హెచ్ పీ పోస్టుకు ఎంపికైన ఎంబీబీఎస్, బీఏఎంఎస్ అభ్యర్థులకు నెలకు రూ.40 వేలు, బీ.యస్సీ (నర్సింగ్) లేదా జీఎన్ఎం అభ్యర్థులకు రూ.29 వేలుగా నిర్ణయించారని ఆవేదన వ్యక్తం చేశారు. పోస్టును బట్టి వేతనం చెల్లిస్తారా? లేక అర్హతలను బట్టి చెల్లిస్తారా? అని ప్రశ్నించారు. నిరుద్యోగ నర్సుల ఆవేదనను అర్థం చేసుకుని ఎంఎల్‌హెచ్‌పీ పోస్టులను అర్హులైన వారితోనే భర్తీ చేయాలని కోరారు. ఎంపికైన తర్వాత బ్రిడ్జి కోర్సు చేసేందుకు అవకాశం కల్పించాలనీ, అందరికి ఒకే రకమైన వేతనం నిర్ణయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

10న జానపద వృత్తి కళాకారుల శోభాయాత్ర

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

స్వామి వివేకానంద 160వ జయంతి సందర్భంగా జానపద వృత్తి కళాకారులు ఈ నెల 10న తలపెట్టిన శోభాయాత్ర పోస్టర్‌ను జానపద వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండూరి భాస్కర్ ఆవిష్కరించారు. బాగ్‌లింగంపల్లి స్వామి వివేకానంద విగ్రహం వద్ద బుధవారం పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, కళాకారుల సమస్యలపై ఆ విగ్రహం నుంచి బొగ్గులకుంటలోని దేవాదాయ శాఖ కార్యాలయం వరకు శోభాయాత్ర ఉంటుందని తెలిపారు. ఈ యాత్రకు ముఖ్య అతిథులుగా విజయ శంకర స్వామీజీ అన్నమయ్య, గృహ సాధన సమితి జాతీయ అధ్యక్షులు అన్నమయ్య, కళాక్షేత్ర పీఠాధిపతి, శోభాయాత్ర ప్రారంభకులు కళాబంధు, సహృదయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ జి.అనూహ్యారెడ్డి, పలువురు స్వాములు, సామాజిక నేతలతో పాటు తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి అనేకమంది జానపద వృత్తి కళాకారులు హాజరవుతున్నారని తెలిపారు. అంధ విశ్వాసాలు, మతమౌఢ్యాలు ప్రగతి నిరోధకాలంటూ స్వామి వివేకానంద ప్రబోధించారని తెలిపారు. ఏకాగ్రత సాధన ప్రక్రియలు విజయానికి సోపానాలంటూ ఆయన బోధించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర కన్వీనర్ భూపతి వెంకటేశ్వర్లు, జానపద వృత్తి కళాకారుల సంఘం సోషల్ మీడియా కన్వీనర్ పి.కళ్యాణ్, హైదరాబాద్ జిల్లా నాయకులు బి.పవన్ తదితరులు పాల్గొన్నారు.

సహకార శాఖ ప్రాధాన్యత పెరిగింది

- మంత్రి నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మారుతున్న పరిస్థితుల్లో సహకార శాఖ ప్రాధాన్యత ఎంతో పెరిగిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని గృహకల్పలో తెలంగాణ సహకార గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ, క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరించారు. సహకార శాఖ ఉద్యోగులకు నిరంతర శిక్షణ ఇవ్వాలని కోరారు. పెరుగుతున్న సంపద దుర్వినియోగం కాకుండా కాపాడాలని సూచించారు. కేంద్ర సహకార ఉద్యోగుల సంఘం మాజీ నేత నర్సింహారెడ్డి, సంఘం అధ్యక్షులు జగన్మోహన్‌రావు, అడిషనల్ రిజిస్ట్రార్లు సుమిత్ర, శ్రీనివాసరావు, టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో ఉద్యోగులకు పదోన్నతులు

- క్యాలెండర్, డైరీ ఆవిష్కరణలో మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఉద్యోగులకు పదోన్నతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య ఆర్థిక మంత్రి తన్నీరు హరీశ్‌రావు వెల్లడించారు. ఉద్యోగ సంఘాలు పట్టుదలకు పోకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం పదోన్నతులకు సిద్ధం కావాలనీ, అందుకు సిద్ధమైతే వారంలో పదోన్నతులు ఇచ్చే బాధ్యతను తీసుకుంటానని హామీ ఇచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని రెడ్డి హాస్టల్‌లో తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన వ్యవసాయ డైరీ, క్యాలెండర్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డితో కలిసి హరీశ్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ ఉద్యోగులతో నాకున్న బంధమే తెలంగాణ బంధమన్నారు. సమైక్య రాష్ట్రంలో ఆఖరున ఉన్న వ్యవసాయ శాఖ తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. ఒకప్పుడు ఆకలి చావులు, ఆత్మహత్యలు, అంబలి కేంద్రాల తెలంగాణ ప్రాంతం... అదే కేంద్రం పక్క రాష్ట్రాలకు బియ్యం ఎగుమతి చేసే స్థాయికి రాష్ట్రం చేరుకుందని తెలిపారు. నల్లచట్టాలతో రైతులు ఉసురు పోసుకున్న బీజేపీ...తెలంగాణ రైతులు వ్యవసాయ కల్లాలు నిర్మించుకుంటే పైసలు వెనక్కు ఇవ్వాలంటూ ఆదేశిస్తున్నదని విమర్శించారు. అదే పక్క రాష్ట్రంలో కల్లాలు నిర్మించి చేపలు ఎండబెట్టుకుంటే సరే అని చెబుతున్నదని చెప్పారు. సేంద్రీయ వ్యవసాయం, పాడి, పశుసంపద, ఆయిల్ ఫామ్ ప్రోత్సహించేలా వ్యవసాయ అధికారులు కృషి చేయాలని కోరారు. ఉద్యోగుల సంఘం చైర్మెన్ కపాకర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సత్యనారాయణ, అధ్యక్షురాలు అనురాధ, వ్యవసాయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో పూర్వ వైద్యవిద్యార్థులు భాగస్వాములు కావాలి

ఆరోగ్య తెలంగాణ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో ఎన్నారై పూర్వ వైద్య విద్యార్థులు భాగస్వాములు కావాలని వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. బుధవారం బీఆర్‌ఎస్ పార్టీ గ్లోబల్ కో ఆర్డినేటర్ మహేష్ బిగాల ఆధ్వర్యంలో బెజ్జంకి హన్మంతుతో పాటు అమెరికాకు చెందిన 11 మంది ఎన్నారై డాక్టర్ల బృందం మంత్రితో భేటీ అయింది. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, ఎన్నారై డాక్టర్లు అందించే సేవలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయం అందిస్తామని చెప్పారు. భవిష్యత్తులో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో టిమ్స్, బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. హన్మంతు ఈ సందర్భంగా డాక్టర్లను మంత్రికి పరిచయం చేశారు. అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిషియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజన్ (ఆపి)లో 80 వేల మంది సభ్యులుగా ఉన్నారని తెలిపారు. ఉస్మానియా, గాంధీ, కాకతీయ, తెలంగాణ మెడికల్ అలుమ్ని ఆఫ్ అమెరికా (ఒజీకె టీఎంఏ)లో 20 వేల మంది ఉన్నారని చెప్పారు. అక్కడి నుంచి వైద్య విద్యార్థులకు రిమోట్ లెక్చర్లు ఇచ్చే అంశంపై వారు చర్చించారు. ఎమర్జెన్సీ మెడిసిన్ డిపార్ట్‌మెంట్, ఫ్యామిలీ ప్రాక్టీస్ డిపార్ట్‌మెంట్ విభాగాల్లో పీజీ కోర్సులు ప్రవేశపెట్టాలనీ, సీట్ల సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రికి వినతిపత్రం సమర్పించారు.

మనమంతా ఐక్యమవ్వాలి

- తెలంగాణవాదాన్ని రక్షించుకోవాలి : ప్రొఫెసర్ కోదండరామ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణవాదాన్ని రక్షించుకునేందుకు తెలంగాణవాదులంతా ఐక్యం కావాలని తెలంగాణ జన సమితి (టీజేఎస్) అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని నాంపల్లిలో గల టీజేఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. కేసీఆర్ టీఆర్ఎస్‌ను... బీఆర్ఎస్‌గా మార్చాక ఎటుపోవాలో అర్థం కాక కొట్టుమిట్టాడుతున్నారని విమర్శించారు. కేసీఆర్ తన అస్తిత్వాన్నే తప్ప తెలంగాణ అస్తిత్వాన్ని పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆందోళనలు చేసే వారిని అరెస్టు చేసి ఢిల్లీకి వెళ్లి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణను కాపాడుకుంటామనీ, టీజేఎస్ బలోపేతమవుతుందనీ, 119 అసెంబ్లీ స్థానాలే తమ లక్ష్యమని తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాలే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలనీ, అవి ఇంకా నెరవేరలేదని చెప్పారు. జనవరి 30న ఢిల్లీలో సదస్సు, 31న విభజన హామీలపై ఆందోళన నిర్వహించి విభజన హామీలు, చట్టం అమలుపై కేంద్ర ప్రభుత్వానికి లేఖ సమర్పిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ పి.ఎల్.విశ్వేశ్వర్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు భైరి రమేశ్, నిజ్జన రమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బిజినెస్

గూగుల్‌కు ఎన్‌సీఎల్‌టీలో ఎదురుదెబ్బ

- సీసీఐ జరిమానాలో 10% డిపాజిట్ చేయాల్సిందే



న్యూఢిల్లీ : దిగ్గజ సర్చింజన్, టెక్ కంపెనీ గూగుల్‌కు నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ)లో ఎదురుదెబ్బ తగిలింది. కాంపిటిషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) విధించిన జరిమానాలో పదిశాతం డిపాజిట్ చేయాలని గూగుల్‌ను బుధవారం ఆదేశించింది. ఆండ్రాయిడ్ మొబైళ్ల వినియోగంలో గూగుల్ తన గుత్తాధిపత్యాన్ని దుర్వినియోగం చేస్తోందన్న ఆరోపణలపై గతేడాది సీసీఐ రూ.1,337.76 కోట్ల జరిమానా విధించిన విషయం తెలిసిందే. అనైతిక వ్యాపార పద్ధతులను మానుకోవాలని సూచించింది. సీసీఐ ఆదేశాలను సవాల్ చేస్తూ గూగుల్ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించేందుకు ట్రిబ్యునల్ అంగీకరించింది. గూగుల్ అప్పీల్‌ను విచారణకు స్వీకరించిన ఇద్దరు సభ్యుల బెంచ్.. మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు మాత్రం నిరాకరించింది. ఇతరుల వాదనలు కూడా విన్నాక పూర్తి స్థాయి ఉత్తర్వులు ఇవ్వనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు సీసీఐకి నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను ఫిబ్రవరి 13కి వాయిదా వేసింది. "ఆండ్రాయిడ్ వల్ల భారత యూజర్లు, మొబైల్ తయారీ కంపెనీలు ప్రయోజనం పొందుతున్నాయని, భారత డిజిటల్ ప్రయాణంలో ఆండ్రాయిడ్ కీలక పాత్ర పోషించిందని పేర్కొంది. సీసీఐ ఉత్వర్వులతో ఆ ప్రయోజనాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉంది." అని గూగుల్ ఎన్‌సిఎల్‌టికి వివరణ ఇచ్చింది. దేశంలో ఎలాంటి విచారణా జరపకుండా యూరోపియన్ కమిషన్ ఇచ్చిన ఆదేశాలను సీసీఐ డైరెక్టర్ జనరల్ కాపీ కొట్టారని ఆరోపించింది. ఆ ఆదేశాలను కొట్టివేయాలని గూగుల్ ఎన్‌సీఎల్‌టీని కోరింది.

ఫోన్‌పేకు రూ.8వేల కోట్ల పన్ను..!



న్యూఢిల్లీ : ఫోన్ పే తన ప్రధాన కార్యలయాన్ని భారత్‌కు మార్చితే వాల్‌మార్ట్, ఫోన్ పే వాటాదారులు భారీ మొత్తంలో పన్నులు చెల్లించాల్సి వస్తుందని సమాచారం. ఫోన్ పేలో ప్రధాన పెట్టుబడులు వాల్‌మార్ట్‌కు ఉన్నాయి. ప్రస్తుతం ఫోన్ పే ప్రధాన కార్యాలయం సింగపూర్‌లో ఉంది. నిధుల సమీకరణ సులభతరానికి వీలుగా హెడ్ ఆఫీసును భారత్‌కు తరలించాలని భావిస్తోంది. అలా చేయలంటే భారత్‌కు దాదాపు ఒక్క బిలియన్ డాలర్లు (దాదాపు రూ.8వేల కోట్లు) చెల్లించాల్సి ఉంటుందని ఈ వ్యవహారంతో సంబంధం కలిగిన వర్గాలు తెలిపాయి.

బంగారం ధరలో రూ.378 పెరుగుదల

న్యూఢిల్లీ : బంగారం ధర ఎగిసిపడుతోంది. బుధవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల బంగారంపై రూ.378 పెరిగి రూ.56,130కి చేరిందని హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ తెలిపింది. ఇంతక్రితం సెషన్‌లో రూ.55,752 వద్ద నమోదయ్యింది. కిలో వెండి ధర రూ.147 తగ్గి రూ.70,675గా పలికింది. డాలర్ విలువ తగ్గడంతో వరుసగా ఆరో వారాల గరిష్టానికి బంగారం ధరలు ఎగబాకాయని మోతిలాల్ ఓస్వాల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నవనీత్ దమానీ పేర్కొన్నారు. ప్రపంచ మార్కెట్‌లో ఒక్క ఔన్స్ పసిడి ధర 1,859 డాలర్లుగా, వెండి ధర 24.24 డాలర్లుగా నమోదయ్యింది.

టై హైదరాబాద్ ప్రెసిడెంట్‌గా రషిదా



హైదరాబాద్ : గ్లోబల్ ఎంటర్‌ప్రిన్యర్స్ నెట్‌వర్క్ అయినా టై హైదరాబాద్ నూతన ప్రెసిడెంట్‌గా రషిదా అండెన్‌వాలా నియమితులయ్యారు. లాభాపేక్షలేని ది ఇండస్ ఎంటర్‌ప్రెన్యూర్స్ (టై)ని 1992లో సిలికాన్ వ్యాలీలో ప్రారంభించారు. 14 దేశాల్లోని 63 నగరా ల్లోని 15వేల మంది ప్రతినిధులు ఇందులో సభ్యులుగా ఉన్నారు. ఇందులో హైదరాబాద్ చాప్టర్ ఒక్కటి కీలకమైంది. ఇక్కడి నూతన కమిటీకి సురేష్ రాజు, వెంకటేశ్వర రావు, బాలాజీ బైరవ్‌బాట్లా, రవి చెన్నుపతి, షర్లిన్ తయిల్, రాజ్ సమలా తదితరులు ఎన్నికయ్యారు.

హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గోతో సేఫ్ హౌస్ టెక్ జట్టు

SafeHouse

హైదరాబాద్: హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు సైబర్ సెక్యూరిటీ సంస్థ అయిన సేఫ్ హౌస్ టెక్ తెలిపింది. దీంతో తన బాడీగార్డ్ యాప్ ద్వారా ప్రత్యేకమైన సైబర్ బీమాను అందించనున్నట్లు పేర్కొంది. ఇప్పటికే వివిధ డిజిటల్ రక్షణ ఫీచర్లను అందిస్తున్న తమ యాప్, ఇప్పుడు వ్యక్తిగత కస్టమర్ల కోసం డిజిటల్ మోసాల నుంచి ఆర్థిక నష్టాలకు కవరేజీని అందిస్తోందని తెలిపింది. అనధీకృత డిజిటల్ లావాదేవీలకు హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో నుంచి ఒక సంవత్సరం రూ.25వేల కాంప్లిమెంటరీ కవరేజీని అందించనున్నట్లు వెల్లడించింది. అలాగే ప్రాధాన్య మద్దతు, ప్రత్యేక క్లెయిమ్ డెస్క్‌ను అందించడం ద్వారా సైబర్ బీమా కవర్ వినియోగదారులకు "ఇంటర్నెట్ బీమా"ను అందించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది. దేశంలో సైబర్ నేరాల్లో అత్యధిక కేసులు నమోదైన మొదటి మూడు రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని.. ఇక్కడ జరిగేవాటిలో దాదాపు 85 శాతం కేసులు ఆర్థిక నేరాలే అవుతున్నాయని తెలిపింది.

చిన్న రాష్ట్రాలపై బీఆర్ఎస్ వైఖరేంటి?

- కాంగ్రెస్ నేత బండి సుధాకర్‌గౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



చిన్న రాష్ట్రాల ఏర్పాటు, వాటి ఆవశ్యకతపై బీఆర్ఎస్ వైఖరేంటో చెప్పాలంటూ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బండి సుధాకర్‌గౌడ్ సీఎం కేసీఆర్‌ను డిమాండ్ చేశారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో పన్నెండు వందల మంది యువకులు తమ నిండు ప్రాణాలను బలితీసుకునేలా కేసీఆర్ రెచ్చగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చాక తెలంగాణ అమరుల ఆత్మ ఘోషించే విధంగా ఆయన ప్రవర్తిస్తున్నారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 'ఆంధ్రోళ్లు వద్దు తెలంగాణ ముద్దు' అంటూ అధికారంలోకి రాగానే అక్రమార్జన ద్వారా సంపాదించిన కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ... తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీ వీధుల్లో తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో 'మూడు సీబీఐ కేసులు, ఆరు ఈడీ కేసులు' అనే తీరు నడుస్తున్నదని ఎద్దేవా చేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న నదీ జలాల వివాదాలు, ఆస్తుల పంపకాలపై బీఆర్ఎస్ విధానమేంటో చెప్పాలని డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆరోపించారు. ఆనాడు సోనియాగాంధీ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి, ప్రజల ఆకాంక్షను నెరవేర్చితే ఈనాడు కల్వకుంట్ల కుటుంబం బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఏ మొహం పెట్టుకొని సీఎం కేసీఆర్ ఆంధ్ర నాయకులను పార్టీలో చేర్చుకుంటున్నారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలవీ ఒకేలా విధానాలు

- కార్మికవర్గ పోరాటాలు మరింత పెరగాలి
- సీఐటీయూ ఏపీ రాష్ట్ర మహాసభలో సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కార్మికుల విషయంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ఒకేలా వ్యవహరిస్తున్నాయనీ, ఈ నేపథ్యంలో కార్మికవర్గానికి చేస్తున్న అన్యాయంపై పోరాటాలను ఉధృతం చేయాల్సిన అవసరం మరింత పెరిగిందని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరం(సున్నం రాజయ్యనగర్)లో ముగిసిన సీఐటీయూ ఏపీ రాష్ట్ర మహాసభలో పాల్గొన్న ఆయన సౌహార్ద్ర సందేశాన్ని ఇచ్చారు. పాలకుల విధానాలను ప్రతిఘటిస్తూ మూడేండ్ల కాలంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన సమరశీల పోరాటాలు, సమ్మెలను గుర్తుచేశారు. వాటికి కార్మిక వర్గం నుంచి అపూర్వ స్పందన వచ్చిందని తెలిపారు. భవిష్యత్‌లోనూ ఇదే పోరాట ఒరవడిని కొనసాగిస్తామని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు, నాలుగు లేబర్ కోడ్‌లు, విద్యుత్ సవరణ చట్టం, నూతన విద్యావిధానం, నేషనల్ మానిటైజేషన్ పైపులైన్, తదితర నిర్ణయాలకు వ్యతిరేకంగా రెండు రాష్ట్రాల్లోనూ లక్షలాది మంది కార్మికులను పోరాటాల్లో దింపాలని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్, హిందూత్వ భావజాలానికి వ్యతిరేకంగా పోరాడేందుకు కార్మిక వర్గంలో ఐక్యతా స్ఫూర్తిని నింపాలని ఆకాంక్షించారు. ప్రస్తుత సంక్లిష్ట పరిస్థితుల్లో ఐక్యఉద్యమాలకు చొరవ చూపాల్సిన ఆవశ్యకత పెరిగిందని నొక్కిచెప్పారు. ఐక్యపోరాటాల రూపకల్పనలో సీఐటీయూ ముందువరుసలో ఉంటుందని తెలిపారు.

ఎక్సెల్ టైర్ల కంపెనీపై ఐటీ దాడులు

- హైదరాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో 20 ప్రాంతాల్లో సోదాలు

నవతెలంగాణ-ప్రత్యేకప్రతినిధి :

ప్రముఖ ఎక్సెల్ టైర్ల కంపెనీ షోరూమ్‌లపై ఆదాయపు పన్ను శాఖాధికారులు బుధవారం మెరుపుదాడులను నిర్వహించారు. హైదరాబాద్, సంగారెడ్డి జిల్లాల్లోని ఎక్సెల్‌కు చెందిన 20 షోరూమ్‌లపై ఐటీ అధికారులు ఉదయం ఆరు గంటల నుంచి సోదాలను ప్రారంభించారు. 20కి పైగా ఐటీకి చెందిన ప్రత్యేక బృందాలు ఈ సోదాల్లో పాల్గొన్నాయి. ఆదాయపు పన్ను చెల్లింపుల్లో అవకతవకలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై ఎక్సెల్ కంపెనీలో సోదాలు నిర్వహించినట్టు ఐటీ అధికార వర్గాలు తెలిపాయి. హైదరాబాద్‌లోని మైండ్ స్పేస్ వద్ద గల ఎక్సెల్ కార్పొరేటు కార్యాలయంతో పాటు బాచుపల్లి, రంగారెడ్డి, మియాపూర్‌లలోని ఎక్సెల్‌కు చెందిన దాదాపు 20 షోరూమ్‌లలో సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదాయపు పన్ను శాఖకు చెందిన చెల్లింపులు, కంపెనీ సాధించిన ఆదాయం, వ్యయాలకు సంబంధించిన పలు రికార్డులను ఐటీ అధికారులు స్వాధీనపర్చుకున్నట్టు తెలిసింది. ఐటీ చెల్లింపుల్లో ఎక్సెల్ యాజమాన్యం భారీ మొత్తంలోనే అవకతవకలకు పాల్పడినట్టు ఐటీ అధికారుల దృష్టికి వచ్చినట్టు తెలిసింది.

మాస్టర్‌ప్లాన్‌లో భూమి పోతోందని..రైతు ఆత్మహత్య

- మృతదేహంతో రైతుల ఆందోళనకు యత్నం
- అడ్డుకున్న పోలీసులు
- కామారెడ్డిలో ఉద్రిక్తత



నవతెలంగాణ-కామారెడ్డి టౌన్

మాస్టర్‌ప్లాన్‌లో భూమి పోతోందన్న బెంగతో ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన కామారెడ్డి జిల్లాలో బుధవారం జరిగింది. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా భూములు కోల్పోతున్న రైతులు దాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సుమారు 45 రోజులుగా ఆందోళన చేస్తున్నారు. మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా ఏర్పాటు చేసిన గ్రీన్, ఇండస్ట్రియల్ జోన్‌లలో లింగాపూర్, ఇల్చిపూర్, అడ్లూర్, అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామాల నుంచి సుమారు 1200 ఎకరాల భూమి రైతులు కోల్పోతున్నారు. అయితే సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన రైతు పయ్యావుల రాములు(38) తన భూమి ఇండస్ట్రియల్ జోన్‌లో పోతుందని, భూమికి డబ్బులు ప్రభుత్వం ఇస్తుందో లేదోనన్న బెంగతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు, ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో మృతదేహంతో కామారెడ్డి మున్సిపాలిటీ ముట్టడికి పిలుపునిచ్చారు. దాంతో ఒక్కొక్కరుగా కామారెడ్డి మున్సిపాలిటీ వద్దకు రైతులు చేరుకోవడంతో పోలీసులు మున్సిపల్ కార్యాలయం వద్దకు వచ్చి గేటుకు తాళం వేశారు.

మున్సిపల్ కమిషనర్ ఘెరావ్..

మున్సిపల్ కార్యాలయంలో రైతులున్న సమయంలో మధ్యాహ్నం భోజనం చేయడానికి కారులో వెళ్తున్న కమిషనర్‌ను రైతులు ఘెరావ్ చేశారు. కమిషనర్ కారును అడ్డుకుని 'అన్నం పెట్టే రైతు భూమి దక్కదని ఆత్మహత్య చేసుకుంటే.. ఆ భూములు లాక్కోవడానికి మాస్టర్ ప్లాన్ చేసిన మీరు ఎక్కడికి వెళ్తారంటూ' కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో చేసేదేమిలేక కమిషనర్ కార్యాలయం లోపలికి తిరిగి వెళ్లిపోయారు.

ఆందోళన మధ్య పోస్టుమార్టంకు మృతదేహం

రైతులు అడ్లూర్ ఎల్లారెడ్డి నుంచి ట్రాక్టర్‌లో రాములు మృతదేహాన్ని కామారెడ్డి వరకు తీసుకువచ్చారు. మృతదేహంతో మున్సిపల్ కార్యాలయానికి వెళ్తున్న ట్రాక్టర్‌ను కామారెడ్డి పోలీసులు కొత్త బస్టాండు వద్ద అడ్డుకున్నారు. దాంతో మున్సిపల్ వద్ద ఆందోళన చేస్తున్న రైతులు పెద్దఎత్తున కొత్త బస్టాండ్ వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. సుమారు గంట పాటు పోలీసులు, రైతులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దాంతో రైతులు నడిరోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మున్సిపల్ వద్ద ఆందోళన చేయడానికి అనుమతి లేదని పోలీసులు తేల్చిచెప్పడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు మున్సిపల్ వద్దకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వకపోతే ఇటునుంచి మృతదేహాన్ని ఎమ్మెల్యే ఇంటికి తరలించి ఆందోళన చేస్తామని రైతులు హెచ్చరించారు.

ఫిబ్రవరి 15 నుంచి 18 వరకు హౌరాలో ఏఐఏడబ్ల్యూయూ మహాసభలు

- రాష్ట్రంలో భూ, ఇండ్లు, ఇండ్లస్థలాలు, కూలి పోరాటాలను ఉధృతం చేస్తాం : తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని హౌరాలో ఫిబ్రవరి 15 నుంచి 18 వరకు అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఏడబ్ల్యూయూ) మహాసభలు జరుగబోతున్నాయనీ, 18న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మంలో జరిగిన వ్యకాస రాష్ట్ర మహాసభలను జయప్రదం చేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. మహాసభలో 31 తీర్మానాలు, ఆరు కమిషన్లను ఆమోదించామని తెలిపారు. రాష్ట్రంలో భూమి, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, కూలి పెంపు కోసం పోరాటాలు చేస్తామని ప్రకటించారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం యత్నిస్తున్నదనీ, దాన్ని తిప్పికొట్టేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్లబోతున్నామని తెలిపారు.

ఈ నెల ఎనిమిదో తేదీన ఇందిరాపార్కు వద్ద తెలంగాణ రైతు సంఘం, సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో తలపెట్టిన సదస్సులో వ్యవసాయ కార్మికులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య మాట్లాడుతూ..రాష్ట్రంలో వ్యవసాయ కార్మికుల జీవనప్రమాణాలు రోజురోజుకీ పడిపోతున్నాయనీ, మహిళాకూలీలు పౌష్టికాహారలోపం, రక్తహీనతతో బాధపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రేషన్‌బియ్యం ఇస్తాం..పింఛన్లు ఇస్తాం అని చెబితే సరిపోదనీ, వ్యవసాయ కూలీల జీవనవిధానం మెరుగుపడే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అధ్యయనం చేస్తామని చెప్పారు. పేదలకు విద్య, వైద్యం సౌకర్యాలు అందించేలా, ఇండ్లు, ఇండ్లస్థలాలిచ్చేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా పోరాటాలు చేస్తామని చెప్పారు. ఇతర ప్రజా సంఘాలను కలుపుకుని ఐక్య పోరాటాల దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. విలేకర్ల సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.పద్మ, రాష్ట్ర నాయకులు ఆర్.ఆంజనేయులు పాల్గొన్నారు.

కాసర్ల కమలమ్మ గొప్ప పోరాట యోధురాలు

జెండా ఎజెండా కోసం నిరంతరం పోరాటం : సంతాప సభలో జూలకంటి రంగారెడ్డి



నవతెలంగాణ- నల్లగొండ

కాసర్ల కమలమ్మ గొప్ప పోరాట యోధురాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణంలోని 16వ వార్డు బాదేగూడెం గ్రామంలో బుధవారం కాసర్ల కమలమ్మ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కమలమ్మకు సాయుధ పోరాటంలో ఒక చరిత్ర ఉందన్నారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరీ నుంచి విముక్తి కోసం చిన్నతనం నుండే కమలమ్మ వీరోచిత పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. దోపిడీ లేని సమసమాజం కోసం సాయుధ పోరాటంలో ముందుండి పోరాడారని తెలిపారు. ఆమె ఆశయ సాధన కోసం నేటి యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు. కాసర్ల కమలమ్మ వ్యక్తి కాదు.. సమూహ శక్తి అని అభివర్ణించారు. పార్టీ జెండా ఎజెండా సాధన కోసం కమలమ్మ అనునిత్యం ఉద్యమించారని చెప్పారు. నేటి ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నాయని విమర్శించారు. కమ్యూనిస్టు పార్టీలు పాలిస్తున్న దేశాల్లో ప్రజలకు అన్ని సౌకర్యాలు లభిస్తున్నాయని తెలిపారు. సమాజంలో దోపిడీ ఉన్నంత వరకు కమ్యూనిస్టు పార్టీ మనుగడలో ఉంటుందని తెలిపారు. ఆమె కుటుంబీకులు కూడా నమ్మిన సిద్ధాంతాల కోసం పనిచేస్తున్నారన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాసర్ల కమలమ్మ త్యాగం వెల కట్టలేనిదని, ఆమె తుదిశ్వాస వరకు గొప్పగా పనిచేసిన వీర వనిత అని కొనియాడారు. రజాకార్లు జరిపిన కాల్పుల్లో తన సహచరులు మరణించినా, కమలమ్మ తీవ్రంగా గాయపడి తిరిగి కోలుకొని పోరాటంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. భీమ్‌రెడ్డి నరసింహారెడ్డి, రావి నారాయణరెడ్డి, మల్లు వెంకట నరసింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి, రామచంద్రారెడ్డి పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని కాసర్ల కమలమ్మ ఉద్యమ పంథాను కొనసాగించారని తెలిపారు. సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎండీ. సలీం అధ్యక్షతన జరిగిన సంతాప సభలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాషం, నాయకులు దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, దండంపల్లి సరోజ, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంజి మురళీధర్, నాయకులు పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి, ఊట్కూరు నారాయణరెడ్డి, కమలమ్మ కుమారుడు కాసర్ల గౌతంరెడ్డి, కూతురు నర్మద తదితరులు పాల్గొన్నారు.

సీబీఐ వద్దు.. సిట్ కొనసాగించాలి..

సింగిల్ జడ్జి తీర్పుపై అప్పీల్ చేసిన ప్రభుత్వం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎమ్మెల్యేల ఎర కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగిస్తూ సింగిల్ జడ్జి విజయ్‌సేన్‌రెడ్డి ఇచ్చిన తీర్పును హైకోర్టులో సిట్ సవాలు చేసింది. మొయినాబాద్ ఫాంహౌస్‌లో ఎమ్మెల్యేలను కొనేందుకు తద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కూల్చే కుట్ర చేశారని అప్పీల్‌లో పేర్కొంది. ఆ ఘటనకు చెందిన వీడియో, ఇతర ఆధారాల సీడీలు సీఎంకు ఎలా చేరాయనే సందేహం కొలిక్కి రాలేదనీ, ఇది సిట్ దర్యాప్తుపై ప్రభావం చూపుతుందని పేర్కొంది. అందువల్ల సింగిల్ జడ్జి తీర్పులో పేర్కొనడం సబబుకాదని చెప్పింది.

సీఎం ప్రతివాది కానప్పుడు, ఆయన వాదనలు వినకుండా, సీఎం గురించి తీర్పులో పేర్కొనడం చట్ట వ్యతిరేకమని తెలిపింది. ఏ కేసులోనైనా నిందితులు దర్యాప్తు సంస్థ ఫలానాది కావాలని కోరే హక్కు ఉండబోదంటూ సుప్రీంకోర్టు తీర్పు చెప్పిందని గుర్తు చేసింది. సీబీఐ దర్యాప్తునకు సింగిల్ జడ్జి ఉత్తర్వులు జారీ చెల్లదంది. ఈ అప్పీల్‌పై హైకోర్టు విచారణ చేయనుంది.

మెడికల్ అడ్మిషన్లలో స్పోర్ట్స్ కోటా రద్దు చెల్లదు

ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో క్రీడల కోటా సీట్ల కేటాయింపు రద్దు చెల్లదనీ, గతంలో మాదిరిగా స్పోర్ట్స్ కోటాను తిరిగి అమలు చేయాలంటూ హైకోర్టు తీర్పు వెలువరించింది. మెడికల్ అడ్మిషన్లలో 0.5 శాతం రిజర్వేషన్లను రద్దు చేస్తూ 2020లోని జీవో 2ను సవాల్ చేసిన రిట్‌పై జస్టిస్ అభినందకుమార్ షావిలి, జస్టిస్ పి.కార్తీక్ డివిజన్ బెంచ్ విచారించి తీర్పు చెప్పింది. జీవో 114 ప్రకారమే రిజర్వేషన్లు కల్పించాలని ఆదేశించింది.

కాంగ్రెస్ ధర్నాకు అనుమతి

సర్పంచ్‌ల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ధర్నా కార్యక్రమాలకు పోలీసులు అనుమతివ్వాలని హైకోర్టు జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 2న ఇందిరాపార్కు వద్ద ధర్నాకు పోలీసులు అనుమతి ఇవ్వకపోవడాన్ని సవాల్ చేస్తూ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.మహేష్ కుమార్ గౌడ్ దాఖలు చేసిన రిట్‌ను లంచ్‌మోషన్ రూపంలో కోర్టు విచారించింది. 300 మందితో ధర్నా నిర్వహించుకోవడానికి షరతులతో కూడిన అనుమతివ్వాలని పోలీసులను ఆదేశించింది. కోవిడ్ నియమ నిబంధనలు అమల్లో ఉంటే అమలు చేయాలని సూచించింది. షరతులు ఉల్లంఘనకు పాల్పడితే చర్యలు తీసుకోవచ్చునని కూడా స్పష్టం చేసింది.

కొత్త గనుల్లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించండి

- మూడు ఉపరితల గనుల సామర్థ్యం పెంచాలి
- సమీక్షా సమావేశంలో సింగరేణి సీఎండీ ఎన్ శ్రీధర్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఒడిశా లోని నైనీ బొగ్గు బ్లాక్‌తో పాటు మరో మూడు ఉపరితల గనుల నుంచి ఉత్పత్తిని ప్రారంభించాలనీ, దీనికోసం నిర్ణీత కాలపరిమితితో యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సింగరేణి సీఎండీ ఎన్ శ్రీధర్ అధికారులను ఆదేశించారు. సంస్థలో కొత్తగా చేపట్టనున్న ప్రాజెక్టులపై బుధవారంనాడాయన సమీక్షా సమావేశం నిర్వహించారు. రానున్న ఐదేండ్లలో చేపట్టే 10 ప్రాజెక్టులపై చర్చించారు. ఈ ఏడాది కనీసం నాలుగు గనుల నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించాలంటూ కార్యాచరణను నిర్దేశించారు. ఒడిశా రాష్ట్రంలో సింగరేణి చేపట్టిన నైనీ బొగ్గు బ్లాక్‌లో ఫిబ్రవరి నుంచి ఓవర్ బర్డెన్ తొలగింపు మొదలు పెట్టి, మార్చి నుంచి బొగ్గు ఉత్పత్తి ప్రారంభించాలని చెప్పారు. కొత్తగూడెంలోని వీకే కోల్‌మైన్‌లో ఈ ఏడాది జూన్ నుంచి ఉత్పత్తి ప్రారంభించాలని ఆదేశించారు. బెల్లంపల్లి ఏరియా గోలేటి ఉపరితల గని, ఇల్లందు ఏరియా జేకే ఓసీ విస్తరణ (రొంపేడు) గనుల్లో జులై నుంచి ఉత్పత్తికి సన్నాహాలు చేయాలని చెప్పారు. అవసరమైన అటవీ, పర్యావరణ అనుమతులు పొంది ఓబీ కాంట్రాక్టులు ఖరారు చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ ఏడాదే బెల్లంపల్లి ఏరియా ఎంవీకే ఓసీ గనుల ప్రారంభానికి అనుమతుల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. ఇటీవలే ప్రారంభించిన జీడీకే కోల్ మైన్ నుంచి ఏడాదికి 30 లక్షల టన్నులు, ఇందారం ఓపెన్ కాస్టు నుంచి 26 లక్షల టన్నులు, కేకే ఓసీ గని నుంచి 22.5 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో డైరెక్టర్లు ఎస్. చంద్రశేఖర్, ఎన్. బలరాం, డి. సత్యనారాయణరావు, సలహాదారులు డి.ఎన్.ప్రసాద్, సురేంద్ర పాండే, ఈడీ కోల్ మూమెంట్ జె. ఆల్విన్ తదితరులు పాల్గొన్నారు.

9 నెలల్లో రూ.23,225 కోట్ల టర్నోవర్

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 9నెలల్లో రూ.23,225 కోట్ల టర్నోవర్ సాధించినట్టు సీఎమ్‌డీ ఎన్ శ్రీధర్ తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఇప్పటికి 23 శాతం వృద్ధి సాధించామన్నారు. మార్చి నెలాఖరు నాటికి సంస్థ టర్నోవర్ 34వేల కోట్లకు చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 9 నెలల్లో బొగ్గు అమ్మకం ద్వారా రూ.19,934 కోట్లు, విద్యుత్ అమ్మకాల ద్వారా రూ.3,291 కోట్ల టర్నోవర్ సాధించినట్టు తెలిపారు.

సీఐటీయూ ఏపీ నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎవి నాగేశ్వరరావు, సిహెచ్ నర్సింగరావు, కోశాధికారిగా కెఆర్‌కె మూర్తి



ఎవి నాగేశ్వరరావు | సిహెచ్ నర్సింగరావు | కెఆర్‌కె మూర్తి

అమరావతి : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చిందని, పార్లమెంట్‌లో సమగ్ర చర్చ లేకుండానే ఆమోదింపజేసుకుందని, ఆ లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేసి కార్మిక చట్టాలను పునరుద్ధరించి పటిష్టంగా అమలు చేయాలని, ప్రజా ఉద్యమాలపై నిర్బంధాన్ని ఆపాలని సీఐటీయూ 16వ రాష్ట్ర మహాసభ డిమాండ్ చేసింది. ఏప్రిల్ ఐదో తేదీన చలో ఢిల్లీ, మార్చిలో చలో అసెంబ్లీని జయప్రదం చేయాలని తీర్మానించింది. సీఐటీయూ ఏపీ రాష్ట్ర, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎవి.నాగేశ్వరరావు, సిహెచ్.నర్సింగరావు, కోశాధికారిగా కెఆర్‌కె.మూర్తి ఎన్నికయ్యారు. మూడు రోజులపాటు భీమవరంలో జరిగిన మహాసభ బుధవారం ముగిసింది. మొత్తం 47 తీర్మానాలను ఆమోదించారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లకు పార్లమెంట్‌లో వైసీపీ, టీడీపీ ఎంపీలు మద్దతు ఇవ్వడం దారుణమని మహాసభ పేర్కొంది. ప్రభుత్వ అనుమతి లేకుండానే కార్మికులను తొలగించే అధికారం యజమానులకు కల్పించడం, పని గంటలు, సెలవులు, ఓవర్ టైం, పని ప్రదేశంలో భద్రత తదితర నిబంధనలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఇష్టారాజ్యం వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రయివేటు రంగానికి అప్పగించే విధంగా ఈపీఎఫ్, ఇఎస్ఐ, స్కీమ్‌లో ఏకపక్షంగా మార్పులు చేసే అధికారం తగదని మహాసభ పేర్కొంది. కనీస వేతనం నెలకు రూ.26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేసింది.,

మంత్రి గంగులకు పితృవియోగం

- మంత్రిని ఫోన్‌లో పరామర్శించిన సీఎం కేసీఆర్

నవతెలంగాణ - కరీంనగర్



బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తండ్రి గంగుల మల్లయ్య(87) క్రిస్టియన్ కాలనీలోని స్వగృహంలో బుధవారం సాయంత్రం గుండెపోటుతో మృతిచెందారు. తండ్రి మరణ వార్త తెలుసుకున్న గంగుల కమలాకర్ కార్యక్రమాలను రద్దు చేసుకొని వెంటనే ఇంటికి చేరుకున్నారు. గంగుల మల్లయ్యకు నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు సంతానం. మంత్రి చిన్న కుమారుడు. మంత్రి గంగుల కమలాకర్ తండ్రి గంగుల మల్లయ్య మృతి పట్ల సీఎం కేసీఆర్ విచారం వ్యక్తం చేశారు. మంత్రికి ఫోన్ చేసి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గంగుల మల్లయ్య ఆత్మకు శాంతిని చేకూరాలని ఆకాంక్షించారు.

త్వరలో ఈవీ చార్జింగ్ కేంద్రాలు ప్రారంభం : రెడ్కో చైర్మెన్ వై సతీష్ రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



కాలుష్య నియంత్రణలో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) వినియోగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని రెన్యూవెబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (రెడ్కో) చైర్మెన్ వై సతీష్‌రెడ్డి అన్నారు. దీనికి మౌలిక వసతుల కల్పన కోసం 'రెడ్కో' కృషిచేస్తున్నదని తెలిపారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఈవీ చార్జింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. బుధవారంనాడాయన హైదరాబాద్ దుర్గంచెరువు దగ్గర ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ వాహన చార్జింగ్ మెషిన్‌ను పరిశీలించారు. వాటి ఏర్పాట్లు అడిగి తెలుసుకున్నారు. చార్జింగ్ కేంద్రాల్లో వాహనాల పార్కింగ్, వాహన యాజమానులు సేదదీరేందుకు వసతులు కల్పించాలని సూచించారు. హైదరాబాద్‌లో త్వరలో 150 ఎలక్ట్రిక్ వాహన చార్జింగ్ కేంద్రాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. సమయం వథా కాకుండా కేవలం 30 నుంచి 45 నిమిషాల్లో కారు చార్జింగ్ పూర్తవుతుందన్నారు. చైర్మెన్ వెంట రెడ్కో ఎలక్ట్రిక్ వాహన విభాగం ప్రాజెక్ట్ డైరెక్టర్ రామకృష్ణ, అనిల్ ఉన్నారు.

నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం

- రూ.19,744 కోట్లు వ్యయం
- గోవా ఎయిర్‌పోర్ట్ కి మనోహర్ పారికర్ పేరు

న్యూఢిల్లీ : నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. బుధవారం నాడిక్కడ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రివర్గం నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌కు ఆమోదం తెలిపింది. మిషన్‌కు ప్రారంభ వ్యయం రూ.19,744 కోట్లు, ఇందులో అవుట్లే కార్యక్రమం కోసం రూ.17,490 కోట్లు, పైలట్ ప్రాజెక్టులకు రూ.1,466 కోట్లు, ఆర్అండ్‌డి కోసం రూ.400 కోట్లు, ఇతర మిషన్ భాగాలకు రూ.388 కోట్లు వ్యయం చేయనున్నట్లు తెలిపింది. ఎంఎస్ఆర్ఈ సంబంధిత భాగాల అమలు కోసం పథకం మార్గదర్శకాలను రూపొందిస్తుంది.

మాజీ రక్షణ మంత్రి, నాలుగుసార్లు గోవా ముఖ్యమంత్రిగా పనిచేసిన దివంగత మనోహర్ పారికర్‌కు నివాళిగా గోవాలోని గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం మోపాకు 'మనోహర్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ మోపా-గోవా'గా నామకరణం చేయడానికి క్యాబినెట్ ఎక్స్-పోస్ట్ ఫ్యాక్టో ఆమోదం తెలిపింది. ఎస్జెవిఎన్ ద్వారా హిమాచల్ ప్రదేశ్‌లోని 382 మెగావాట్ల సున్నీ డ్యామ్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ కోసం పెట్టుబడి ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సిసిఈఎ) ఆమోదం తెలిపింది.పబ్లిక్ సర్వీస్ బ్రాడ్‌కాస్టింగ్‌కు 2025-26 వరకు రూ.2,539.61 కోట్లతో సెంట్రల్ సెక్టార్ 'బ్రాడ్‌కాస్టింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ నెట్‌వర్క్ డెవలప్‌మెంట్ (బైండ్)' పథకాన్ని ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సిసిఈఎ) ఆమోదించింది. దేశ జనాభాలో 80 శాతం కంటే ఎక్కువ మందిని కవర్ చేయడానికి ఆల్ ఇండియా రేడియోకి సంబంధించిన ఎఫ్ఎం కవరేజ్ పెరుగుతుందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

జైని మల్లయ్య జీవితం ఆదర్శం

- రాజకీయాలు తలకిందులుగా నడుస్తున్నాయి : ప్రొఫెసర్ హరగోపాల్
- త్యాగాల వక్రీకరణ జరుగుతోంది : చెరుపల్లి సీతారాములు



నవతెలంగాణ - భువనగిరి

తెలంగాణ సాయుధ విప్లవ పోరాట యోధులు జైని మల్లయ్య గుప్తా జీవితం నేటి యువతకు ఆదర్శమని ప్రొఫెసర్ హరగోపాల్, వీక్షణం ఎడిటర్ సంకోజు వేణుగోపాల్ తెలిపారు. యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో బుధవారం జైని మల్లయ్య సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫాసిజం ఎంతో ప్రమాదకరమని తెలిపారు. జైని మల్లయ్య ఊపిరి ఉన్నంతకాలం హిందుత్వ ఫాసిజంపై పోరాడారని చెప్పారు. దేశంలో నేడు రాజకీయాలు తలకిందులుగా నడుస్తున్నాయన్నారు. జైని మల్లయ్య పోరాటం, విలువల ద్వారా వచ్చిన స్ఫూర్తిని జీవితాంతం కొనసాగించినట్టు తెలిపారు. నేటి సమాజంలో సామాజిక విలువలు విధ్వంసమవుతున్నాయన్నారు. ఫాసిజం పిచ్చి ఎక్కడికి పోతదో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మత విశ్వాసాలు విషంగా మారొద్దని తెలిపారు. దీనిపై ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. నేడు గత త్యాగాల వక్రీకరణ జరుగుతోందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. భూమి, భుక్తి, వెట్టి నుంచి విముక్తి కోసం పదహారేళ్ల పసిప్రాయంలోనే జైని మల్లయ్య ఉద్యమాలకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. నిజాం వ్యతిరేక ఉద్యమంతోపాటు అనేక ఉద్యమాల్లో పాలుపంచుకున్నారన్నారు.తూర్పు మల్లారెడ్డి, సామ మల్లారెడ్డి మాట్లాడుతూ.. సాహితీ మిత్రమండలి స్థాపనలో ప్రారంభమైన జైని మల్లయ్యతో తమ పరిచయాన్ని నెమరు వేసుకున్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల త్యాగాలు హిమాలయాల కన్నా ఉన్నతమైనయని తెలిపారు. నిజాం నిరంకుశ పాలనను అంతం చేసి గ్రామాల్లో కమ్యూనిస్టు రాజ్యాన్ని స్థాపించిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం గుండె బలాన్ని చూపుతుందన్నారు. జైని మల్లయ్య పేరు మీద బహుమతులు అందజేయాలని కోరారు. ఆయన స్మారకార్థం భవనాన్ని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. 'గుప్తా జీవిత వ్యక్తిత్వం' పుస్తకాన్ని మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నరసింహారెడ్డి ఆవిష్కరించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామాజిక కార్యకర్త హమీద్ పాషా స్వాగతం పలుకగా, కాచరాజు జయప్రకాష్ వందన సమర్పణ చేశారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, సీపీఐ(ఎం), సీపీఐ జిల్లా కార్యదర్శులు ఎండి.జహంగీర్, గోదా శ్రీరాములు, గ్రంథాలయ సంస్థల జిల్లా చైర్మెన్ జడల అమరేందర్ గౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ కొలుపుల అమరేందర్, మాటూరి బాలరాజు, ఏశాల అశోక్, కుటుంబీకులు జైని రమేష్, రవీందర్, మధు ప్రకాష్ పాల్గొన్నారు.